సంపుటి : 74 సంచిక : 23 పుటలు : 60

# జాగృతి

కలి 5124 - శ్రీ శుభకృత్ చైత్ర శుద్ధ తదియ
04-10 ఏప్రిల్ 2022
వెల : ₹15/-



రామమ్
నిశాచర
వినాశకరమ్...

## బీజేపీ పథం

# సాంస్కృతిక జాతీయవాదం

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

74 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక



# అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ ఆహ్వానము..

శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన జియర్ స్వామి మంగళ శాసనములతో..

శ్లో॥ త్వమస్మిన్ కార్య నిర్యోగే ప్రమాణం హరిసత్తమ।
హనుమాన్ యత్నమాస్థాయ దుః క్షయకరో భవ॥

స్వస్తి శ్రీ చాంద్రమానేన శుభకృత్ నామ సంవత్సర చైత్రమాస శుద్ధ పంచమి బుధవారం అనగా 6.4.2022 ఉదయం 7.34 ని.లకు రోహిణీ నక్షత్రయుక్త మేష లఘ్న పుష్కరాంశ సుమూహూర్తమున శంషాబాద్ (మం)నర్కూడ గ్రామంలో కోదండ రామాలయంలో దైవ సంకల్పం, దైవాజ్ఞతో అభయ అంజనేయ స్వామివారి యంత్ర, విగ్రహ ప్రతిష్ఠావనా మహోత్సవం జరువబడుచున్నదికావున భక్తులంతా ఈ ప్రతిష్ఠాపనా మహోత్సవంలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కాగలరు.

భవదీయ
బుక్కా వేణుగోపాల్, శ్రీరామ భక్తులు

## కార్యక్రమ వివరాలు

### 4.4.2022

ఉదయం 8 గం॥లకు గణపతి పూజ, పుణ్యహవాచనము, పంచగవ్య ప్రాశన దీక్షా ధారణ
ఉదయం 9.30 గం॥లకు యాగశాల ప్రవేశం, వాస్తు పర్యగ్నికరణము, సర్వదోభద్ర, వాస్తు, క్షేత్రపాలక, యోగిని, నవగ్రహ మంటప దేవతా ఆహ్వానము, షోడశ స్తంభ పూజ
11.30 గం॥లకు అగ్ని పతిష్ఠ, ప్రధాన మరియు మంటప దేవత హోమాలు
12.30 గం॥లకు తీర్థ ప్రసాద వితరణ
సాయంత్రం 5 గం.లకు ప్రదోషకాల మంటప పూజలు, మంటప దేవతా హోమాలు
సాయంత్రం 6.30 ని॥లకు ప్రలాష్ఠా విగ్రహాలకి జలాధివాసం
రాత్రి 7.30 ని॥లకు మంగళ హారతి, మంత్ర పుష్పము
రాత్రి 8 గం.లకు తీర్థ ప్రసాద వితరణ

### 5.4.2022

ఉదయం 8.00 ప్రాతఃకాల మంటప దేవతా పూజలు
8.30 జలాధివాస విగ్రహాల ఉద్వాసన
9.30 అష్టోత్తర శత సంఖ్యా పూర్వక మన్యుసూక్త హోమము, నాగవల్లీ పత్రాలతో
10.30 ప్రతిష్టిత విగ్రహాలకు, యంత్రాలకు, అష్టోత్తర శత ద్రవ్యాలతో, రుద్ర మరియు మన్యుసూక్త పూర్వక అభిషేకం
11.30 నీరాజన, మంత్ర పుష్పాలు
మధ్యాహ్నం 12.30 తీర్థప్రసాద, వితరణ
సాయంత్రం 4.00 గంటలకు విగ్రహాల గ్రామోత్సవం
5.30 గం.లకు ప్రదోష కాల మంటప దేవతా పూజలు
6.00 గం.లకు ఆవాహిత, మంటప దేవతా, మూలమంత్ర హోమములు
7.00 గం.లకు ప్రతిష్టిత విగ్రహాలు మరియు యంత్రాలకి ధాన్య, పుష్ప, వస్త్ర, ఫల శయ్యాధివాసం
రాత్రి 8.00 గం.టలకు నీరాజన, మంత్ర పుష్పాలు తీర్థప్రసాద వితరణ

### 6.4.2022

ఉదయం 5.30 ప్రాంతఃకాల మంటప దేవతా పూజలు
6.00 అధివాసంతో ఉన్న విగ్రహాల ఉద్వాసన
7.00 గర్తన్యాసము, సుమూహూర్తమునకు సంసిద్ధమవుట
7.45 సుమూహూర్తమునకు యంత్రస్థాపన, విగ్రహ ప్రతిష్ట నేత్రోన్మేళనము
9.00 కళాన్యాసము, కుంభము పోయుట, గోవుని దర్శనము చేయుట
10.00 స్వామివారి దర్శనము, జయాదులు,
11.00 మహాపూర్ణాహుతి,కలశ ఉదక సంప్రోక్షణ, వేద ఆశీర్వచనం
12.00 పండిత సత్కారం, తీర్థప్రసాద వితరణ, అన్నదానం

శ్రీమతి & శ్రీ
**బుక్కా వేణుగోపాల్, భాజపా నాయకులు, శంషాబాద్.**


LANDMARK
HOSPITALS
Exellence. Ethical. Economical
April
7
2022
PATIENT SAFETY & QUALITY OF CARE
NABH
ACCREDITED
ప్రపంచ ఆరోగ్య దినోత్సవ శుభాకాంక్షలు
ప్రజలు మెరుగైన ఆరోగ్యంతో జీవించాలనేదే
ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం
OUR KEY DOCTORS
Dr. M. Anil Kumar
MS, MCh
Sr. Consultant Urologist
Dr. Vasanth Kumar Reddy
MBBS, MS (PGI, Chandigarh), DNB (New Delhi)
FRCS (Glasgow, UK)
Consultant Vascular & Transplant Surgeon
Dr. P. Srinivas
MBBS, D.T.R.D., DNB
Consultant Pulmonologist
Dr. Dhanunjaya Rao. G
MBBS, MS, MCh
Consultant Neurosurgeon
Fellow, Stereotactic & Functional Neurosurgery
University of Kentucky, USA
DR. Rajesh kumar Songa
MBBS, MD(Paeds), DM (Neurology)
Consultant Neuro physician
Dr. K Sudhir Kumar Reddy
MBBS (AIIMS); MS-Ortho (AIIMS)
MCh Ortho (Gold Medalist);
FRCS (Edin); FRCS Ortho (UK)
Consultant Joint Replacement Surgeon
Dr. Sudharshan Reddy Bellur
MBBS, D'Ortho, DNB Ortho
Consultant Orthopaedic &
Joint Replacement Surgeon
Dr. Sri Charan Malepati
MBBS, MS Ortho
Consultant Orthopaedic &
Joint Replacement Surgeon
Dr. Rajeev Reddy. T. P
MBBS, MS
Consultant General & Laparoscopic Surgeon
Fellow, Surgical Oncology & HPB Surgery
Dr. Pradeep Kumar Rathod
MBBS; MD (Paediatrics-Osm)
Fellow in Neonatology
PGPN (Paediatric Nutrition, Boston)
Consultant Paediatrician & Neonatologist
Infrastructure:
Trauma and Critical Care
Modular Operation Theaters
Fully Equipped ICU
Dr.J.V.Subba Reddy
MBBS, Diploma In Der[redacted]
Dermatolo[redacted]
Dr. Bhavya
MBBS, MS (OBG)
Consultant Gynaecologist
Dr. Arif Ahmed Farooqui
MBBS, DNB
Consultant General Physician
Dr. M.N. Lakshmi Kanth Reddy
MBBS, MD
Consultant General Physician
Our Specialities
• Orthopaedic
• Joint replacement surgery
• Urology and Nephrology
• Maxillo facial surgery
• General Medicine
• General Surgery
• Laparoscopic surgery
• Obstetrics & Gynaecology
• Vascular Surgery
• Infertility
• Pulmonology
• paediatric
• Physiotherapy
• Dermatology
• Psychiatry
• Empanelled with all insurance companies and TPAs
• TS EHS reimbursement facility
• AP EHS cashless facility
• 24 Hrs ambulance and emergency services.
• Polytrauma cases & medico legal cases.
• ICU facility
• 24 Hrs pharmacy, lab, CT scan and X-ray.
LANDMARK
HOSPITALS
Near JNTU Metro Station, Opp. Vasantha Nagar arch,
Hydernagar Mainroad, Kukatpally, Hyderabad - 85.
landmarkhospitals@gmail.com
www.landmarkhospitals.net
24x7
Emergency Service
For appointments & Emergency Call:
040 4545 9999 / 7036 665 051

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Ltd, 1-1-60/5, Musheerabad, RTC 'X' Road, Hyderabad-500 020. And published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.

**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.**

**జి. తుకారాం సర్క్యులేషన్ మేనేజర్ 040-27561453/9959997013**

## జాగృతి చందా - సూచనలు

**5 సం॥ల చందా రూ.3000, సంవత్సర చందా రూ.650, విడి ప్రతి రూ.15**

- ✦ అడ్రసులో పేరు, ఇంటి నెం., గ్రామం, మండలం, జిల్లా, పిన్‌కోడ్, మొబైల్ నెం. సమగ్రంగా ఉండాలి. లేకుంటే కంప్యూటర్ ఆమోదించదు.
- ✦ తాత్కాలిక రసీదు చేరిన 15 రోజుల తర్వాత చందా నెం., ప్రారంభ తేది వివరాలు మీకు ఎస్.ఎం.ఎస్. చేస్తాం. ఆ వెంటనే సంచిక కూడా అందుతుంది. మీరు చందా నెం. నోట్ చేసుకోవాలి.
- ✦ పత్రిక అందకపోతే వెంటనే సంప్రదించగలరు. చిరునామా మారితే కార్యాలయానికి విధిగా తెలపండి.

**చందా కట్టించే వారికి సూచనలు :**

- ✦ చందాలు వసూలు చేసి పంపేవారు తమ పూర్తిపేరు, సెల్ నెం. రాయాలి.
- ✦ రశీదుపై చందాదారుని పూర్తి చిరునామా, పిన్‌కోడ్, సెల్ నెం., ఈమెయిల్ ఉండాలి. వివరాలు jagritiweeklysub@gmail.comకు మెయిల్ చేయాలి.
- ✦ ఆన్‌లైన్/చెక్ ద్వారా కూడా చెల్లించవచ్చు. డబ్బు పంపాక 040-27561453/ 9959997013 నంబర్లకు తెలియజేయాలి.
- ✦ మరిన్ని వివరాలకు చందాపుస్తకంలో మొదటి రసీదు వెనుక చూడగలరు.

**చందా పంపవలసిన చిరునామా :**

- ✦ 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-500 027.

**జాగృతి బ్యాంకు ఖాతా వివరాలు :**

- ✦ **A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch. IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**
- ✦ చెక్కు, డిడిపై **Jagriti Prakashan Trust** అని ఆంగ్లంలో రాయాలి.

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

| | | |
|---|---|---|
| కె. దుర్గారెడ్డి | అసోసియేట్ ఎడిటర్ | 9959310103 |
| కె. హరీష్ | సబ్ ఎడిటర్ | 9959991304 |

డిజైనర్లు : సిహెచ్. కుమార్, ఎం. అనిత

భిన్నత్వంలో ఏకత్వం ఉన్న దేశం భారత్. సాంస్కృతిక వైవిధ్యం మన దేశ ప్రత్యేకత. కానీ ఈ ప్రత్యేకతలను కాపాడుకుంటున్నామా? కోల్పోయే వాతావరణాన్ని సృష్టిస్తున్నామా? మొదట దీని మీద నిష్పాక్షికమైన దృష్టి ఉండాలి. వైవిధ్యాన్ని కాపాడుతున్నామంటూనే, కోల్పోయే పరిస్థితిని శరవేగంగా తెస్తున్న కొన్ని సమూహాలూ, రాజకీయపక్షాలూ దేశ మౌలిక లక్షణం మీద దాడి చేస్తున్నాయి. మైనారిటీల హక్కులు అంటే మెజారిటీ ప్రజల హక్కును పణంగా పెట్టడం కాదన్న ఇంగిత జ్ఞానం ఆ పార్టీలకు లోపించింది. హిందువులు 4 శాతమే ఉండి, వేరే మతం వారు 96 శాతం ఉన్నా, హిందువులనే మెజారిటీలుగా జమెయ్యడం అలాంటి పార్టీల చలవే. ఇదే వింతల్లోకెల్లా వింత.

భారత్‌లో మెజారిటీలు హిందువులే. ముస్లింలు, క్రైస్తవులు, పార్సీలు, బౌద్ధులు, జైనులు, జూడాయిజం, బహాయిజం పాటించే వారంతా మైనారిటీలు. ఇందులో హిందూ జనాభా తగ్గడం వాస్తవం. ఇంతకీ ఎంత శాతం ఉంటే మైనారిటీలు? దీని మీద స్పష్టత లేదు. కానీ ఈ హోదా మారుతున్న సమీకరణలు ప్రశ్నార్థకంగా ఉన్నాయి. 2011 జనగణన దేశంలోని అన్ని రాష్ట్రాలలోను హిందువులు అధిక సంఖ్యాకులు కారని చాటిన సంగతి విస్మరించలేనిది. హిందువులు కొన్నిచోట్ల అచ్చంగా మైనారిటీలు. అయినా, వారు హిందువులు కాబట్టి అక్కడ జనాభాలో 4శాతమే ఉన్నా మెజారిటీలే. వినడానికి వింతగా, వికృతంగా ఉన్నా ఇది నిజం.

ఈ అంశం మీద కాస్త ఆలస్యంగానే అయినా సుప్రీంకోర్టు కేంద్రం చేత మంచి మాట చెప్పించింది. హిందువులు అధిక సంఖ్యాకులు కాకుంటే, అల్ప సంఖ్యాక వర్గాల వారికి కేంద్రం ఇచ్చే పథకాలకు దూరంగా ఉండిపోతే ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు వారికి అల్ప సంఖ్యాక వర్గ హోదా ఇవ్వవచ్చునని మార్చి 28న కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు నివేదించింది. దేశంలో 29 రాష్ట్రాలు, 7 కేంద్ర పాలిత ప్రాంతాలను చూస్తే, 10 రాష్ట్రాలలో హిందువులు మైనారిటీలు. 2011 జనగణన ప్రకారం ఆ రాష్ట్రాలలో హిందువుల జనాభా

**శాలివాహన 1944 శ్రీ శుభకృత్ చైత్ర శుద్ధ తదియ**

### లోపలి పేజీలలో...




ముఖపత్ర కథనం
**బీజేపీ పథం**
6లో



వ్యవసాయం
**అది ఉద్యమం కాదు, రైతు మెడకు ఉరి**
16లో



జాతీయం
**బెంగాల్ హింసలో కొత్తకోణం**
36లో

# జాగృతి

## సంపాదకీయం

ఇది: లద్దాక్/1శాతం, మిజోరం/ 2.75, లక్షద్వీప్/2.77, కశ్మీర్/ 4, నాగాలాండ్ /8.74, మేఘాలయ/11.52, అరుణాచల్/29.24, పంజాబ్/38.40, మణిపూర్/ 31.39. అయినా ఇక్కడి హిందువులు మైనారిటీలకు కల్పించే ప్రయోజనాలకు దూరంగా ఉండిపోయారని, ఆ ప్రయోజనాలు అందేటట్టు కేంద్రాన్ని ఆదేశించాలని న్యాయవాది అశ్వినికుమార్ ఉపాధ్యాయ దాఖలు చేసిన వ్యాజ్యంతో డొంక కదిలింది. ఈ అంశం రాష్ట్రాల పరిధిలోనిదేనని కూడా కేంద్రం స్పష్టం చేసింది. ఈ వ్యాజ్యం ఆయా రాష్ట్రాలలోని మైనారిటీల విద్యా హక్కు విషయాన్ని ప్రధానంగా విచారించింది. అంటే హిందూధర్మం, జూడాయిజం, బహాయిజం అనుసరించే

# అక్కడ హిందువులు మైనారిటీలే

వారు ఇక విద్యా సంస్థలను నెలకొల్పి నిర్వహించుకోవచ్చు. ఇదొక కీలక మలుపు. ఈ కదలికకు దోహదం చేసిన ఉపాధ్యాయ అభినందనీయులు.

మైనారిటీ విద్యాసంస్థల జాతీయ కమిషన్ చట్టం 2004లోని 2(ఎఫ్) విభాగం చెల్లుబాటును న్యాయవాది అశ్వినికుమార్ సుప్రీంకోర్టులో సవాలు చేశారు. ఈ నేపథ్యంలోనే మత, భాషా మైనారిటీలను గుర్తించి వారికి రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి హోదా కల్పించవచ్చునని కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ తాజాగా స్పష్టం చేసింది. అలాంటి చొరవ కొన్ని రాష్ట్రాలు తీసుకున్న ఉదాహరణలూ ఉన్నాయి. యూదులను మైనారిటీలుగా గుర్తించింది మహారాష్ట్ర. ఉర్దూ, తెలుగు, తమిళం, మలయాళం, తుళు, లామని, హిందీ, కొంకణి, గుజరాతీలను భాషా మైనారిటీలుగా కర్ణాటక ప్రకటించింది. కాబట్టి ఇలాంటి హక్కు అన్ని రాష్ట్రాలకు వర్తించాలని అశ్వినికుమార్ వాదన. హిందువులు అల్పసంఖ్యాకులుగా ఉంటే ఆ హోదా కల్పించడం మీద తమ విధానం గురించి, అసలు మైనారిటీలను గుర్తించడానికి జాతీయ మైనారిటీ కమిషన్ చట్టం, 1992 కేంద్రానికి ఇస్తున్న అధికార పరిధి మీద తమ విధానం ఏమిటో నాలుగు వారాలలో కోర్టుకు నివేదించాలని కూడా సుప్రీంకోర్టు ఆదేశించింది. చర్చ్ పరిధిలోని పాఠశాలలు, ముస్లింల మదర్సాల మాదిరిగానే హిందువులకు కూడా పాఠశాలలు నడుపుకొనే హక్కు ఉండాలని అశ్వినికుమార్ వాదించారు. నిజానికి ఇలాంటి హక్కును మైనారిటీ పరిధిలోకి వచ్చే అందరికీ ఇస్తూ 2002లోనే టీఎంఏ పాయ్ వర్సెస్ కర్ణాటక కేసులో సుప్రీంకోర్టుతీర్పు ఇచ్చింది.

ఇతర మతాలవారు డెబ్బయ్ శాతం ఉన్నచోట కూడా హిందువులను మెజారిటీలుగా పరిగణించడం మీద వివాదం చిరకాలంగా ఉన్నదే. హిందువులు 50 శాతం కంటే తక్కువ ఉన్న ఏడు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో వారికి మైనారిటీ హోదా ఇచ్చే అంశం గురించి జాతీయ మైనారిటీ కమిషన్ 2017లోనే త్రిసభ్య సంఘం నియమించింది. మైనారిటీల సంస్థల కోసం కేంద్రం రూ.4,700 కోట్లు ఖర్చు చేస్తుంటే, హిందువులు నడిపే సంస్థలకు అలాంటి వెసులుబాటు ఏమీ లేదని, ఈ అంశం మీద వైఖరి ఏమిటని ఢిల్లీ హైకోర్టు ఫిబ్రవరి 29, 2020న కేంద్రాన్ని అడిగింది కూడా.

మెజారిటీ, మైనారిటీ; మైనారిటీ అంటే జనాభాలో ఎంత శాతం, ఆ శాతం దాటిపోతే తరువాత చర్య ఏమిటి వంటి అంశాల మీద ఒక విధానం అత్యవసరం. ఎందుకంటే ఒక మతం మైనారిటీ హోదా మెజారిటీ జనాభాను అధిగమించేందుకు దోహదం చేస్తున్న మాట వాస్తవం. మెజారిటీ జనాభాను అధిగమించాలనుకోవడం వెనుక కొన్ని ప్రత్యేక ఉద్దేశాలు ఉన్నాయన్న అభిప్రాయాన్ని కొట్టి పారేయలేం. సుప్రీంకోర్టు తాజాగా తేల్చిన ఈ విషయం ఒక వర్గానికి జరుగుతున్న అన్యాయాన్ని ఒక మేరకు నివారించేదే అయినా, దేశం మొత్తం మీద మైనారిటీ, మెజారిటీ లెక్కల చుట్టూ తిరుగుతున్న కీలకాంశాలను సుప్రీంకోర్టు పరిశీలించాలి. ఒకరి మైనారిటీ హోదా మెజారిటీల సాంస్కృతిక మూలాలలను తుంచే విధంగా తయారు కాకూడదు కదా! ★

04 ఏప్రిల్ 2022, సోమవారం

అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్




నేతాజీ – ధారావాహిక

**షా నవాజ్ జీ హుజూర్**

– ఎం.వి.ఆర్. శాస్త్రి

40లో




కథ


**ఆత్మసఖుడు**

– పాణ్యం దత్తశర్మ



32లో


| | | |
|---|---|---|
| మనకాలం విజేత (ముఖపత్ర కథనం) | - | 9 |
| నవ్యాతి నవ్యం రామనామ ధ్యా(గా)నామృతం (ప్రత్యేక వ్యాసం) | - | 10 |
| తాంబూలం (ఆరోగ్యం:ఆనందం) | - | 22 |
| రామాయణ పరివారంతో ఓ పరిచయం (పుస్తక సమీక్ష) | - | 24 |
| ఈ ఘటన హిందూ సమాజానికి మేలుకొలుపు! (ఆంధ్రప్రదేశ్) | - | 32 |
| బాలజాగృతి | - | 34 |
| వార్తా విశేషాలు | - | 48 |
| ఆయన జీవితం ఎవరికైనా ప్రేరణే! (పుస్తకావిష్కరణ) | - | 49 |
| వారఫలాలు | - | 56 |
| అంచనాలు అందుకోలేకపోయిన ‘ఆర్.ఆర్.ఆర్.’ (సినిమా) | - | 57 |



సాంస్కృతిక జాతీయవాదం.. ఈ పేరు వింటే కొందరు భయపడిపోతున్నారు. సత్యాన్ని అంగీకరించలేని వారే వాస్తవానికి దూరంగా పారిపోతారు. దేశంలో మెజారిటీ ప్రజల మనోభావాలు ఏమిటో గుర్తించ నిరాకరించేవారికీ, భారతీయ అస్తిత్వాన్ని గుర్తించలేని శక్తులకూ సాంస్కృతిక జాతీయవాదమంటే మింగుడు పడదు. ఇదే భారతీయ జనతా పార్టీకీ, ఇతర పార్టీలకూ తేడా. ఓటుబ్యాంకు రాజకీయాల కోసం మెజారిటీ ప్రజల ప్రయోజనాలను ఫణంగా పెట్టిన పార్టీలకు కష్టకాలం వచ్చేసింది. అందరినీ కలుపుకొని 'సబ్ కా సాథ్ సబ్ కా వికాస్' అంటోంది ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం. అయోధ్యలో రామమందిర నిర్మాణం, కాశీ విశ్వనాథ్ కారిడార్, జమ్ము కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు, భారతీయమైన విద్య, మాతృభాషలో ప్రాథమిక విద్య, జాతీయ పౌరసత్వ చట్ట సవరణ, వందేమాతర గీతాలాపన ఇవన్నీ ఒక ఎత్తైతే, ఉమ్మడి పౌరస్మృతికి దేశాన్ని సిద్ధం చేయడం మరొక ఎత్తు. ఇవి ఇక్కడి మెజారిటీలకు అభ్యంతరాలు కాదు. కొన్ని పార్టీలకు, సంస్థలకు, వ్యక్తులకు మాత్రమే అభ్యంతరకరం. అదంతా కపట లౌకికవాదంలో భాగం.

# బీజేపీ పథం సాంస్కృతిక జాతీయవాదం

స్వతంత్ర భారతదేశ చరిత్ర చెప్పాలంటే ఇక బీజేపీకి ముందు, తరువాత అని చెప్పాలి. భారత జాతీయ కాంగ్రెస్ మొదటి నుంచీ 'భారతీయ' ఆత్మకు సుదూరమే. ఆ లోటును బీజేపీ భర్తీ చేసింది. అందుకే భారత్ మాతాజీ కీ జై ఇవాళ సర్వాంగీకార నినాద మైంది. బీజేపీతో మైనారిటీలకు రక్షణ ఉండదని, మత ఘర్షణలు జరుగుతాయని అదేపనిగా విమర్శించిన వారు గతం కంటే ఇప్పుడే దేశంలో శాంతి భద్రతలు సుభిక్షంగా ఉన్న సంగతిని గమనించినా వాస్తవం చెప్పలేకపోతున్నారు. ప్రజా సంక్షేమం, సంస్కృతి, ధార్మిక విశ్వాసాలు, ఆచార వ్యవహారాలకు సమస్థానం ఇచ్చేది బీజేపీ మాత్రమే నని ఇప్పుడు భారతీయులంతా గుర్తిస్తున్నారు. దీనికి నిదర్శనం ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికలు. అత్యంత ప్రతికూల వాతావరణంలో, విష ప్రచారాల నడుమ నాలుగు రాష్ట్రాలు బీజేపీనే వరించాయి.

## జాతీయవాదం కోసమే జనసంఘ్

భారతీయ జనతా పార్టీకి మాతృక భారతీయ జనసంఘ్. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ రెండో సర్‌సంఘచాలక్ మాధవ సదాశివ గోళ్వల్కర్ (గురూజీ) ప్రేరణతో డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ స్థాపించినదే జనసంఘ్. దీనదయాళ్ ఉపాధ్యాయ, అటల్ బిహారీ వాజపేయి, లాల్ కృష్ణ అద్వానీ సహా ఎంతో మంది స్వయంసేవకులు జనసంఘ్‌లో చేరారు. జమ్ము కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 రద్దు కోసం జరిగిన ఉద్యమంలో డాక్టర్ ముఖర్జీ అమరుడయ్యారు. జనసంఘ్ అయినా బీజేపీ అయినా జాతీయ సమైక్యతను రాజకీయ నినాదంగా చూడలేదు.

కమ్యూనిస్ట్ సోవియట్ నమూనాతో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన పంచవర్ష ప్రణాళికలను జనసంఘ్ వ్యతిరేకించింది. 'స్వదేశీ ఆర్థిక వ్యవస్థ'కు పిలుపునిచ్చింది. ఇందులో ఆర్థిక ప్రజాస్వామ్యం, వికేంద్రీకరణ ఉన్నాయి. డా. ముఖర్జీ తర్వాత జనసంఘ్‌ను నడిపించిన దీన దయాళ్ ఉపాధ్యాయ దీన్ని 'అర్థాయణం' (ఆర్థిక పరిమాణం) అని పిలిచారు. పాశ్చాత్య సోషలిజం, క్యాపిటలిజం చర్చల్లో చిక్కుకున్న రాజకీయాలకు జనసంఘ్ కొత్త దిశానిర్దేశం చేసింది. పండిట్ దీనదయాళ్ 1965లో విజయవాడలో జరిగిన జాతీయ సదస్సులో 'ఏకాత్మతా మానవతా వాదం' అనే సంపూర్ణ భారతీయ తత్వశాస్త్రాన్ని రూపొందించారు.

## పంచనిష్ఠలతో బీజేపీ

వ్యక్తులు, సంస్థల కన్నా దేశం ముఖ్యమని విశ్వసించింది జనసంఘ్. దేశంలో నిరంకుశ పాలనకు బాహాటంగా తెగించిన ఇందిరాగాంధీ 1975లో ఎమర్జెన్సీ విధించారు. స్వతంత్ర భారత చరిత్రలో ఎమర్జెన్సీ వ్యతిరేకోద్యమం ఎన్నో రాజకీయ మార్పులు తెచ్చింది. దారుణ నిర్బంధం తరువాత కొన్ని విపక్షాలు విలీనమై కాంగ్రెస్ పార్టీపై పోరా టానికి పిలుపునిచ్చాయి. లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ్ నాయకత్వం వహించారు. జనతా పార్టీ పుట్టింది. ప్రజాభిమతాన్ని బట్టి జనసంఘ్ అందులో విలీనమైంది. 1977 లోక్‌సభ ఎన్నికలలో జనతా పార్టీ విజయం సాధించి మొరార్జీ దేశాయ్ ప్రధాన మంత్రిగా తొలి కాంగ్రెసేతర ప్రభుత్వం ఏర్పడింది. కానీ రెండేళ్లకే కుప్పకూలింది. ద్వంద్వ సభ్యత్వం వివాదంతో మాజీ జనసంఘ్ వారు ఆర్‌ఎస్‌ఎస్‌తో అనుబంధాన్ని వదులుకోవాలని సోషలిస్టులు వాదించారు. ఫలితం జనతా పార్టీలో చీలిక. పూర్వపు జనసంఘ్ నేతలు, ఇంకొందరు ఏకాభిప్రాయం కలవారు ఏప్రిల్ 6, 1980న బీజేపీని స్థాపించారు.

బీజేపీ ప్రస్థానాన్ని గమనిస్తే జాతీయవాదం పునాదిగా 'పంచనిష్ఠ' సూత్రాలు స్పష్టంగా కనిపి స్తాయి. 1) జాతీయవాదం, జాతీయ సమైక్యత పట్ల



నిబద్ధత 2) ప్రజాస్వామ్యం పట్ల నిబద్ధత. 3) గాంధేయ సోషలిజం పట్ల నిబద్ధత.. గాంధీజీ నమ్మిన సామాజిక–ఆర్థిక అంశాలు, దోపిడి లేని సమసమాజ భావనలు ఇందులో ఉన్నాయి. 4) సర్వ ధర్మ సమభావన అనే అసలైన లౌకికవాదంపై నిబద్ధత.. 5) విలువలతో కూడిన రాజకీయాలు. దీన్‌దయాళ్ 'ఏకాత్మతా మానవతావాదం' పార్టీ ఆశయంగా కొనసాగించాలని 1985 నాటి జాతీయ సమావేశాల్లో నిర్ణయించారు. మోదీ 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్'కు అదే ప్రేరణ.

**సాంస్కృతిక జాతీయవాదం**

భారతదేశానికి విశిష్టమైన సంస్కృతి ఉన్నది. ఎన్నో దాడులకు, ఆక్రమణలకు లోనైనప్పటికీ ఈ సంస్కృతిని దురాక్రమణదారులు దూరం చేయలేకపోయారు. ప్రపంచాన్నే కుటుంబంగా భావించాలని చెప్పిన సనాతన భారతీయ సంప్రదాయంలో మొత్తం ప్రపంచం ఆదర్శంగా తీసుకోవాల్సిన అంశాలు అనేకం. మన ప్రజల మనోభావాలను గౌరవించాలి. సంస్కృతికి, ఆచార వ్యవహారాలకు, విశ్వాసాలకు, చరిత్రకు విలువ ఇవ్వాలి. ఇవి మాత్రమే జాతీయవాదాన్ని బలంగా నిలబెడతాయి. కులాలతోనో, మతాలతోనో పార్టీలు సాగవనీ, ప్రజల మనోభావాలే జాతీయవాదాన్ని నిర్దేశిస్తాయని బీజేపీ నమ్మకం. అలా బీజేపీ దేశ ప్రజల విశ్వాసాన్ని సంపాదించింది

**రామమందిర ఉద్యమం**


స్వతంత్ర భారత దేశ చరిత్రలో జరిగిన అతిపెద్ద ప్రజా ఉద్యమాలు రెండు. మొదటిది రాజకీయోద్యమం. అదే ఎమర్జెన్సీ వ్యతిరేకత పోరాటం. రెండోది సాంస్కృతికోద్యమం. అది అయోధ్యలో రామజన్మ భూమి విముక్తి. ఈ రెండు ఉద్యమాల్లోనూ కీలకంగా ఉన్నది జనసంఘ్, ఆపై బీజేపీలు. అయోధ్యలో శ్రీరాముడు జన్మించిన చోట ఆలయాన్ని ధ్వంసం చేసి మసీదు నిర్మించారు. ఆ స్థలాన్ని హిందువులకు అప్పగించాలని, అక్కడ భవ్యమందిరాన్ని నిర్మించాలని ప్రజలు కోరుతున్నా కాంగ్రెస్, రాజకీయ పార్టీలు నిర్లక్ష్యంగా వ్యవహరించాయి. కేవలం ముస్లింల ఓట్ల కోసం, సెక్యులరిజం పేరుతో ప్రజల మనోభావాలను గుర్తించలేదు. అయోధ్య ఉద్యమానికి బాహాటంగా మద్దతు పలికినది బీజేపీ మాత్రమే. ఇది దేశ రాజకీయాలనే మలుపు తిప్పింది. బీజేపీ అధ్యక్షుడు లాల్ కృష్ణ అద్వానీ 1990లో సోమనాథ్ నుంచి అయోధ్య వరకూ 10,000 కిలోమీటర్ల రథయాత్ర చేపట్టారు. రథయాత్ర బిహార్ చేరుకోగానే నాటి జనతాదళ్ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాత్రను అడ్డుకొని అద్వానీని అరెస్టు చేయించారు. దీంతో కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ నేతృత్వంలోని విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ ప్రభుత్వానికి బీజేపీ మద్దతు ఉపసంహరించుకుంది.

బాబ్రీ మసీదు కూల్చివేత సమయంలో కాంగ్రెస్ పార్టీ నాలుగు రాష్ట్రాల బీజేపీ ప్రభుత్వాలను రద్దు చేసినా, పార్టీ నాయకులపై తప్పుడు కుంభకోణాల అభియోగాలు మోపినా బీజేపీ తలొగ్గలేదు. అయోధ్య ఉద్యమానికి ముందు లోక్‌సభలో బీజేపీ బలం కేవలం 2 సీట్లు. అందులో ఒకరు హన్మకొండ నుంచి పీవీపై గెలిచిన సి. జంగారెడ్డి. తర్వాత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అధికారంలో ఉన్నా లేకున్నా బీజేపీ రామమందిర నిర్మాణ ఉద్యమానికి మద్దతు కొనసాగింది. సుప్రీం కోర్టు తుది తీర్పు రామ జన్మభూమిలో మందిర నిర్మాణానికి అనుకూలంగా రావడంతో అన్ని సమస్యలకు ముగింపు లభించింది. మూడు దశాబ్దాల తరువాత భవ్య రామాలయ నిర్మాణానికి ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. ఇది భారతీయుల విజయగాథ.

**ఆర్టికల్ 370 రద్దు**

డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీతో పాటు ఎంతో మంది చేసిన పోరాటాలు, త్యాగాలకు నిజమైన నివాళి ఇది. బీజేపీ కేంద్రంలో రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత మోదీ తీసుకున్న అత్యంత సాహసోపేతమైన నిర్ణయం ఆర్టికల్ 370 రద్దు.





అద్వానీ


మురళీ మనోహర్ జోషి


వెంకయ్య


అమిత్‌షా


నడ్డా


యోగి

ఆగస్టు 5, 2019న ఆ రాష్ట్రాన్ని జమ్ముకశ్మీర్, లద్దాక్ అనే రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా చేశారు. పరిస్థితులు కుదుట పడిన తర్వాత రాష్ట్ర ప్రతిపత్తిని ఇస్తామని కూడా స్పష్టం చేశారు. ఈ నిర్ణయాన్ని కాంగ్రెస్, కొన్ని రాజకీయ పార్టీలు, వేర్పాటువాదులు తప్ప దేశ ప్రజలంతా స్వాగతించారు. ఆర్టికల్ 370 రద్దయి మూడేళ్లయింది. ఆ ఆర్టికల్ ఎత్తేస్తే వేర్పాటు వాదం మరింత విజృంభిస్తుందని, భారత్‌కు కశ్మీర్ శాశ్వతంగా దూరం అవుతుందనే వాదనలు అవాస్తవాలు అని తేలిపోయింది. రాష్ట్రంలో ఇప్పుడు అనేక మార్పులు వచ్చాయి. జమ్ముకశ్మీర్‌లో కేంద్రం నేరుగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోంది. ఓవైపు కరోనా మహమ్మారి కల్లోలం సృష్టించినా పర్యాటకుల సంఖ్య పెరుగుతూనే వచ్చింది. పర్యాటకులు 20 నుంచి 25 శాతం వరకు పెరగడటంతో కశ్మీర్ ఆర్థిక వ్యవస్థ ఊపందుకుంది. దీని ఫలితంగా 20 శాతం మందికి ఉపాధి కూడా లభించింది. వ్యాపారం 25 నుంచి 30 శాతం వరకు పూర్వ వైభవం సంతరించుకుందని డ్రై ఫ్రూట్ వ్యాపారులు చెబుతున్నారు.

**పౌరసత్వ సవరణ చట్టం**

బీజేపీ ప్రభుత్వం తీసుకున్న మరో సాహసోపేతమైన నిర్ణయం పౌరసత్వ సవరణ చట్టం. 1955 పౌరసత్వ చట్టంలో సవరణ తెస్తూ ప్రవేశపెట్టిన బిల్లుకు డిసెంబరు 9, 2019న పార్లమెంట్ ఉభయ సభల్లోనూ తీర్మానం ఆమోదింపజేసి చట్టరూపం ఇచ్చారు. పాకిస్తాన్, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్తాన్‌ల నుండి భారతదేశానికి వలస వచ్చే ఆ దేశాల్లోని మైనారిటీలకు భారత పౌరసత్వం లభించేందుకు మార్గం సులువైంది. మతపరమైన ఒత్తిళ్లను తప్పించుకుని భారత్ వచ్చే వారిని దృష్టిలో పెట్టుకొని రూపొందించిన చట్టం ఇది. అయితే విపక్షాలు రాజకీయ ఓటుబ్యాంకు కోసం జాతీయ పౌరసత్వ సవరణ చట్టాన్ని వ్యతిరేకించారు. సీఏఏ (జాతీయ పౌరసత్వ సవరణ చట్టం), ఎన్ఆర్సీ (జాతీయ పౌర పట్టిక), ఎన్ఆర్పీ (జాతీయ జనాభా పట్టిక)కు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా నిరసనలు చేపట్టారు. ఇదంతా ముస్లింలకు వ్యతిరేకంగా జరుగుతున్న కుట్రగా ప్రచారం చేశారు. ఢిల్లీలోని షాహిన్‌బాగ్‌ను నెలల తరబడి ఆందోళనా కేంద్రంగా మార్చారు.


విజయ రాజె


సుష్మ

అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గలేదు.

**కాశీ విశ్వనాథ్ కారిడార్**

కాశీ అనగానే ప్రతి హిందువు మనసు పులకిస్తుంది. అత్యంత ప్రాచీన వారసత్వం కలిగిన నగరం. గత ఏడాది డిసెంబర్ 13న జరిగిన అద్భుతం భారత్‌తో పాటు ప్రపంచ వ్యాప్త హిందువుల హృదయాలను పులకింపజేసింది. కాశీ సుందరీకరణతోపాటు విశ్వనాథుని ఆలయం– గంగానదిని కలుపుతూ కాశీ విశ్వనాథ్ ధామ్ కారిడార్ ప్రాజెక్టు ఫేజ్–1ను మోదీ ప్రారంభించారు. గతంలో మూడు వేల చదరపు అడుగులుగా ఉన్న ఆలయ విస్తీర్ణాన్ని ఇప్పుడు 5 లక్షల చదరపు అడుగులకు పెంచారు. ప్రస్తుతం వృద్ధులు, దివ్యాంగులతో సహా 75 వేల మంది భక్తులు సులభంగా దర్శనం చేసుకోవచ్చు. ఈ కొత్త కాంప్లెక్స్ గొప్ప భవనం మాత్రమే కాదు. సనాతన సంస్కృతికి ప్రతీక. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో నిమగ్నమైన కార్మికులను పూలు జల్లి సత్కరించారు.

**త్రిపుల్ తలాక్ రద్దు**

ఆర్టికల్ 370 రద్దు, పౌరసత్వ సవరణ చట్టంకన్నా ముందుగా మోదీ ప్రభుత్వం తీసుకున్న మరో సంచలన నిర్ణయం త్రిపుల్ తలాక్ రద్దు. 2017లోనే ట్రిపుల్ తలాక్ రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు తెలిపింది. ఆ తర్వాత ట్రిపుల్ తలాక్ ద్వారా విడాకులు ఇవ్వడాన్ని నేరంగా పరిగణిస్తూ మోదీ ప్రభుత్వం బిల్లును తయారు చేసి లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఈ బిల్లుకు లోక్‌సభ డిసెంబర్ 27, 2018న ఆమోదం తెలిపింది. దీని ప్రకారం ముస్లిం మహిళకు ట్రిపుల్ తలాక్ చెప్పడం శిక్షార్హమైన నేరం. అలా చెబితే మూడేళ్ల జైలు శిక్ష, జరిమానా కూడా ఉంటుంది. త్రిపుల్ తలాక్ రద్దును ముస్లిం మహిళలంతా హర్షించినా, కొన్ని ఛాందస సంస్థలు, ఓటు బ్యాంకు రాజకీయులు తీవ్రంగా వ్యతిరేకించాయి. తమ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడానికి వీలు లేదని వాదించాయి. ట్రిపుల్ తలాక్‌ను చాలా ముస్లిం దేశాలు నిషేధించాయి. పాకిస్తాన్, బంగ్లాదేశ్, టర్కీ, సైప్రస్, ట్యునీషియా, మలేషియా, ఇరాన్, శ్రీలంక, జోర్డాన్, అల్జీరియా, ఇండోనేషియా, యూఏఈ, ఖతార్, సుడాన్, మొరాకో, ఈజిప్ట్, ఇరాక్, బ్రూనేలాంటి దేశాలు నిషేధించాయి. ఆ జాబితాలో తాజాగా భారతదేశం చేరింది.

**ఉమ్మడి పౌరస్మృతి**

తాజాగా కర్ణాటకలో హిజాబ్ గొడవను చూస్తుంటే ఉమ్మడి పౌరస్మృతిని వీలైనంత త్వరగా తేవాలన్న చర్చ మొదలైంది. దీనిని కేంద్రం తీసుకువస్తుందా? ఇప్పుడు అందరి దృష్టి ఈ విషయం మీద ఉంది. ఒక దేశంలో నివసించే ప్రజలందరికీ ఒకే న్యాయం ఉండాలి. కుల, మత, జాతి, వర్గాలకు అతీతంగా పౌరులు అందరూ చట్టం ముందు సమానులేనని డాక్టర్ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం స్పష్టం చేసింది. అంబేద్కర్‌తో



పాటు అల్లాడి కృష్ణస్వామి, కెఎం మున్షి సార్వత్రిక పౌరస్మృతిని ప్రవేశపెట్టాలని వాదించారు. రాజ్యాంగం లోని ఆదేశిక సూత్రాల ప్రకారం ఆర్టికల్ 44 ప్రకారం దేశమంతా ఒకే స్మృతి ఉండాలి. అయినా దేశంలో 80 శాతం మంది పౌరులు ఒకే పౌరస్మృతి పాటిస్తుంటే ఒక వర్గం మాత్రం ప్రత్యేక స్మృతిని కొనసాగించాలని కోరుకుంటోంది.

1985లో షాబానో కేసులో సుప్రీంకోర్టు భారతదేశంలో సార్వత్రిక పౌరస్మృతిని తక్షణం ప్రవేశపెట్టాలని తీర్పునిచ్చింది. కాని కాంగ్రెస్ సంకుచిత ప్రయోజనాల కోసం ఈ తీర్పును పార్లమెంట్ చట్టంతో తప్పించింది. సార్వత్రిక పౌరస్మృతి ఒక కలగానే మిగిలిపోకూడదని, దేశంలోని పౌరులందరికీ ఒకే స్మృతి ఉండాలని జస్టిస్ ప్రతిభాసింగ్ నేతృత్వంలోని ఢిల్లీ హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం తీర్పు చెప్పింది. రాజ్యాంగ సభ చర్చలు, సుప్రీం కోర్టు తీర్పులు, అంబేద్కర్ ఆశయాల ప్రకారం ఈ దేశంలో మహిళలు, మతపరమైన మైనారిటీలు సహా అణగారిన వర్గాలందరికీ రక్షణ లభించాలంటే సార్వత్రిక పౌరస్మృతిని అమలులోకి తీసుకురావడం అనేది తక్షణ అవసరం.

**పూర్తి మెజారిటీతో మరిన్ని**

అయోధ్యలో రామ మందిర నిర్మాణం.. కాశీ విశ్వనాథ్ కారిడార్.. ఆర్టికల్ 370 రద్దు.. జాతీయ పౌరసత్వ చట్ట సవరణ.. విషయం ఏదైనా బీజేపీ తీసుకున్న నిర్ణయాలు సాంస్కృతిక జాతీయవాదానికి అనుగుణంగానే కనిపిస్తున్నాయి. ఇతర రాజకీయ పార్టీలు ప్రజల మనోభావాలను అణచివేస్తుంటే, బీజేపీ వారి మనోగతాన్ని గౌరవిస్తోంది. ఈ దిశగా ఉమ్మడి పౌరస్మృతి కూడా త్వరలో అమల్లోకి వస్తుందని ఆశిద్దాం. దేశ వ్యాప్తంగా గోవధను నిషేధించాలని, మత మార్పిడులపై నిషేధం విధిస్తూ చట్టం తీసుకురావాలని మెజారిటీ ప్రజలు కోరుకుంటున్నారు. అయితే ఏ నిర్ణయం తీసుకున్నా బీజేపీకి పార్లమెంటులోని ఉభయ సభల్లో సంపూర్ణమైన మెజారిటీ ఉండాలి. గతాన్ని గమనిస్తే అటల్ బిహారీ వాజపేయి హయాంలో బీజేపీకి పూర్తి స్థాయి మెజారిటీ రాకున్నా మిత్రపక్షాల సహకారంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. కానీ ఏ నిర్ణయం తీసుకున్నా భాగస్వామ్య పక్షాలు, ప్రతిపక్షాల వత్తిడి ఉండేది.

2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి సంపూర్ణమైన మెజారిటీ వచ్చింది. దీంతో ప్రధాని మోదీ సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటున్నారు. రాజ్యసభలో మెజారిటీ లేకపోవడంతో కొన్ని ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. రాబోయే ఎన్నికల్లో ఉభయ సభల్లో బీజేపీకి సంపూర్ణ మెజారిటీ ఉంటే మరింత స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ★

గోపరాజు విశ్వేశ్వరప్రసాద్

# మన కాలం విజేత

**నరేంద్ర దామోదర్‌దాస్ మోదీ... విలక్షణ నాయకుడు. అధికారమే పరమావధిగా భావించే సగటు రాజకీయ నాయకుడు కాదు. ప్రజాసేవే ఆయన పరమోన్నత లక్ష్యం. ఆదరించిన పార్టీని అత్యున్నత శిఖరాలకు చేర్చడమే ధ్యేయం. ఆయన రాజకీయ ప్రస్థానాన్ని పరిశీలిస్తే ఈ విషయం బోధపడుతుంది. ఆయన ఏనాడూ అధికార పదవుల కోసం వెంపర్లాడలేదు. ఆయనలోని సేవానిరతిని, ప్రతిభను, సామర్థ్యాన్ని, పట్టుదలను, నాయకత్వ లక్షణాలను బట్టి పార్టీ పదవులు, అధికార పదవులు దక్కాయి. గుజరాత్ ముఖ్యమంత్రి అయ్యేంతవరకు మోదీ ఎమ్మెల్యే కూడా కాదు. 2002లో రాష్ట్రంలో నాడు నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో పార్టీ ఏరి కోరి మోదీకి ముఖ్యమంత్రి బాధ్యతలను అప్పగించింది. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న మోదీని 2014లో పార్టీ నేరుగా ప్రధానమంత్రి అభ్యర్థిగా ప్రకటించింది. కేంద్రంలో మంత్రి వంటి ఎలాంటి అధికార పదవులు చేపట్టకుండానే మోదీ నేరుగా ప్రధాని పగ్గాలు అందుకున్నారు. అంతకు ముందు అందరి సీఎంల మాదిరిగా మోదీ ఏనాడూ ఢిల్లీ చుట్టూ తిరగలేదు. అంతర్జాతీయంగా పేరు ప్రతిష్టలున్న భారత విదేశాంగ విధానాన్ని మోదీ ఎలా నడిపిస్తారన్న ఆసక్తి అప్పట్లో రాజకీయ వర్గాల్లో ఉండేది.**



కానీ అందరి అంచనాలను తలకిందులు చేస్తూ ప్రధానిగా మోదీ పాలన రథాన్ని పరుగులు పెట్టించారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ముందుకు సాగారు. ప్రగతి ఫలాలు ప్రతి ఒక్కరికీ అందాలన్న ధ్యేయంతో పనిచేశారు. ఆ మేరకు విజయవంతమయ్యారని చెప్పడంలో అతిశయోక్తి లేనేలేదు. అదేవిధంగా పూర్వానుభవం లేనప్పటికీ విదేశాంగ విధానాన్ని వినూత్నంగా తీర్చిదిద్దారు. భారత ప్రయోజనాలకే పెద్దపీట వేశారు. మే 26, 2014న మొదటి ప్రమాణ స్వీకార ఉత్సవానికి 'సార్క్' (సౌత్ ఆసియన్ అసోసియేషన్ ఫర్ రీజనల్ కో ఆపరేషన్- దక్షిణాసియా ప్రాంతీయ సహకార మండలి) అధినేతలను ఆహ్వానించి అందరినీ ఆశ్చర్యపరిచారు. తద్వారా ఇరుగు పొరుగుతో సత్సంబంధాలను కోరుకుంటున్నట్లు సంకేతాలను పంపారు. కార్యక్రమానికి హాజరైన షేక్ హసీనా (బంగ్లాదేశ్), మహింద రాజపక్స (శ్రీలంక), హమీద్ కర్జాయ్ (ఆఫ్ఘనిస్థాన్), అబ్దుల్ యమీన్ గయూమ్ (మాల్దీవులు), షెరింగ్ టోబ్గే (భూటాన్) తదితరులు మోదీకి అభినందనలు తెలిపారు. దాయది దేశమైన నాటి పాక్ అధినేత నవాజ్ షరీఫ్ సైతం హాజరై మోదీ అభిమానానికి ముగ్ధులయ్యారు.

అప్పటివరకు గోద్రా అల్లర్లను సాకుగా చూపి మోదీకి వీసా నిరాకరించిన అమెరికా, బ్రిటన్ వంటి పాశ్చాత్య దేశాలు సైతం దిగివచ్చాయి. పాత విషయాలను పక్కనపెట్టి ఆయనకు అభినందనలు తెలిపాయి. తమ తమ దేశాల్లో పర్యటనకు ఆహ్వానాలు పలికాయి. మధ్యప్రదేశ్‌లోని విదీష ఎంపీ, సీనియర్ నేత సుష్మా స్వరాజ్‌ను విదేశాంగ మంత్రిగా నియమించారు. యూపీఏ హయాంలో ప్రతిపక్షనేతగా పనిచేసి ప్రభుత్వ విధానాలను ఎండగట్టడంలో ఆమె విజయవంతమయ్యారు. అజిత్ ధోబాల్ వంటి అంకితభావం గల అధికారిని జాతీయ భద్రతా సలహాదారుగా మోదీ నియమించుకున్నారు. ఆగ్నేయాసియా దేశాలతో మరింత మెరుగైన సంబంధాల ఆవశ్యకతను 90ల్లో గుర్తించిన నాటి ప్రధాని పీవీ 'లుక్ ఈస్ట్' విధానాన్ని ప్రారంభించారు. దానిని 'యాక్ట్ ఈస్ట్' విధానంగా మలిచిన మోదీ ఆగ్నేయాసియా దేశాలతో భారత బంధాన్ని మరింత బలోపేతం చేశారు. అఫ్ఘాన్ పర్యటన నుంచి తిరిగి వస్తూ 2015 డిసెంబరులో మోదీ అనూహ్యంగా పాకిస్తాన్‌లో దిగి నవాజ్ షరీఫ్‌కు స్నేహహస్తాన్ని


పార్టీ కొరకు అహర్నిశలు పనిచేసిన
నాయకులకు, కార్యకర్తలకు
భారతీయ జనతా పార్టీ
ఆవిర్భావ దినోత్సవ
( ఏప్రిల్ 6 )
శుభాకాంక్షలు
భారతీయ జనతా పార్టీ
ఆంధ్రప్రదేశ్
BJP4Andhra
www.apbjp.org


పట్టాభి రామునికి ప్రియవందనం - పాప విదూరునికి జయవందనం
అయోధ్య రామునికి అభివందనం - అందాల దేవునికి మది మందిరం॥
హిందూ బంధువులందరికి
శ్రీరామనవమి
శుభాకాంక్షలతో..

అందించారు. పశ్చిమాసియాకు సంబంధించి గతంలో భారత అధినేతలు ఆచితూచి వ్యవహరించే వారు. ఇజ్రాయెల్ తో సంబంధాలు కొనసాగిస్తే అరబ్ దేశాలతో ఇబ్బందులు వస్తాయన్నది అప్పటివరకు భారత అధినేతల భావన. అందువల్లే టెల్ అవీవ్ పర్యటనకు ఎవరూ సాహసించేవారు కారు. దీనిని పటాపంచలు చేశారు మోదీ. 2017 జులైలో ఇజ్రాయెల్‌లో పర్యటించడం ద్వారా కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. అదే సమయంలో పాలస్తీనా అంశానికి సంబంధించి భారత్ మద్దతు ఎల్లప్పుడూ కొనసాగుతుందని అరబ్ సమాజానికి భరోసా ఇచ్చారు. 70ల్లో నాటి జనతా ప్రభుత్వంలో విదేశాంగ మంత్రిగా అటల్ బిహారీ వాజపేయి ఇజ్రాయెల్ సందర్శించారు. తరవాత అదే పార్టీకి చెందిన మోదీ ప్రధాని హోదాలో ఇజ్రాయెల్‌లో పర్యటించడం విశేషం. అమెరికా, రష్యాలతో సత్సంబంధాలు కొనసాగించడం ద్వారా రెండు దేశాల మధ్య సమతూకం పాటించారు. 2014లో భూటాన్‌తో ప్రారంభమైన మోదీ విదేశీ పర్యటన తరవాత రోజుల్లో అనేక దేశాల్లో సాగింది.



వందే భారత్ మిషన్

2019 మే 30న రెండోసారి ప్రధాని పగ్గాలు అందుకున్న మోదీ మళ్లీ తన ప్రమాణ స్వీకారానికి విదేశీ అధినేతలను ఆహ్వానించడం ద్వారా అంతర్జాతీయ అంశాలపై ఆసక్తి ప్రదర్శించారు. ఈసారి బిమ్స్ టెక్ (బే ఆఫ్ బెంగాల్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనమిక్ కోఆపరేషన్) అధినేతలను ఆహ్వానించారు. ఇందులో నేపాల్, శ్రీలంక, భూటాన్, థాయ్‌లాండ్, మయన్మార్ సభ్యత్వ దేశాలు. అబ్దుల్ హమీమ్ (బంగ్లాదేశ్), ఖడ్గ ప్రసాద్ శర్మ ఓలీ (నేపాల్), మైత్రీపాల సిరిసేన (శ్రీలంక), విన్ మైంట్ (మయన్మార్), లోటె షెరింగ్ (భూటన్), ప్రవింద్ జగన్నాథ (మారిషస్) తదితరులు హాజరయ్యారు. థాయ్‌లాండ్ ప్రత్యేక ఆహ్వానితురాలుగా హాజరైంది.

రెండో దఫాలో మోదీ మరింత క్రియాశీలకంగా వ్యవహరించారు. చైనా నుంచి ఎదురవుతున్న సవాళ్ల నేపథ్యంలో ‘క్వాడ్’ (చతుర్భుజ కూటమి)లో భాగస్వాములయ్యారు. ఇందులో అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా, భారత్ సభ్యదేశాలు. 2020లో తూర్పు లద్దాఖ్ లో చైనా దాష్టీకాన్ని తిప్పికొట్టడంలో విజయవంతమయ్యారు. చైనా సారథ్యంలోని బెల్ట్ రోడ్ ఇనిషియేటీవ్ (బీఆర్ ఐ)కి దూరంగా ఉన్నారు. హిందూమహాసముద్రంలో చైనా ప్రాబల్యాన్ని ఎదుర్కొనేందుకు చర్యలు చేపట్టారు. మార్చి చివర్లో భారత్ లో పర్యటించిన చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యితో చర్చల సందర్భంగా విదేశాంగ మంత్రి జై శంకర్ నిక్కచ్చిగా వ్యవహరించారు. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు చల్లారితేనే ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడతాయని తేల్చిచెప్పారు.

సంక్షోభ సమయాల్లో వివిధ దేశాల్లో చిక్కుకు పోయిన భారతీయుల తరలింపులో మోదీ చురుగ్గా వ్యవహరించి అందరి మన్ననలు పొందారు. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం సందర్భంగా అక్కడ చిక్కుకుపోయిన దాదాపు 20వేల మంది భారతీయుల తరలింపులో క్రియాశీలకంగా వ్యవహరించారు. భారతీయుల తరలింపును సమన్వయం చేసేందుకు, పర్యవేక్షించేందుకు కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు, వీకే సింగ్, జ్యోతిరాదిత్య సింధియా, హర్దీప్ సింగ్ పురిలను ప్రత్యేకంగా నియమించారు. వారు ఉక్రెయిన్ సరిహద్దు దేశాలైన పోలండ్, మాల్టోవా, హంగేరి తదితర దేశాల్లో మకాం వేసి సురక్షితంగా దగ్గరుండి భారతీయులను తరలించారు. భారతీయుల తరలింపు కార్యక్రమానికి ‘ఆపరేషన్ గంగ’ పేరుపెట్టి విజయవంతంగా పూర్తిచేశారు. గత ఏడాది అఫ్ఘనిస్థాన్ నుంచి అమెరికా సైన్యం వైదొలగిన సందర్భంగా ‘ఆపరేషన్ దేవీశక్తి’ పేరుతో అక్కడి భారతీయులను తరలించారు. కరోనా సమయంలో వివిధ దేశాల్లో చిక్కుకుపోయిన భారతీయుల తరలింపునకు ‘వందే భారత్’, సముద్ర సేతు.. కార్యక్రమాలను చేపట్టారు. సంక్షోభ సమయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించి మోదీ ప్రజల ప్రశంసలు పొందారు. కరోనా టీకాను అనేక దేశాలకు సరఫరా చేసి మానవీయతను భారత్ చాటుకుంది.

తాజాగా ఉక్రెయిన్, రష్యా యుద్ధంలోనూ తటస్థంగా వ్యవహరించారు. చర్చల ద్వారా సమస్య పరిష్కరించుకోవాలని మోదీ ఆయా దేశాలను కోరారు. రష్యాకు వ్యతిరేకంగా అమెరికా, ఐరోపా సమాజం నుంచి ఒత్తిడి వచ్చిన ప్పటికీ మాస్కోను దూరం చేసేందుకు విముఖత చూపారు. యుద్ధాన్ని, ఏకపక్ష దాడిని భారత్ ఎప్పుడూ ఆహ్వానించదని పేర్కొనడం ద్వారా రష్యా చర్యను పరోక్షంగా ఖండించారు. అదే సమయంలో భారత ప్రయోజనాలకు పట్టం కట్టారు. అనేక ఒత్తిళ్లు వచ్చినప్పటికి రష్యా నుంచి 30 లక్షల బ్యారెళ్ల ముడి చమురును భారత్ కొనుగోలు చేయడం ఇందుకు నిదర్శనం. ఈ విషయంలో అమెరికా ఒకింత నిష్ఠూరంగా మాట్లాడినప్పటికీ దేశ ప్రయోజనాలకే మోదీ ప్రాధాన్యం ఇచ్చారు. ఈ సందర్భంగా పాకిస్తాన్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ సైతం భారత్‌ను ప్రశంసించడం విశేషం. స్వతంత్ర విదేశీ విధానం అనుసరిస్తున్నందుకు మన పొరుగు దేశం భారత్‌ను నేను అభినందిస్తున్నా... అని ఖైబర్ ఫఖ్తూన్ క్వా ప్రావిన్సులో తన మద్దతుదారులు నిర్వహించిన ఒక ర్యాలీలో మాట్లాడుతూ ఇమ్రాన్ పేర్కొన్నారు. క్వాడ్ (చతుర్భుజ) కూటమిలో సభ్యత్వ దేశమైన భారత్... అదే కూటమిలోని అమెరికా వద్దన్నా లెక్కచేయలేదని ఆయన గుర్తు చేశారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో భారత్ ఇంధన అవసరాలను తీర్చేందుకు ఇరాన్ ముందుకు వచ్చింది. మూడో పక్షంతో సంబంధం లేకుండా నేరుగా సరఫరా చేస్తామని మన దేశంలోని ఇరాన్ రాయబారి అలీ చెగెనీ పేర్కొన్నారు. ఇరుదేశాల కరెన్సీ (రూపాయి, రియాల్)లోనే లావాదేవీలు జరుపుకోవచ్చని ఆయన తెలిపారు. భారత్‌కు చమురు ఎగుమతులు ప్రారంభమైతే రెండుదేశాల మధ్య వాణిజ్యం 30 బిలియన్ డాలర్లకు చేరుకోగలదు. ఆర్థిక సంక్షోభంతో అల్లాడుతున్న ద్వీపదేశమైన శ్రీలంకను ఆదుకునేందుకు భారత్ ముందుకు వచ్చింది. ఇటీవలే ఆ దేశానికి వంద కోట్ల డాలర్ల రుణం ప్రకటించింది.

మరోవైపు రక్షణ రంగంలో దశాబ్దాలుగా దిగుమతులపై ఆధారపడిన దేశం ఇప్పుడిప్పుడే ఎగుమతులు చేస్తుండటం విశేషం. ఇటీవలే ఫిలిప్పీన్స్‌కు బ్రహ్మోస్ క్షిపణులను ఎగుమతి చేసే అవకాశాన్ని అందిపుచ్చుకుంది. దాదాపు రూ.2770 కోట్ల విలువైన ఈ ఒప్పందం అంతర్జాతీయ ఆయుధ విపణిలో భారత్‌కు సరికొత్త అవకాశాలను తెరిచింది. ఇండోనేసియా, వియత్నాం తదితర దేశాలతో ఇటువంటి ఒప్పందాలు కుదిరే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లకు బ్రహ్మోస్, ఆకాశ్ అస్త్రాలను విక్రయించే విషయంలోనూ చర్చలు సాగుతున్నాయి. మోదీ వ్యూహ చతురత కారణంగా ఎనిమిదేళ్ల క్రితం వరకు రూ.1941 కోట్లకు



పరిమితమైన భారత రక్షణ ఉత్పత్తుల విలువ ఇప్పుడు దాదాపు ఆరు రెట్లు పెరగడం విశేషం. 2025 నాటికి 500 కోట్ల డాలర్ల రక్షణ ఉత్పత్తుల ఎగుమతులను సాధించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. గతంలో వివిధ దేశాలనుంచి పెద్దసంఖ్యలో దిగుమతయ్యే రక్షణ ఉపకరణాలు ఇప్పుడు దేశీయంగానే తయారవుతున్న విషయం గమనార్హం.

**పేదలకు ఆపన్న హస్తం...**

నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన మోదీకి వారి బాధలేమిటో తెలుసు. అందుకే అధికారం చేపట్టగానే పెద్ద పెద్ద పథకాలకు బదులు పేదలకు ప్రత్యక్షంగా, నేరుగా, దళారులతో ప్రమేయం లేకుండా మేలు చేసే పథకాలను ప్రారంభించారు. గత ఏడేళ్లుగా అమలు చేస్తున్న ఈ పథకాల వల్ల వారికి ఎంతో ఊరట కలిగింది. తాజాగా పేదలను ఆదుకునేందుకు ప్రారంభించిన ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన (పీఎంజీకేఏవై) పథకాన్ని ఈ ఏడాది సెప్టెంబరు వరకు పొడిగించారు. కరోనా కాలంలో ఉపాధి లేక ఇబ్బంది పడుతున్న పేదలను ఆదుకునేందుకు ఈ పథకాన్ని ప్రారంభించారు. దీని కింద ప్రతి వ్యక్తికి నెలకు అయిదు కిలోల బియ్యం, అయిదు కిలోల గోధుమలు ఉచితంగా అందజేస్తారు. దీని ద్వారా రమారమి 80 కోట్ల మంది పేద ప్రజలు లబ్ధి పొందుతున్నట్లు అంచనా. 2020 మార్చిలో మొదలైన ఈ పథకం వాస్తవానికి ఈ ఏడాది మార్చితో ముగియాలి. అయినప్పటికీ పేదల ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకున్న మోదీ సర్కారు మరికొంత కాలం పొడిగించాలని నిర్ణయించింది. ఇప్పటివరకు పథకం కింద రూ.2.60 లక్షల కోట్లు ఖర్చు చేశారు. పొడిగింపు వల్ల సర్కారుపై మరో రూ. 80 కోట్ల భారం పడనుంది. అయినప్పటికి ప్రభుత్వం వెనకాడలేదు.

గత ఏడేళ్లలో మోదీ సర్కారు ప్రారంభించిన పథకాలకు లెక్కలేదు. 2014లో అధికారం చేపట్టిన వెంటనే ప్రారంభించిన స్వచ్ఛ భారత్ సత్ఫలితాలు ఇచ్చింది. అదే ఏడాది ప్రారంభించిన 'నమామి గంగే' పథకంతో గంగా నది శుభ్రపడింది. దీని కింద మురుగునీటి శుద్ధి, నదుల శుభ్రత, అడవుల పెంపకం, సంరక్షణ వంటి కార్యక్రమాలు చేపట్టారు. భారతీయుల జీవనాడి, ఆత్మగా పరిగణించే గంగా నది ఇప్పుడిప్పుడే స్వచ్ఛతను సమకూర్చుకుంటోంది. అందరికీ పరిశుద్ధమైన తాగునీరు అందించాలన్న లక్ష్యంతో ప్రారంభించిన హర్ ఘర్ జల్ పథకం వల్ల మేలు జరుగుతోంది. 2024 నాటికి ప్రతి ఒక్కరికీ నీరందించాలన్న లక్ష్యం దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. జీవిత చరమాంకంలో ఆసరాగా ఉండేందుకు అటల్ పెన్షన్ యోజన పథకాన్ని ప్రారంభించారు. దీని కింద 60 సంవత్సరాలు దాటిన వ్యక్తి ప్రీమియం చెల్లించే మొత్తం బట్టి నెలకు రూ. 1000 నుంచి రూ.5000 వల వరకు పింఛన్ పొందే అవకాశం ఉంది. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద కేవలం రూ.12 ప్రీమియంతో రూ.2 లక్షల వరకు ప్రమాద బీమా పొందే సౌకర్యాన్ని కల్పించారు. జన్ ధన్ పథకం కింద నిరుపేదలను బ్యాంకింగ్‌తో అనుసంధానించారు. గత ఏడేళ్లలో లక్షల మంది బ్యాంకు ఖాతాలు పొందారు. దీనివల్ల వారు బ్యాంకుల నుంచి రుణం పొందే అవకాశం కలిగింది. 2019లో మొదలైన ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి వల్ల పేద రైతులు ప్రయోజనం పొందుతున్నారు. దీని కింద ఒక్కో రైతుకు ఏటా రూ.2000 వంతున మూడు దఫాల్లో అందజేస్తారు. దళారులతో ప్రమేయం లేకుండా ఈ మొత్తాన్ని నేరుగా వారి ఖాతాల్లోనే జమచేస్తున్నారు. ప్రధానమంత్రి సుకన్య సమృద్ధి యోజన ద్వారా బాలికల సంక్షేమానికి పాటుపడుతున్నారు. డిజిటల్ ఇండియా పథకం ద్వారా సాంకేతిక విప్లవానికి నాంది పలికారు. దీనిని పల్లెలకూ విస్తరింపజేస్తున్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా నిరుపేదల ఆరోగ్యానికి భరోసా కల్పించారు. ఉజ్జ్వల యోజన పథకం ద్వారా మారుమూల పల్లెలకు సైతం వంట గ్యాస్ సిలిండెర్లు సరఫరా చేస్తున్నారు. దీంతో కుటుంబానికి అవసరమైన ఆహారం తయారీలో ఆడపడుచుల ఇబ్బందులు తొలగిపోయాయి.

కరోనా మహమ్మారిని అరికట్టేందుకు ప్రతి వ్యక్తికీ ఉచితంగా టీకాలను సరఫరా చేశారు. 18 సంవత్సరాలలోపు పిల్లలకు కూడా రెండు డోసుల టీకాలను అందించారు. అనేక పేద దేశాలకు ఉచితంగా టీకాలను అందజేసి భారత్ తన మానవీయతను చాటుకుంది. భారత్‌లో చేపట్టిన వ్యాక్సినేషన్ ప్రపంచంలోనే అతిపెద్ద వ్యాక్సినేషన్ కార్యక్రమంగా గుర్తింపు పొందింది. తక్కువ వ్యవధిలోనే సాంకేతిక పరిజ్ఞానంతో నాణ్యమైన వ్యాక్సిన్ తయారీ వైద్య రంగంలో భారత్ స్వావలంబనకు నిదర్శనం. అనేక అభివృద్ధి చెందిన దేశాల్లో కరోనా మరణాలు పెద్దసంఖ్యలో చోటుచేసుకోగా భారత్‌లో పరిమితంగానే నమోదైంది. మోదీ సర్కారు చేపట్టిన వివిధ చర్యల కారణంగా ప్రపంచవ్యాప్తంగా భారతీయ ఉత్పత్తులకు ఆదరణ ఏటా పెరుగుతోంది. ఈ ఏడాది భారతీయ ఉత్పత్తుల ఎగుమతుల విలువ రూ.30 లక్షల కోట్లను అధిగమించడం విశేషం. సూక్ష్మ, చిన్న తరహా, మధ్యతరహా, కుటీర పరిశ్రమలను ప్రోత్సహించడం వల్లే ఈ విజయం సాధ్యమైందని ఇటీవల జరిగిన మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రసంగించిన మోదీ పేర్కొన్నారు. పార్టీ అజెండాలోని అయోధ్యలో భవ్యమైన రామమందిర నిర్మాణానికి భూమిపూజ చేయడం ద్వారా ప్రజల అభీష్టం నెరవేరనుంది. త్వరలోనే దీని నిర్మాణం పూర్తి కానుంది. పార్టీ మొదటి నుంచి ప్రవచిస్తున్న 370వ అధికరణ రద్దు ద్వారా సంక్షుభిత, సరిహద్దు రాష్ట్రమైన జమ్ము-కశ్మీర్‌లో నూతన శకానికి నాంది పలికారు. ఎగువసభలో పార్టీకి పూర్తిస్థాయి మెజార్టీ లేనప్పటికీ 2018 ఆగస్టులో ఈ బిల్లు ఆమోదం పొందడం విశేషం. 2014లో అధికారం చేపట్టిన నాటి నుంచి ఒక్క క్షణం కూడా వృథా చేయకుండా పేదల కోసం నిరంతరం పని చేయడం వల్లే అనేక సంక్షేమ పథకాలు ప్రారంభమయ్యాయి. విపక్షాలు ఎంత గోల చేసినప్పటికి, ప్రభుత్వ



పనితీరును ప్రజలు గుర్తించారు. అందువల్లే ఇటీవల అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీకి పట్టం కట్టారు. 2017లో సంపూర్ణ మెజార్టీ లేని మణిపూర్, గోవా వంటి చోట్ల సైతం పార్టీ తాజా ఎన్నికల్లో సొంత బలం సమకూర్చుకోగలిగింది. వరుసగా రెండోసారి గెలిచే సంప్రదాయం లేని పర్వత రాష్ట్రమైన ఉత్తరాఖండ్‌లో సంపూర్ణమైన ఆధిక్యాన్ని సాధించింది. ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు వ్యవసాయ చట్టాలపై విపక్షాలు ఎంత దుష్ప్రచారం చేసినప్పటికీ పంజాబ్‌లో పార్టీ తన ఓటు బ్యాంకును పెంచుకోగలిగింది. 2017 ఎన్నికల్లో 5.43 ఓట్ల శాతాన్ని పొందిన పార్టీ తాజా ఎన్నికల్లో దానిని 6.60 శాతానికి పెంచుకోవడం విశేషం. అకాలీదళ్ వంటి ప్రాంతీయ పార్టీ మద్దతు లేనప్పటికి ప్రజాదరణ విషయంలో వెనకబడకపోవడం గమనించదగ్గ విషయం. ఇదే స్ఫూర్తితో ఈ ఏడాది చివర్లో జరిగే గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల్లో పోరాడేందుకు పకడ్బందీ కార్యాచరణ ప్రణాళిక తయారు చేయనుంది. రానున్న కాలంలో మరిన్ని కొత్త పథకాలు ప్రారంభించేందుకు, ప్రస్తుత పథకాలు మరింత పకడ్బందీగా అమలు చేసేందుకు నరేంద్ర మోదీ నాయకత్వంలోని నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది.

**వ్యాసకర్త: సీనియర్ జర్నలిస్ట్**



పట్టాభిరామునికి ప్రియవందనం - పాప విదూరునికి జయవందనం
అయోధ్య రామునికి అభివందనం - అందాల దేవునికి మది మందిరం॥
హిందూ బంధువులందరికి...
శ్రీరామనవమి
శుభాకాంక్షలు..
శ్రీమతి వి. రాధాధీరజ్ రెడ్డి
ఆర్.కె.పురం డివిజన్ కార్పొరేటర్




శ్రీ శుభకృత్ నామ సంవత్సర ఉగాది, శ్రీరామనవమి శుభాకాంక్షలు..
METRO ELEVATORS
METRO ELEVATORS
Hima Apartments, H.No.3-4-130/1 to 5, Street No.6, Barkatpura, Lingampally, Hyd - 27.
Email: metro_elevators@yahoo.com
PSRC MURTHTY GUPTHA
Cell: 9391393692
: 9000353692
A. NAGARAJA RAO
Cell: 9391393612
: 9000353612




శుద్ధ బహ్మా పరాత్పర రామ! కళాత్మక పరమేశ్వర రామ॥
శేషతల్ప సుఖనిద్రిత రామ! బ్రహ్మాద్యామక ప్రార్థిత రామ॥
హిందూ బంధువులందరికి..
శ్రీరామనవమి
శుభాకాంక్షలు
ఓం శ్రీ తిరుమల రియల్ ఎస్టేట్
నాదర్‌గుల్ రోడ్, గుర్రంగూడ, మం॥ బాలాపూర్, సెల్: 9346823240
జక్కిడి సురేందర్ రెడ్డి
బీజేవైఎం జిల్లా సెక్రటరీ, రంగారెడ్డి,
8897123466


సీతా మనో మానస రాజహంస సంసార సంతాప హర క్షమలో
శ్రీరామ దైత్యాంతక శాంతి రూప శ్రీ తారక బ్రహ్మ నమో నమస్తే
మీకు, మీ కుటుంబ సభ్యులకు
శ్రీరామనవమి శుభాకాంక్షలతో..
M/s. SRINIVASA
SEEDS & FERTILIZERS
Prop : K. TIRUMALA REDDY
Shop No : 2-11- 49, 50, 51, Near Bus Stand, Mahaveer Complex, Shamshabad, RangaReddy Dist.
E-mail : tirumalareddykandada@gmail.com
Cell : 9392234353, Ph : 08413-222014


శుద్ధ బ్రహ్మ పరాత్పర రామ! కళాత్మక పరమేశ్వర రామ॥
శేషతల్ప సుఖనిద్రిత రామ! బ్రహ్మాద్యామక ప్రార్థిత రామ॥
హిందూ బంధువులందరికి..
శ్రీరామనవమి
శుభాకాంక్షలు
&
భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ
దినోత్సవ శుభాకాంక్షలు
జ్ఞానేంద్రప్రసాద్
: ghnanendra prasad Ph : 9000776789
రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, భాజపా, శేర్‌లింగంపల్లి నియోజకవర్గం, తెలంగాణ.



# అది ఉద్యమం కాదు, రైతు

ఎన్నికల రాజకీయాలకీ, తిరోగమన రాజకీయాలకీ, స్వార్థ రాజకీయాలకీ మన దేశంలో కావలసినంత చెలామణి ఉంది. చట్టబద్ధంగా ఎన్నికైన పార్లమెంటు చేసిన చట్టాలను రోడ్ల మీద సవాలు చేసే అప్రజాస్వామిక ధోరణి దేశంలో బాగా పెరుగుతోంది. అందుకు నిదర్శనం రైతు ఉద్యమం పేరుతో బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు చట్టాల మీద జరిగిన దుష్ప్రచారం. అంతేకాదు, ప్రతిపక్షాలది తప్పిదమని ఇటీవలి కాలంలో చాలాసార్లు రుజువైంది. కానీ అందుకు కనీస బాధ్యత వహిస్తూ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పే సంస్కృతి కూడా లేదు. వీటన్నిటికీ పెద్ద దృష్టాంతమే రైతు సంస్కరణల చట్టాలు. ఆ చట్టాల వినియోగం, మేలు మీద సిఫారసులు చేయడానికి ఉద్దేశించిన సుప్రీం కోర్టు సంఘమే ఇప్పుడు వాటి రద్దుతో రైతుకు జరిగేది అన్యాయమేనని చెప్పింది. మార్చి 22వ తేదీన ఆ కమిటీ నివేదికలోని అంశాలు మీడియాలో వచ్చాయి. కానీ ఏది? ఆనాడు అంత రగడ సృష్టించిన ఒక్క రాజకీయ పార్టీ కూడా మాట్లాడదేమి? ఎర్రకోట మీదనే దాడికి దిగిన ఆ చురుకైన రైతులు, వారి నాయకులు ఏమయ్యారు?

సాగుచట్టాలపై వేసిన కమిటీ నివేదికను సుప్రీంకోర్టు ప్రచురించి ఉంటే రైతులను విద్యావంతులను చేసి ఉండేదని, చట్టాల వల్ల కలిగే లబ్ధి అర్థమయ్యేటట్టు చేసేదని సుప్రీంకోర్టు సంఘం సభ్యుడు అనిల్ ఘన్వాత్ అన్నారు. వీటి రద్దు సైలెంట్ మెజారిటీ విషయంలో అన్యాయం. కమిటీకి అభిప్రాయాలను తెలియచేసిన 73 రైతు సంఘాలలో 61 సంఘాలు సాగుచట్టాలను పూర్తిగా సమర్థించాయి. వీటిలో సభ్యులు 3.3 కోట్లు. ఆందోళనలో ఉన్నవారు ప్రధానంగా పంజాబ్, ఉత్తర భారతదేశం నుంచి వచ్చారు. కనీస మద్దతు ధర అంశం ప్రమాదంలో పడిందంటూ వీరికి సోషలిస్ట్, కమ్యూనిస్టు నాయకులు అబద్ధాలు చెప్పి, పెడతోవ పట్టించారని చెప్పారు. ఈ చట్టాలను రద్దు చేయడంలో మోదీ ప్రభుత్వానిది రాజకీయ తప్పిదమేనని కూడా అనిల్ ఘన్వాత్ అభిప్రాయం వ్యక్తంచేశారు.

సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బాబ్డే నాయకత్వంలో కేంద్రం నియమించిన ఈ కమిటీ గత ఏడాది మార్చి 19న నివేదిక ఇచ్చింది. సాగు చట్టాల రద్దు సరికాదని, ఇందువల్ల రైతులకు అన్యాయమే జరుగుతుందని నిర్ద్వంద్వంగా చెప్పింది. చట్టాలను రద్దు చేయడం కంటే అమలు, రూపకల్పనలలో రాష్ట్రాలకు వెసులుబాటు కల్పించాలని సిఫారసు చేసింది. రద్దు చేయడం, చిరకాలం అమలు చేయకుండా ఉంచడం కూడా రెండూ రైతులకు అన్యాయం చేస్తాయనే కమిటీ అభిప్రాయపడింది. ప్రతిపక్షాలు, రైతు నేతలుగా చెలామణి అయిన విద్రోహులు విపరీతంగా ప్రచారం చేసిన భూములు లాగేసుకోవడం అంశం మీద కూడా కమిటీ మంచి సూచనలు చేసింది. రైతులకు ధరల హామీ ఒప్పందం, వ్యవసాయ సేవల చట్టం2020 కింద భూములు తీసేసుకుంటారంటూ రైతులలో వచ్చిన భయాలను తొలగించడానికి అవగాహన కల్పించి ఉండాల్సిందని కమిటీ చెప్పింది. మొత్తంగా సాగు చట్టాల విషయంలో ఈ దేశ జనాభాను, రైతాంగాన్ని విపక్షాలు, దొంగ రైతు నేతలు దగా చేశారని రుజువైంది. ఈ దేశంలో రైతు సంక్షేమం కంటే తాము వ్యతిరేకించే పార్టీ కేంద్రంలో ఉండరాదన్నదే వారందరి ధ్యేయంగా కనిపిస్తున్నది. బీజేపీని వ్యతిరేకించాలనుకుంటే వ్యతిరేకించవచ్చు. కానీ అందుకు రైతుల సంక్షేమానికి ఇంతకాలానికి వచ్చిన మంచి అవకాశాన్ని ఆ కుహనా నేతలు చెడగొట్టారు. ఇప్పుడు ప్రత్యామ్నాయం ఏమిటి?

స్వాతంత్ర్యానంతరం, అధిక ఆహారోత్పత్తికి ప్రాధాన్యతనిచ్చి స్వయం సమృద్ధి సాధించిన మన దేశం, వ్యవసాయరంగానికి దశ దిశ కల్పించలేక పోయింది. రైతాంగంలో అధికశాతం నిరక్షరాస్యులు. దీంతో నేటికీ మూసపద్ధతికి అలవాటుపడి, సేద్యాన్ని లాభసాటిగా స్థిరమైన ఆదాయాలు దక్కించుకోలేక పోతున్నారు. అయిదున్నర దశాబ్దాలనాడు, ఆకలి కోరలలో చిక్కుకొన్న దేశంలో హరిత విప్లవం పాదుకొన్నా, లక్షలాదిగా రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతుండటం చారిత్రక వాస్తవం. రుణాల ఊబిలో చిక్కుకొన్న రైతులు అధిక వడ్డీల భారంతో కుంగి, కృశించి నిరాశా నిస్పృహలతో బలవన్మరణాలకు పాల్పడటం అభివృద్ధి చెందుతున్న దేశానికి సవాలుగా మారింది. ఈ సంక్షోభాన్ని పరిష్కరించటం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తక్షణ కర్తవ్యమయింది. రైతు జీవన భద్రత, జాతికి ఆహార భద్రతలకు భరోసా ఇస్తూ సేద్యానికి ఊపిరి అందించే లక్ష్యానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉండటంతో, వ్యవసాయ రంగంలో కొత్త సంస్కరణల అమలు కార్యాచరణ, 2022 నాటికి అన్నదాతల ఆదాయాన్ని రెండింతలు చేయాలనే సత్సంకల్పంతో మోదీ సర్కారు వ్యవసాయంతోపాటు పశుపోషణ, కోళ్లు, మత్స్యసంపద, తేనెటీగల పెంపకంవంటి ఇతర అనుబంధ రంగాలపై పట్టు సాధించే నైపుణ్యతకు శ్రీకారం చుట్టింది. ప్రపంచానికే అన్నపూర్ణగా భారత్ భాసిల్లాలనే తపన, లక్ష్యసాధన, కర్షకుల జీవన శ్రేయస్సు దృష్ట్యా కొత్త సంస్కరణల ఆలోచన ఆరంభమైంది.

1960 నుంచి 1980 వరకు భారతీయ వ్యవసాయ రంగం ధరలు, సబ్సిడీలు, పరపతి, విపణి, పరిశోధన, విస్తరణ వంటి మద్దతు విధానాలను అనుసరించి స్వయంసమృద్ధి సాధించింది. 1991 తరువాత పంటల సాగు ఖర్చును, రాష్ట్ర ప్రభుత్వాల సిఫార్సులకు, అంతిమంగా కేంద్ర స్థాయిలో ప్రసాదించే మద్దతు ధరలకు ఆర్థిక సంస్కరణల పుణ్యమా అని ఎక్కడా పొంతన లేకుండా రైతాంగం దిగుబడులు సాధించినా ఆర్థిక దైన్యావస్థలో చిక్కుకున్నారు. ఆరున్నర దశాబ్దాలనాడు స్థూల దేశీయోత్పత్తిలో 56.5 శాతంగా ఉన్న వ్యవసాయ రంగం వాటా 14 శాతానికి కృశించిపోవటానికి, గత ప్రభుత్వాల అసంబద్ధ విధానాలు, ప్రకృతి వైపరీత్యాలు, ఏటికి ఏడాది తడిసి మోపడవుతున్న ఖర్చులు కారణం. గిట్టుబాటు ఎండమావి అయి రుణభారంతో దిక్కుతోచని దుస్థితి నెలకొన్నది. 1995-2010 సంవత్సరాలలో రైతుల ఆత్మహత్యల సంఖ్య ఎన్‌సిఆర్‌బి నివేదిక ప్రకారం 2,56,913 కాగా, తదనంతర దశాబ్దంలో కూడా ఏటికేడాది



# మెడకు ఉరి



**జయసూర్య**

మరింత పెరుగుతూనే ఉన్నాయి.

జాతీయ ఆహారభద్రత చట్టం (2013) కొవిడ్ కోరలు చాచిన తరుణంలో పేద ప్రజలు, ఆకలి మంటలకు గురికాకుండా ఆదుకొంది. వ్యవసాయ సంక్షోభం నుంచి రైతాంగాన్ని రక్షించటానికి నేషనల్ కమిషన్ ఆన్ ఫార్మర్స్ ఛైర్మన్‌గా డా॥ ఎంఎస్ స్వామినాథన్ 2006లో మద్దతు ధర నిర్ధారణ ఏ ప్రాతిపదికన ఉండాలో సూచించారు. గిట్టుబాటు ధర రైతు జీవితానికి ప్రాణాధారం. పండించిన పంటకు సరైన ధర రాని కారణంగా, దశాబ్దాల తరబడి భారత వ్యవసాయ రంగంలోని రైతాంగానికి ప్రాణభద్రత కల్పించటం ప్రభుత్వాల కర్తవ్యం అయింది. వాస్తవిక సేద్య వ్యయాన్ని నిక్కచ్చిగా మదింపువేసి, అదనంగా 50శాతం లాభం జతచేసి సహేతుకమైన మద్దతు ధర అమలు జరపటంలో నాటి కేంద్రం విఫలమైంది.

రైతు ఆదాయాలను రెట్టింపు చేస్తానన్న ప్రధాని మోదీ హామీ దేశ రైతాంగం పాలిట సరికొత్త ఆశాకిరణం అయింది. ఆహారోత్పత్తుల ఎగుమతులు పెంచటానికి 2018లో ఎనిమిది రకాల పంటలకు విడివిడిగా ఎగుమతి ప్రోత్సాహక వేదికలను కేంద్ర వ్యవసాయ శాఖ ఏర్పాటుచేసింది. కాని ప్రస్తుత మార్కెటింగ్ వ్యవస్థ సన్న చిన్నకారు రైతులకు అనుకూలంగా లేదు. ప్రపంచంలోనే అత్యంత భారీ పంటల బీమా పథకాల్లో ఒకటైన ప్రధానమంత్రి పసల్ బీమా యోజన (పిఎంఎఫ్‌బీవై) 2016 ఫిబ్రవరిలో ప్రాణం పోసుకొంది. కాని చాలా రాష్ట్రాలు తమవంతు వాటా ప్రీమియం చెల్లించటంలో వెనుకంజ వేశాయి. కొవిడ్ ప్యాకేజిలో భాగంగా రూ.30వేల కోట్లతో ప్రత్యేకంగా నాబార్డు రైతులకు రుణాలు సమకూర్చింది. ఏది ఏమైనా ఆధునిక సాంకేతికత, మార్కెట్ యార్డుల బలోపేతం, వ్యవసాయ సంస్కరణల ఆవశ్యకతను కేంద్రం గుర్తించింది.

2018 ఆర్థిక మందగతి నుంచి ప్రపంచం పూర్తిగా కోలుకోకముందే కొవిడ్ వచ్చిపడింది. వ్యవసాయ దిగుబడులు, సంస్థాగత రుణాలు, ప్రభుత్వ ఆర్థిక సహాయం గ్రామీణాభివృద్ధికి 2020లో కేంద్ర వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి శాఖ రూ.90 వేల కోట్లు ఖర్చు పెట్టడం, గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 130 కోట్ల పని దినాలు కూడా సృష్టించింది. కాని కనీస మద్దతు ధర ఉత్పత్తి వ్యయంకంటే ఎక్కువగా నిర్ణయిస్తే సాగు వ్యవసాయం భారం అవుతుందని, ద్రవ్యోల్బణం పెరుగుతుందని, ధరలు విజృంభిస్తాయని ఆర్థికశాస్త్రవేత్తలు డా॥ అరవింద్ సుబ్రహ్మణ్యం, డా॥ అరవింద్ సనగ జియాలు 2014 నవంబరులో హెచ్చరించారు. ప్రపంచ వాణిజ్య సంస్థ షరతుల కారణంగా భారత ప్రభుత్వం పంటలకు ఎంఎస్‌పీని తక్కువగా నిర్ణయిస్తోందనే ఆరోపణ కూడా ఉంది. భారత వ్యవసాయ రంగ ఉత్పాదకతను పెంపొందింపచేసి, స్థిరాభివృద్ధితో, ఏటా మద్దతు ధరకు పంటల కొనుగోలు వ్యవహారం రైతులకు, ప్రభుత్వానికి మధ్య తీవ్ర నిరసనలకు దారితీస్తున్నందున కొత్త చట్టాల రూపకల్పనకు మోదీ ప్రభుత్వం, బలహీన విపణులను పటిష్టపరిచి, మార్కెట్‌లతో పనిలేకుండా రైతు ఎక్కడైనా స్వేచ్ఛగా అమ్ముకోవడానికి రైతాంగానికి కొత్త భరోసా కల్పించాలని నిర్ణయించింది.

**మార్కెట్ కమిటీల సంస్కరణ**

దేశంలో అన్ని రంగాలకు తమ వస్తూత్పత్తులను అమ్ముకొనే విషయంలో పూర్తి స్వేచ్ఛ ఉన్నప్పుడు రైతులకూ ఆ అవకాశం ఇవ్వాలని, వ్యవసాయాన్ని వాణిజ్యంపరంగా ఒప్పంద సేద్యం అమలు తెరపైకి తెచ్చింది. అధునాతన వ్యవసాయ పరిజ్ఞానాన్ని కంపెనీ రైతుకు అందించి, కోత అనంతరం దాని తరలింపు నకు రవాణా, శుద్ధి, నిల్వ, ఎగుమతి ఖర్చులన్నీ కంపెనీ భరించాలి. ప్రభుత్వ రాయితీలు పొందే విధంగా రైతులకు కంపెనీ సహాయపడాలి. పంట కోసిన తరువాత పాడైతే రైతుకు సంబంధం లేదు. కనీస పూచీకత్తు ధర కంటే మార్కెట్‌లో ఎక్కువ ఉంటే అదనంగా ధర పెంచి రైతుకు చెల్లించాలి. కొన్న వెంటనే సొమ్ము చెల్లించాలి.

2020 సెప్టెంబరులో లోక్‌సభ, రాజ్యసభలో ఆమోదం పొందిన బిల్లులు దళారుల నుంచి రైతులకు రక్షణ కవచంలా దోహదపడుతాయని కేంద్రం భావించింది. కాని 2020 సెప్టెంబరు నుంచి ఎఐకెఎస్‌సిసి ఒక ఏడాదిపైగా ప్రజ్వరిల్లిన నిరసనోద్యమాల కారణంగా 2021 నవంబరు 19న, సాగుచట్టాల రద్దు చరిత్రాత్మక పరిణామంగా రైతుల కోరికను ప్రభుత్వం మన్నించింది.

వ్యవసాయ ఉత్పత్తుల ధరలు, ఉత్పత్తి, వాణిజ్యాలకు, స్వేచ్ఛకు కీలక సంస్కరణలు, దళారుల వర్తక ముఠాల కబంధ హస్తాల నుంచి రైతులకు విముక్తికి ఉద్దేశించినవే. వ్యవసాయరంగం సరఫరా గొలుసు వ్యవస్థగా సరియైన మార్గాలతో పెట్టుబడుల పెంపునకు, పోటీతత్వం ఏర్పడి అస్థిరత పోగొట్టేందుకు అవకాశం ఉంది.

ప్రస్తుతం వ్యవసాయరంగం ఎదుర్కొంటున్న అనిశ్చితి తొలగి సంస్కరణల కారణంగా ఇ-వర్తకానికి సంబంధించి స్పష్టమైన విధి విధానాలకు ఆస్కారం ఉంది. ఇప్పుడు కొంత వరకు అంతరాష్ట్ర వ్యాపారం ఉన్నా, చాలా రాష్ట్రా లలో ఉత్పత్తులు మార్కెటు, మండీలలో మాత్రమే అమ్ముకోవాల్సి వస్తోంది. అంతరాష్ట్ర అడ్డంకులు తొలగిస్తే, కొనుగోలుదారులు నేరుగా రైతు వద్దకు వెళ్లి కొనుగోలు చేసే అవకాశం ఉంది. వ్యవసాయ సరఫరా గొలుసు వ్యవస్థలను పూర్తి స్థాయిలో ప్రక్షాళించటంతోపాటు, మరింత సమర్థవంతంగా పనిచేయటానికి, వినియోగదారులపై మరింత భారం పడకుండా చిన్న రైతులకు గిట్టుబాటు లభిస్తుంది. ఏది ఏమైనా సేద్య సంస్కరణలు, వ్యవసాయాన్ని కొత్త పుంతలు తొక్కించే విధానాలకు ఈ చట్టాల రద్దు స్వస్తి పలికించింది. 86శాతం ఉన్న సన్న చిన్నకారు రైతాంగానికి, బడుగు రైతులకు సంస్కరణలు రక్షా కవచాలుగా ఉంటాయని ఆశించారు. సంస్కరణలపై సరియైన అవగాహన, అధ్యయనం, శిక్షణ, సామర్థ్యం, ఆలోచనలు యువతకు కలిగించటంతో వైఫల్యం, చట్టాల రద్దుకు దారితీసిందనిపిస్తోంది.

2022-23 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని 2016లో ప్రభుత్వం ప్రకటించింది. అది ప్రస్తుత పరిస్థితులలో సాధ్యం కాదనిపిస్తోంది. భవిష్యత్తులో పంటలకు కనీస మద్దతు ధరలు ఉండవని రైతులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ప్రపంచంలో వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ సంబంధిత ఎఒఎ, ఎమ్ఎస్‌పి కొనుగోళ్లను, గ్రీన్‌బాక్స్ సబ్సిడీగా సవరించవలసి ఉంది. సాగు చట్టాల రద్దు సందర్భంలో ప్రధాని మోదీ, జాతికి క్షమాపణలు వ్యక్తం చేస్తూ, కొందరు రైతాంగ సోదరులను ఒప్పించలేకపోయానని అంటూ ఈ చట్టాలు దివ్వె నుంచి వెలువడే కాంతిలా స్వచ్ఛమైనదని పేర్కొన్నారు. గత ఏడాదిగా కొనసాగిన ఆందోళనలో 700మంది రైతుల బలిదానం మాత్రం విషాదకరం.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

ఎంత పాడుకున్నా అంతులేని కావ్యం.. ఎన్నిమార్లు విన్నా నవ్యాతి నవ్యం.. అదే శ్రీమద్రామాయణ గాథ. దాని నాయకుడు రామచంద్రుడు. ఆయన వేదవేద్యుడు, ఆదర్శమూర్తి. ధర్మగుణం, కృతజ్ఞతా భావం ఆభరణాలుగా కలిగిన ఆయనను వాల్మీకి మౌని 'ధర్మజ్ఞశ్చ, కృతజ్ఞశ్చ', 'రామో విగ్రహవాన్ ధర్మః' అని అభివర్ణించారు. 'ఆత్మానాం మానుషం మన్యే' అన్నట్లు రాముడు మానవ మాత్రుడిగానే వ్యవహరించారు. ప్రజలే ఆయనకు దైవత్వాన్ని ఆపాదించి అర్చించారు, యుగయుగాలుగా అర్చిస్తున్నారు.



# నవ్యాతి నవ్యం రామనామ ధ్యా(గా)నామృతం

ప్రాచీన వాఙ్మయం ప్రసాదించిన రాజ్యాంగం లాంటిది శ్రీమద్రామాయణం. వ్యక్తిగా, సమష్టి జీవనానికి, రాజనీతి, రాజ్యపాలనలో వ్యవహరించ వలసిన తీరు, మానవ సంబంధాల సంపుటి ఈ మహాకావ్యం. ఉన్నత ప్రమాణాలతో జీవించదగిన విధానాన్ని రాముడు సహా వివిధ పాత్రల ద్వారా ఆవిష్కరించింది. 'రామ+అయనం' అంటే 'రాముని మార్గం' అని అర్థం. అంటే, ఎదురైన సమస్యలను రాముడు ఎలా అధిగమించాడో తెలుసుకుని అనుసరించగలిగేదని పెద్దలు చెబుతారు. అంత విశిష్టమైన వాల్మీకి విరచిత శ్రీమద్రామాయణ కావ్యాన్ని మాతృకగా తీసుకొని ఎందరో కవులు వివిధ కోణాలలో ఆవిష్కరించారు. రామచరితంపై ఇన్ని గ్రంథాలు అవసరమా? అన్న సందేహాలకు 'మరల నిదేల రామాయణం బన్న ఈ ప్రపంచమెల్ల నెల్లవేళల తినుచున్న అన్నమే తినుచున్న దెపుడును, తనరుచి బ్రతుకులు తనవికాన, చేసిన సంసారమే చేయు చున్నది తనదైన అనూభూతి తనదికాన, తలచిన రామునే తలచెద నేనును నా భక్తి రచనలు నావిగాన' అని 'రామాయణ కల్పవృక్షం' కర్త కవి సమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ వ్యాఖ్యానించారు.

శ్రీరాముడు అఖండ భరతావనికి నిత్య ఆరాధ్యనీయుడు, ఆదర్శపురుషుడు. త్యాగ, ధర్మాలను బోధించి, ఆచరించి నిరూపించిన మానవోత్తముడు. హరిహర అద్వైత స్వరూపుడు రాముడు. అష్టాక్షరిలోని ప్రాణప్రదమైన 'రా', పంచాక్షరిలోని జీవ ప్రధానమైన 'మ'తో 'రామ' శబ్దం ఏర్పడి యుగయుగాలుగా, తరతరాలుగా అలరిస్తోంది. ***'వేదవేద్యే పరే పుంసి జాతే దశరథాత్మజే/వేదః ప్రాచేతసా దాసీత్ సాక్షాద్రామాయణాత్మనా'*** ('వేదాలలో తెలియదగిన పరమాత్మ దశరథ తనయుడిగా అవతరించగా, వేదం వాల్మీకి ద్వారా రామాయణంగా అవతరించింది.' అని) ఆర్య వాక్కు. రామభక్తి, రామభజన, రామస్మరణ ముక్తిప్రదాలన్నారు తులసీదాసు. రామావతారం మానవత్వానికి అత్యంత సన్నిహిత మైనదని, అందుకే ***'రాముని వలె ప్రవర్తించు... రావణుని వలె ప్రవర్తించకు'*** అని చెబుతారు. లోకం రాముడిని దేవుడిగా భావించినప్పటికీ ఆయన మానవతీతశక్తులను, మహిమలను, మాయలను ఎక్కడ ప్రదర్శించలేదు. ఉత్తమ మానవుడిగానే మనుగడ సాగించాడు. అందుకే 'పురుషోత్తముడి'గా వినుతికెక్కాడు. ఆయన పేరు స్మరించని ఆస్తికులు కాని, ఆయన గుడిలేని పల్లెగాని ఉండదు.

### ఆదర్శ రాజనీతిజ్ఞత

రామాయణం ఒక కాలానికే సంబంధించినది కాదు. అది సార్వకాలిక సత్యం. పాలకులు, పాలితులు అనుసరించవలసిన ఎన్నో అంశాలు ఇందులో ఉన్నాయి. ఇక్ష్వాక వంశీయులు,అందునా శ్రీరామచంద్రుడు వాటిని ఆచరించి ఆదర్శంగా నిలిచాడు. తల్లి అత్యాశవల్ల తనకు సంక్రమించిన రాజ్యాధికారాన్ని తిరిగి అప్పగించేందుకు అడవికి వచ్చిన తమ్ముడు భరతుడికి నచ్చజెప్పి పాలక, పాలితుల సంబంధాలను గుర్తు చేశాడు. 'సద్గతి పొందేందుకు తమ శక్తియుక్తులను ధర్మాచరణకు ఉపయోగించాలి. అలాంటి సద్గతి రాజులకు (ఏలికలకు) సుపరిపాలన వల్లే సాధ్యమవుతుంది. 'పాలకుడు ధర్మబద్ధుడైతే అనుభవంతో పనిలేదు' అంటూ పాలకులు పాటించవలసిన జాగ్రత్తలను సూచించాడు. పాలకుల శక్తి సామర్థ్యాలు, వారి నడవడిపైనే ప్రజాసంక్షేమం ఆధారపడి ఉంటుంది.



డా॥ ఆరవల్లి జగన్నాథస్వామి

సీనియర్ జర్నలిస్ట్


మీకు, మీ కుటుంబ సభ్యులకు
శ్రీరామనవమి
శుభాకాంక్షలు
భారతీయ జనతా పార్టీ
ఆవిర్భావ దినోత్సవ
(ఏప్రిల్ 06)
శుభాకాంక్షలు
తోగంటి శ్రీనివాస చౌదరి
భాజాపా నాయకులు, ఒంగోలు పార్లమెంట్
నియోజక వర్గం ఆంధ్రప్రదేశ్

ఏలిక విజ్ఞానవంతుడైతే చాలదని, ధర్మపరుడు కూడా కావాలని రామాయణం చెబుతోంది.

పాలనలో పారదర్శకతకు ప్రాధాన్యమిచ్చిన రాముడు, ‘ధర్మ, ప్రజాభిమతానికి విరుద్ధమైన అంశాల జోలికి పోలేదు. పాలనారథం సాగడంలో మంత్రులు, అధికారులకు స్వేచ్ఛనిచ్చాడు. జనాభిప్రాయ, జనవాక్య సమీకరణే కాదు వాటిని గౌరవించే సత్ సంప్రదాయాన్ని పాదుకొల్పాడు. కీలక అంశాలలో నిర్ణయాలు తీసుకునే ముందు ప్రజాబాహుళ్యంతో సంప్రదించేవాడట. తన అభిప్రాయాల పట్ల అభ్యంతరాలు ఉంటే నిర్భయంగా వెల్లడించాలని కోరేవాడని రామాయణం చెబుతోంది. చిన్నపాటి పొరపాటుకైనా విమర్శకు అవకాశం ఉండేది. రాచరికంలోనే ఆ వెసులుబాటు ఉన్నప్పుడు ప్రజాస్వామ్యంలో ఆ హక్కు ఎంత పరిఢవిల్లాలో ఆలోచించాలి.

పరపురుషుడి చెరలో ఉన్న సతిని తిరిగి ఏలుకున్నాడన్న పామరుడి మాటలను పెడచెవిన పెట్టలేదు. సతీ పరిత్యాగానికి సిద్ధపడి కానలకు పంపాడు. వ్యక్తిగత జీవితంలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా కర్తవ్య విముఖుడు కాలేదు. ‘జ్ఞానమార్గంలో ఎదురయ్యే విఘ్నాలను అధిగమించగలగాలి. ఎవరి నుంచి ఏమీ ఆశించవద్దు. ఎవరికీ భయపడవద్దు. ఎవరితోనూ అనవసర శత్రుత్వం వద్దు. మౌనాన్ని పాటిస్తే కలహాలకు ఆస్కారమే ఉండదు. అలాంటి వారికి అంతటా సుఖమే..’ అని రామహితోక్తులని తులసీదాసు (రామ్‌చరిత్ మానస్) వర్ణించారు. రాముడు, సర్వధర్మ రక్షితుడు. ప్రజాసంక్షేమం, వారి అభీష్టం కోసం నిరంతరం తపించాడు. వేల సంవత్సరాలు రాజ్యాన్ని ఏలిన రాముడి ధార్మిక నిష్ఠ విశ్వపాలకులకు ఆదర్శనీయం.

**‘మర్యాద’రాముడు**

కొందరిలో దయాగుణం, మరికొందరిలో వీరత్వం, ఇంకొందరిలో జ్ఞానం.. ఇలా ఒక్కొక్కరిలో ఒక్కొక్క గుణం ఉండవచ్చు. కానీ సత్యం, ధర్మం, దయ, క్షమ, ఓరిమి, వినయం, ఔదార్యం, అభిమానం ఎన్నో సుగుణాల రాశి రామభద్రుడు. అందుకే ఆయన ‘సుగుణాభిరాముడు’గా వినుతికెక్కాడు.

**కృతజ్ఞతాభి రాముడు**

ఇతరుల నుంచి వంద అపకారాలు ఎదురైనా పట్టించుకోని శ్రీరాముడు, ఎవరి వల్ల ఏ చిన్న ఉపకారం పొందినా ఎంతో సంతుష్టి చెంది, కృతజ్ఞత చాటేవాడట. సీతాపహరణంతో దారీతెన్నూ తెలియక ఆరాటపడుతున్న సోదర లక్ష్మణ సమేత రాముడికి శబరి ఆతిథ్యం ఇచ్చి, హనుమ సుగ్రీవుల గురించి చెబుతుంది. ఆ మాట సాయానికే ఆర్ద్రుడైన ఆయన, ‘దిక్కుతోచక పరితపిస్తున్న మాకు దిశానిర్దేశం చేసిన నీవు చల్లని నదీ మతల్లివై మానవళిని తరింపచేస్తావు’ అని వరమిచ్చాడు. అది ఆయనకు గల కృతజ్ఞతా భావానికి నిదర్శనం. సీతాపహరణ సమయంలో రావణుడిని ఎదిరించి నేలకూలిన జటాయువును చూసి దుఃఖంతో చలించిపోయాడు. ‘సీతాపహరణం కంటే జటాయువు నా కోసం మరణించడమే ఎంతో బాధ కలిగిస్తోంది లక్ష్మణా!’ అని విలపించి, ఆ పక్షి పట్ల కృతజ్ఞతా భావంతో అంతిమ సంస్కారం నిర్వహించాడు.

సీతామాత క్షేమ సమాచారాన్ని తెలిపిన హనుమతో ‘నీవు నాకు గొప్ప మేలు చేశావు. నీవు చేసిన సహాయానికి నేను ఏ విధంగా ప్రత్యుపకారం చేయగలను? అయినా నా సర్వస్వం అనదగిన గాఢాలింగనాన్ని అందిస్తున్నాను, స్వీకరించు’ (‘ఏష సర్వస్వభూతో మే పరిష్వంగో హనూమతః) అంటూ హనుమను ఆలింగనం చేసుకున్నాడు. తన ప్రాణం కంటే సీతే ముఖ్యం అనుకునే సీతావల్లభుడు, ఈ

## అదిగో భద్రాద్రి...


పదకవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్యులు తిరుమలగిరిని దర్శించిన వెంటనే ‘అదివో అల్లదివో శ్రీహరివాసము’ అని కీర్తించినట్లే, భద్రాద్రిని సమీపించిన కంచర్ల గోపన్న ‘అదిగో భద్రాద్రి గౌతమి ఇదిగో చూడండి’ అని భక్త్యావేశంతో ఆ ప్రాంత రమణీయతను, దేవదేవుడిని విశిష్టతను స్తుతించారు. దక్షిణ అయోధ్యగా మన్ననలు అందుకుంటున్న భద్రాచలంలో శ్రీరామనవమి నాటి సీతారాముల పరిణయం జగత్కల్యాణంగా భాసిల్లుతోంది. మేరు పర్వత రాజు దంపతుల పుత్రుడు భద్రుడి తపస్సుకు మెచ్చి కొలువుదీరిన రాముడికి దేవర్షి నారదుడు తొలి ఆరాధన చేసినట్లు పురాణాలు పేర్కొంటున్నాయి.

16వ శతాబ్దంలో పోకల దమ్మక్క సీతారాముల విగ్రహాలకు తాటాకు పందిరి వేసి, తాటి పండు నైవేద్యంగా అందించింది. ఆమె ఇచ్చిన సమాచారంపై అప్పటి ఆ ప్రాంత (హసనాబాద్–పాల్వంచ) తహసీల్దార్ కంచర్ల గోపన్న ఆలయాన్ని



## ఒంటిమిట్ట రామన్న బ్రహ్మోత్సవాలు

ఉభయ తెలుగు రాష్ట్రాలలో ప్రసిద్ధ రామాలయాలు ఉన్నా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భద్రాద్రి రాముడి కల్యాణమే ప్రామాణికంగా నిలిచింది. రాష్ట్ర విభజన తర్వాత (2014) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కడప జిల్లాలోని ఒంటిమిట్ట శ్రీకోదండ రామాలయంలో కల్యాణోత్సవాలను అధికారికంగా (2015) నిర్వహించింది. ఆ



తరువాత ఆ బాధ్యతను తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వమూ స్వామి వారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పిస్తుంది. రాష్ట్రరాష్ట్రేతర ప్రాంతాల భక్తులు గోటితో ఒలిచిన అక్షతలు తెచ్చి సమర్పిస్తారు. తిరుమలేశుని తరహాలో ఒంటిమిట్ట రామయ్యకు బ్రహ్మోత్సవాల సందర్భంగా వివిధ వాహన సేవలు నిర్వహిస్తారు. కల్యాణోత్సవం మరునాడు (పౌర్ణమి) రామయ్య తిరువీధులలో తేరుపై దర్శనమిస్తాడు. పుష్పయాగంతో ఈ ఉత్సవాలు పరిసమాప్త మవుతాయి.

ఈ ఏడాది బ్రహ్మోత్సవాలు చైత్రశుద్ధ నవమి (10.4.2022) నాడు ప్రారంభమవుతాయి. చతుర్దశి నాడు స్వామి వారికి కల్యాణోత్సవం నిర్వహిస్తారు. త్రేతాయుగంలో అమ్మవారి (సీతమ్మ) జన్మనక్షత్రాన్ని (ఉత్తర ఫల్గుని) బట్టి జరిగిన సీతారాముల కల్యాణం సంప్రదాయాన్నే ఇక్కడ పాటిస్తున్నారు. విజయనగర సామ్రాజ్య స్థాపకులలో ఒకరు విద్యారణ్య మహర్షి ఇలా బ్రహ్మోత్సవాలను ఏర్పాటు చేశారు. జాంబవంతుడు తపస్సు చేసిన తిప్పకు ఎదురుగా ఉన్న ‘మిట్ట’పై నుంచి శ్రీరాముడు దర్శనమిచ్చాడని, అదే నేటి కోదండ రామాలయమని, రామచంద్రుడు వనవాస సమయంలో కొంతకాలం ఈ ప్రాంతంలో నివసించారని స్థలపురాణం. 14వ శతాబ్దంలో బుక్కరాయల సోదరుడు కంపరాయలు ఈ ఆలయ

నిర్మించి రామదాసుగా కీర్తికెక్కారు. పితృ వాత్సల్యంతో ఆయన చేయించిన మంగళ పతకాన్ని కలిపి అమ్మవారికి ధరింపచేయడం ఈ క్షేత్ర ప్రత్యేకత.

చైత్రశుద్ధ నవమి నాడు కల్యాణోత్సవం, మరునాడు పట్టాభిషేకోత్సం నిర్వహిస్తారు. కల్యాణోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం భద్రాద్రి రామయ్యకు పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పిస్తుంది. ఏటా జరిగే పట్టాభిషేకోత్సవం కాక పన్నెండేళ్లకు ఒకసారి 'పుష్కర పట్టాభిషేకం' నిర్వహిస్తారు. ఈ ప్రకారం వచ్చే ఏడాది (2023) ఈ ఉత్సవం జరగవలసి ఉంది. అలాగే అరవై ఏళ్లకు ఒకసారి నిర్వహించే మహా సామ్రాజ్య పట్టాభిషేకోత్సవం 2047లో జరగవలసి ఉంది (అంతకుముందు, 1987లో నిర్వహించారు).

సందర్భంలో 'సీత కంటే ఆమె జాడ గురించి ప్రయత్నించిన సుగ్రీవుడే ముఖ్యం' అంటాడు. స్నేహధర్మానికి, కృతజ్ఞతకు ఆయన ఇచ్చిన విలువ అది.

**రామరాజ్యం అంటే!**

శ్రీరాముని దర్శింపని వాడును, ఆయన దృష్టికి రానివాడును తనను తాను దురదృష్టవంతుడిగా భావించుకుంటూ, నిందించుకుంటాడు. ***(యశ్చ రామం న పశ్యేత్తు యం చ రామో న పశ్యతి। నిందితస్స జనో లోకే స్వాత్మాప్యేనం విగర్హతే॥)*** శ్రీరాముని ప్రజాభిమానం, ఆయన పట్ల ప్రజానీకానికి గల ఆదరాభిమానాలకు ఇదొక చక్కటి నిదర్శనంగా చెబుతారు. సత్యవాక్పరిపాలన, ధర్మనిష్ఠ, ప్రేమ, సత్యం, స్వచ్ఛత, సుపరిపాలన, పితృభక్తి, ఏకపత్నీ వ్రతానికి పరాకాష్ఠ. మాట ఇచ్చి మడమ తిప్పక పోవడం ఆయన నైజం. రామరాజ్యం గురించి వాల్మీకి మహర్షి వర్ణించిన ప్రకారం.. అతివృష్టి, అనావృష్టి లాంటి ప్రకృతి వైపరీత్యాల భయం లేదు. ప్రతి ఒక్కరికి గౌరవనీయ బ్రతుకుతెరువు ఉన్నందున అక్రమ మార్గంలో ఆర్జనకు తావుండేది కాదు. రాజు ప్రజారోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచడం వలన నిత్యారోగ్యం వర్ధిల్లేది. పెద్దలు సజీవులుగా ఉండగా పిన్నలు కాలం చేసేవారు కాదు. శోక రహితులై, ఆరోగ్య భోగ భాగ్యాలతో జీవించేవారు. సదాచారం వల్లనే ఆయువు, సంపద లభిస్తాయి. సదాచారులు, ఈర్ష్యాక్రోధ రహితులు, నిష్కపటులు, జీవకారుణ్యం కలవారు, గురుబోధనలను అనుసరించేవారికి అకాల మరణం సంభవించదని వ్యాసభగవానుడు భీష్ముడి నోట ధర్మజునికి చెప్పించిన మాటలు 'రామ రాజ్యం'లో కీలకాంశాలుగా పేర్కొంటారు.



పదకొండు వేల సంవత్సరాల పాలన తరువాత అవతార పరిసమాప్తి సమయాన్ని గ్రహించిన రాముడు.. తనయులు లవకుశులకు పట్టం కట్టే విషయంలో తండ్రి దశరథుడి మార్గాన్నే అవలంబించాడు. సభను సమావేశపరచి, 'నన్ను అనుమతిస్తే లవకుశులకు రాజ్యం అప్పగించి దేహత్యాగం చేస్తాను' అని పౌరులను అర్థించాడు. వాస్తవానికి 'వారసత్వ' సంప్రదాయంలో అలాంటి లాంఛన ప్రక్రియలు అవసరంలేదు. కానీ ధర్మమూర్తి నడవడి అది. నేటి రాజకీయ, పాలనా వ్యవస్థలను చూస్తున్న వారికి అవన్నీ కథలుగానూ, వింతగానూ అనిపించవచ్చు. ఎందరో రాజులు ఎన్నో రాజ్యాలు ఏలినప్పటికీ లోకంలో 'రామరాజ్యం' నానుడే యుగయుగాలుగా స్థిరపడిపోయింది. ఏ యుగానికైనా, ఏ జగానికైనా అదే ఆదర్శంగా నిలిచింది. సుపరిపాలనకు 'రామరాజ్యా'న్ని ప్రతీకగా చెబుతారు.

**అంతటా శ్రీరాముడే..**

శ్రీరాముడు ఉత్తరాదిన జన్మించాడు కనుక ఔత్తరాహులు శ్రీరామనవమి నాడు ఆయన జన్మదిన వేడుకలను జరుపుకుంటారు. కల్యాణానంతరం దక్షిణాపథానికి వచ్చాడు కనుక ఈ ప్రాంతీయులు శ్రీరామజనన వేడుకలతో పాటు సీతారామ కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తారు. శ్రీరాముడు మిట్ట మధ్యాహ్నం (12 గంటలకు) అవతరించినట్లు భావించి మహారాష్ట్రులు ఆయన విగ్రహాన్ని ఊయలలో ఉంచి జోలపాడతారు. శొంఠిపొడి, పంచదార మిశ్రమాన్ని ప్రసాదంగా వితరణ చేస్తారు. 'శ్రీఖండపూరి' అనే వంటకాన్ని ఆయనకు నైవేద్యంగా సమర్పిస్తారు. ఉత్తర భారతంలోని వివిధ ప్రాంతాలలో శ్రీరామ నవమి నుంచి వసంత నవరాత్రి వరకు ఉత్సవాలు నిర్వహిస్తూ, 'రామాయణ కథాగానం' చేస్తారు.

తెలుగు రాష్ట్రాలలో శ్రీరామనవమి వేడుకల తీరును ప్రత్యేకించి ప్రస్తావించనవసరం లేదు. తెలుగు ప్రజా సీతారాములను ఎంతగా సొంతం చేసుకుందో చెప్పడానికి ఎన్నో కథలు ప్రచారంలో ఉన్నాయి. వనవాసం సందర్భంగా ఆ దంపతులు ఒక ప్రాంతానికి చేరినప్పుడు ఈ ఊరిపేరు ఏమిటి? అన్న సీతమ్మ ప్రశ్నకు 'సఖీ నేటిపల్లె' (అంటే, ఈ రోజు ఇక్కడే బస) అన్నాడట రాముడు. అదే తూర్పుగోదావరి జిల్లాలోని 'సఖినేటిపల్లి' అంటూ మురిపెంగా చెప్పుకుంటారు. రావణుడిని ఎదిరించి నేలకూలిన జటాయువును చేరిన రాముడు 'లే పక్షి!' అని పిలిచాడట. అదే అనంతపురం జిల్లాలోని 'లేపాక్షి' అని గాథ ప్రచారంలో ఉంది. ఇక భద్రాచలంలోని పర్ణశాల ప్రాంతంలో సీతమ్మకు సంబంధించిన ఆనవాళ్ల గురించి చెప్పుకోవడం తెలిసిందే.

**నమోస్తు రామాయ సలక్ష్మణాయ।**
**దేవ్యైచ తస్మై జనకాత్మజాయైః ॥** ★

నిర్మాణానికి పూనుకొని ఒంటడు, మిట్టడు అనే బోయనాయకులకు ఆ బాధ్యతలు అప్పగించారని చరిత్ర చెబుతోంది. రామ జయంతితో పాటు పోతన జయంతి నిర్వహించడం ఇక్కడ మరో ప్రత్యేకత.

**'యదుపురి'రామన్నకు రాత్రి కల్యాణం**

గొల్లపల్లి (కృష్ణా జిల్లా)గా పిలిచే నాటి 'యదుపురి' లోని శ్రీరఘునాథ స్వామి కల్యాణం చైత్ర శుద్ధ ద్వాదశి నాడు, అదీ రాత్రి వేళ జరగడం విశేషం. 'చారిత్రక ఆధారాలను బట్టి నూజివీడు సంస్థానం ఆవిర్భావానికి పూర్వం గొల్లపల్లి ఆ జమీందారులకు పాలనా కేంద్రంగా ఉండేది. నేటి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని బూర్గంపహాడ్, పాల్వంచ తదితర పరగణాలు వారి ఏలుబడిలో ఉండేవి. పరగణాల పంపకంలో భద్రాచలం దయాదుల పరంకాగా అక్కడ స్వామివారి కల్యాణం నవమి రోజు జరిపితే.. గొల్లపల్లి స్వామి కల్యాణాన్ని ఆ తర్వాతి మూడవ నాడు (ద్వాదశి) నిర్వహించడం ప్రారంభించారు. తానీషా తదితర గోల్కొండ ప్రభువులు భద్రాద్రికి పంపే ముత్యాల తలంబ్రాలలో కొన్నిటిని తెచ్చి ఇక్కడి కల్యాణోత్సవంలో స్వామికి సమర్పించే వారు' అని ఆలయ వంశపారంపర్య స్థానాచార్యులు డాక్టర్ ఎస్.టి.పి. శ్రీవేంకటేశ్వర్లు వివరించారు. బ్రహ్మాండ పురాణంలో యదుపుర క్షేత్ర మహత్యం ప్రస్తావన ఉంది. కలియుగంలో యదువు అనే యాదవ ప్రముఖుడి పేరుతో స్వామి వెలసినందున యదుపురిగా ప్రసిద్ధమైంది. విష్ణాలయాల ధ్వజస్తంభంపై చక్రం ఉండడం సాధారణం కాగా, గొల్లపల్లిలో గరుడపీఠం దర్శనమిస్తుంది. గర్భాలయంలో స్వామి వారూ 'గరుడపీఠం'పైనే కొలువుదీరారు. ★



# తాంబూలం

బీటెల్, బీడా, జర్దా

తమిళ, మళయాళ భాషల్లో తమలపాకుల్ని 'వెట్టైలె' అంటారు. దీన్ని అనుసరించే బీటెల్ (betel) పదాన్ని పోర్చుగీసులు సృష్టించారు. తెలుగులో విడియము, వీడియము, విడెము, విడ్యము, వీడెము, వీడ్యము అంటారు. తమలపాకుకి సున్నం రాసి, వక్క, పచ్చకర్పూరం, ఇతర సుగంధ ద్రవ్యాలు వేసి చుట్టినది కప్పురవిడెము. ఇది తెలుగువారికి గౌరవప్రదమైంది కూడా!

ఈ విడెములో సహజమైన, ఆరోగ్యదాయకమైన పరిమళాలు కలిపి సేవించటమే మన సంస్కృతి. దానిలో పొగాకు లాంటి మాదక ద్రవ్యాలు చేర్చటం ఒక వికారం. పాశ్చాత్య సంపర్కం వలన కలిగిన ఒక దురాచారం.

"పాన్ కా ఏక్ బీడా ఖిలా దో ఫిర్" అనే హిందీ సినిమాపాట బీడాని కీర్తిస్తుంది. "ఇస్‌మే థోడా సా జర్దా మిలా" అందులో కొద్దిగా జర్దా కూడా కలపాలంటుంది ఈ పాట. జర్దా (jarda) అంటే, A form of tobacco abuse in rural north India, in which the tobacco is mixed with lime and kept between the lip and gum. It is more damaging than chewing tobacco, and causes serious gingival ulceration గ్రామీణ ఉత్తర భారతదేశంలో పొగాకుని సున్నంతో కలిపి అరచేతుల్లో నలిపి కింది పెదవి వెనకాల పెట్టుకుని రసాన్ని మింగుతూ ఉంటారు. దీనివలన నోటిపుండ్లు, భయంకరమైన కేన్సర్ వ్యాధులు సంక్రమిస్తాయి" అని Segen Medical Dictionary పేర్కొంది. సినిమాలు వీటిని హీరోచితంగా చిత్రిస్తాయి. జర్దాలకన్నా వాటిని కీర్తించే సినిమాలు, వాటిని ప్రచారం చేసే నటులే ఎక్కువ ప్రమాదకరం నిజానికి! జర్దా, గుట్కాలు వినటానికి, తినటానికీ దర్జాగా ఉంటాయి కానీ తింటే, మగతనం గుకాయ స్వాహా అవుతుంది.

ఇంటిపేర్లలో తాంబూలం

తెలుగువారి ఇంటిపేర్లలో తాంబూలానికి సంబంధించినవి చాలా ఉన్నాయి. మచ్చుకు కొన్ని చూద్దాం:

తంబలం: తంబలం అంటే నమిలిన తాంబూలం అని! తమ్మట్లు కూడా ఇలాంటివే! తమ్మారెడ్డి, తమ్మిన, తమ్మినీడు, తమ్మినేని, తమ్మిరాజు, తమ్మిసెట్టి ఇళ్లపేర్లు వివిధ సామాజిక వర్గాలలో కనిపిస్తాయి. బహుశా తమలపాకుల ఉత్పాదకు లనేది దీని భావం కావచ్చు.

పడిగెలు: తమ్మపడిగ లేదా పడికము అంటే ఉమ్మిపాత్ర a spittoon. "పడిగంబు పెట్టించి పాదముల్ గడిగి", "త్రివిధోదకము లొక్కొక్క పడిగంబులో గూర్చి", "సున్నపుకాయ మెచ్చుల తమ్మపడిగ" లాంటి కవిప్రయోగా లున్నాయి. నిజామాబాద్ జిల్లాలో పడిగెల అనే గ్రామం కూడా ఉంది. పడిగెల అనే ఇంటిపేరు ఈ పాత్రల తయారీ వ్యాపారాలకు సంబంధించినదిగా ఏర్పడి ఉండవచ్చు.

విడెము, వీడెము, విడియ, విడియాల, విడ్యము: విడెము అంటే తాంబూలము. విడెం, విడియాల ఇంటిపేర్లు కూడా ఉన్నాయి. "పడిగంబు కిందట బసవండు మున్న మడచిన విడియముల్ గాంచి యెక్కడి విడియ లిందెవ్వరు వచ్చిరిక్కడి కని దన యింతిని నడుగ" లాంటి కవి ప్రయోగాలున్నాయి. ఇవికూడా తమలపాకుల ఉత్పాదకులకు సంబంధించిన ఇంటిపేర్లే!

తమలపాకుల: 'తమలపాకుల' ఇంటిపేరు విరివిగా కనిపిస్తోంది. తమలపాకుల ఉత్పత్తి, వ్యాపారాలకు సంబంధించిన వారనేది దీని భావం కావచ్చు.

తెల్లాకుల, నల్లాకుల: కులవృత్తిని వదిలి ప్రభుత్వోద్యోగాలలో చేరిన కొందరి కి తెల్లాకుల ఇంటిపేరు ఉ దని rev. c. jain ని ఉటంకిస్తూ ఆచార్య తేళ్ల సత్యవతి వ్రాశారు. అలాగే నల్లాకుల ఇంటి పేరుగల వారున్నారు. నల్లాకులవారి పాలెం అనే ఊరుకూడా ఉంది. తెల్లాకులకు శ్రీనాథ, రాయల యుగాలలో ప్రసిద్ధి ఉండగా, తరువాతి కాలాలలో నల్లాకులకు పేరొచ్చింది.

వక్కల: ఉత్పత్తి దారులు లేక వ్యాపారులకు సంబంధించిన ఇంటిపేర్లలో ఇది ఒకటి. వక్కలబేరం వలనే ఈ పేరు వచ్చి ఉండవచ్చని, రాయలసీమలో ముస్లింలకూ ఈ ఇంటిపేరు ఉందని ఆచార్య తేళ్ల సత్యవతి అన్నారు. వివిధ కులాలవారిలో వక్కలంక, వక్కలగడ్డ ఇంటిపేర్లు ఊళ్ళపేర్లు కూడా కనిపిస్తాయి. సంస్కృతంలో 'వీల్క' అంటే, ఉడికించిన పోకచెక్క అని! తెలుగులో 'వక్క', సంస్కృత 'వీల్క'లకు సామీప్యత మాత్రమే ఉంది."

తాంబూల మడతల్లో రహస్య సంకేతాలు

ఆకుల్ని వేలికి చుట్టి, ప్రియుల నోటికందిస్తే వాటిని చిలకలంటారు. ఆకుల్ని రకరకాలుగా మడిచి ఇచ్చిన తాంబూలం కట్టినవారి ప్రేమకు చిహ్నంగా భావిస్తారు. ఈ మడత వేయటంలోనే ఉంది మడతపేచీ అంతా! తాంబూల మడతలకూ ఒక శాస్త్రం ఉంది. ఒక్కో రకమైన మడతకు ఈ శాస్త్రంలో ఒక్కో పేరుంది. ఒక్కో మడత వెనుక ఒక్కో సంకేతం ఒక్కో సందేశం ఉన్నాయి. "నాగర సర్వస్వం" అనే గ్రంథంలోంచి డా. పాటిల్ నారాయణరెడ్డిగారి సేకరణ ఇది. తాంబూలాన్ని ఇలా రహస్య సంకేతాలకు వాడుకునేవారు పూర్వం.

– కౌశలము: ఇది 'ఐ లౌ యు' అని సంకేతం ఇచ్చేందుకు చుట్టే పద్ధతి.

– అంకుశం: అంకుశం ఆకారంలో చుడితే ప్రేమపూర్వక ఆహ్వానం!

– త్రికోణి: మూడుకోణాల్లో, సమోసా లాగా చుడితే విరహపడుతున్నానని, త్వరగా రమ్మని





కళారత్న డా॥ జి.వి. పూర్ణచందు
9440172642

తాంబూలం నమలగానే మొదట వచ్చే రసాన్ని విషంగా భావించి ఉమ్మేయాలి. తరువాత మళ్ళీ నోట్లో ఊరిన రసం కూడా అపకారం చేసేదే! అది కూడా ఉమ్మేయాలి. తరువాత ఊరే రసాలు అమృతంతో సమానం. చక్కగా జీర్ణం అవుతాయి. ఉమ్మకుండా మింగటమే మంచి దంటాడు భోజరాజు చారుచర్య గ్రంథంలో.

సంకేతం.

– పర్యంకం: పర్యంకం అంటే మంచం. మంచం ఆకారంలో అంటే దీర్ఘచతురస్రాకారంలో చుడితే సంభోగాభిలాష వ్యక్తం చేయటం అని!

– చతురస్రం: నాలుగు పలకలుగా చుడితే సమయం అనుకూలంగా లేదని సంకేతం. లేదా అంగీకరించటం లేదని అర్థం.

– వక్కలు లేని తాంబూలం: తిరస్కారాన్ని సూచిస్తుంది. మరిచిపోయాను అనటానికి అవకాశం లేదు. తిరస్కారం తిరస్కారమే!.

– ఆకులు బోర్లించి నల్లదారం చుడితే అది విడిపోవటానికి సంకేతం.

– బోర్లించకుండా వెనుకభాగాలు కలిపి చుట్టి ఎర్రదారంతో చుడితే అది సంయోగానికి గుర్తు.

– ఆకుల మధ్య ఈనె తీసి చుట్టి ఎర్రదారం కడితే వెంటనే రాకపోతే ప్రాణాలు నిలవవేమో అనటానికి సంకేతం.

కప్పురవిడెము అంటే?

ఒక వక్కచెక్క, మూడు ఆకులు, అనుముగింజంత సున్నం, అందులో సగం పచ్చకర్పూరం, మూడు తక్కోలాలు (cubeb pepper–కర్పూరబెండ), రెండు లవంగ మొగ్గలు, ఒక యాలుక్కాయ, శనగగింజంత జాజికాయ, జాపత్రి, కొద్దిగా పచ్చకర్పూరం కలిపి చుట్టినదే కప్పుర విడెము. ఇది సర్వరోగహరం. ప్రొద్దునపూట వక్కలు, మధ్యాహ్నం సున్నం, రాత్రికి ఆకులు అధికంగా ఉండేలా తాంబూలం వేసుకోవటం ఒక ఆచారం.

"తొడిమెయును దుదయును బుచ్చి నడిమి యీనె
లేత తడియొ త్తి మడఉచిన యాకు లెస్స
ప్రథమరసమును రెండవరసము నుమిసి
యంతమీఉదట రస మాను టమృత నేవ"

తాంబూలం నమలగానే మొదట వచ్చే రసాన్ని విషంగా భావించి ఉమ్మేయాలి. తరువాత మళ్ళీ నోట్లో ఊరిన రసం కూడా అపకారం చేసేదే! అది కూడా ఉమ్మేయాలి. తరువాత ఊరే రసాలు అమృతంతో సమానం. చక్కగా జీర్ణం అవుతాయి. ఉమ్మకుండా మింగటమే మంచి దంటాడు భోజరాజు చారుచర్య గ్రంథంలో.

భోంచేశాక అరగంటకు పైన నడిచి, అప్పుడు తాంబూలం వేసుకోవాలి! మూడు నెలలు పాతబడిన పోకలు, 15 రోజులు నీడన నిలవచేసిన తములపాకులు, తడిపి మూడురోజులు నిలవుంచిన సున్నము మంచివన్నాడు.


అప్పుడే కోసిన పసరాకు నోటివ్యాధులు తెస్తుంది. అరుచి, మలబద్ధత కలిగిస్తుంది. నల్లతమలపాకు వగరుగా, కొద్ది కారంగా ఉండి వేడిచేస్తుంది. కారాకిళ్లీలకు వాడతారు. ఇది ఆరోగ్యానికి మంచిది కాదు. నోరు ఎండిపోయి నట్టవుతుంది. గొంతులో మంట పుడుతుంది.

"వంగదేశోద్భవం పర్ణం పరం కటురసం పరం/ పాచనం పిత్తజనక ముష్ణం కఫహరం స్మృతం" బెంగాల్ తమలపాకు పెద్దదిగా కొంచెం కారంగా ఉంటుంది. జీర్ణశక్తిని పెంచుతుంది. పచనంచేసే స్రావాలు కడుపులో ఊరేలా చేసే శక్తి వీటికుంది. వేడి చేస్తుంది. కఫదోషాన్ని పోగొడ్తుంది" అని భావప్రకాశ వైద్యగ్రంథం చెప్తోంది. బెంగాల్ తమలపాకులు పెద్దవిగా ఉంటాయి. ఎక్కువ రుచికరం. గుణవత్తరం.

(సశేషం)

anvi's Homeopathy
Super Speciality Clinics & Stores
(An ISO 9001-2008 Clinics)
రోడ్ నెం. 2, శ్రీరామ కాలనీ, సాయి అనిత మల్టీ స్పెషాలిటి హాస్పిటల్ దగ్గర, ఉప్పల్ డిపో.
ADVANCED SUPER SPECIALITY TREATMENT FOR ALL ACUTE & CHRONIC DISEASES
SPECIALITIES :
అలర్జీ • అస్తమా • సైనసైటిస్ • ఎక్జిమా
ల్యుకోడెర్మ • సోరియాసిస్ • జుట్టు రాలుట
డాన్‌డ్రఫ్ • డయాబెటిస్ • థైరాయిడ్
హార్మోన్ ప్రాబ్లమ్స్ • ఇన్‌ఫర్టిలిటి
కీళ్ల సంబంధ వ్యాధులు • టాన్సిల్స్
సుఖవ్యాధులు • స్త్రీ సంబంధ వ్యాధులు
కిడ్నీ, గాల్‌బ్లాడర్స్ రాళ్ళు సంబంధ వ్యాధులు
ఒబేసిటి, మానసిక సంబంధ వ్యాధులు
Contact : Ph.: 040-29990166
Cell : 6305025071, 9704733344
All Genuine Medicines Available

'రామాయణ పరివారము'లో పాత్రల పరిచయం ఒక పద్ధతిలో సాగుతుంది. పేరు, పరిచయం, ఇతరత్రా విశేషాలు, కావ్యంలో ఆ పాత్ర స్థానం, స్వభావం, ఆలోచన, చివరిగా ఆ పాత్ర నేర్పేదేమిటి; చెప్పే తాత్త్వికత ఏమిటి అన్న అంశాలను చర్చించారు రచయిత. ఈ రీతిలోనే వాల్మీకి మహర్షి పాత్ర మొదట పరిచయమవుతుంది. ఆ కావ్యం ప్రకారం వాల్మీకి, రాముడు సమకాలీనులు. మనిషిలో పరివర్తన వస్తే మహర్షి అవుతాడని చెప్పడానికి వాల్మీకి పాత్ర గొప్ప నిదర్శనమంటారు రచయిత.





# రామాయణ పరివారంతో

మరలనిదేల రామాయణంబు... ఈ ప్రశ్న ఇంకెందరు రచయితలు, కవులకు ఎదురవుతుందో! భారతీయ జీవన విలువలను, సాంస్కృతిక వైవిధ్యాన్ని చాటేదే రామాయణ మహాకావ్యం. ఇతివృత్తం కావ్యాన్ని అజరామరం చేస్తుంది. అలాంటి కావ్యానికి ఆత్మ అందులోని పాత్ర చిత్రణ. మహా కావ్యంగా, మహోన్నత పాత్రలకు ఆలవాలంగా రామాయణానికి ఉన్న విలువ అంచనాకు అందనిది. దీనికి తాజా నిదర్శనం 'రామాయణ పరివారము'. ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశం ఈ పుస్తకం రాశారు. రామాయణ కావ్యంలో అసంఖ్యాకంగా ఉండే పాత్రల నుంచి యాభయ్ పాత్రలను ఎంచుకుని వాటి వైశిష్ట్యాన్ని ఆవిష్కరించే యత్నం చేశారు రచయిత. గతంలోను ఇలాంటి ప్రయత్నం జరిగింది. ఇరావతి కర్వే మహా భారత పాత్రలను విశ్లేషిస్తూ 'యుగాంత్' పుస్తకం రాశారు. రామాయణ భారతాలు భారత నాగరికత ప్రస్థానాన్ని ఆవిష్కరిస్తాయి. ఆ కావ్యాల లోని పాత్రలకు ఆ లోతు, ఆ విస్తృతి అందుకే. ఏది మానవ కల్యాణం, ఏదీ కాదు అన్న ప్రశ్నలకు సమాధానం ఆ కావ్యాలు. వాటి పాత్రల నైశిత్యం వెనుక ఉన్న మర్మం కూడా ఇందుకు సంబంధించినదే.


'రామాయణ పరివారము'లో పాత్రల పరిచయం ఒక పద్ధతిలో సాగుతుంది. పేరు, పరిచయం, ఇతరత్రా విశేషాలు, కావ్యంలో ఆ పాత్ర స్థానం, స్వభావం, ఆలోచన, చివరిగా ఆ పాత్ర నేర్పేదేమిటి; చెప్పే తాత్త్వికత ఏమిటి అన్న అంశాలను చర్చించారు రచయిత. ఈ రీతిలోనే వాల్మీకి మహర్షి పాత్ర మొదట పరిచయమవుతుంది. ఆ కావ్యం ప్రకారం వాల్మీకి, రాముడు సమకాలీనులు. మనిషిలో పరివర్తన వస్తే మహర్షి అవుతాడని చెప్పడానికి వాల్మీకి పాత్ర గొప్ప నిదర్శనమంటారు రచయిత. మనిషి మనీషి కావడానికి కులంతో, కుటుంబ నేపథ్యంతో లేదా గతంతో సంబంధం లేదని మానవాళికి గొప్ప సత్యాన్ని చెబుతున్న పాత్ర కూడా ఇదేనని రచయిత చెప్పారు. దశరథుడు, రామ, లక్ష్మణ, భరత, శత్రుఘ్నులు, వశిష్ట, విశ్వామిత్రులు, హనుమ, వాలి, సీతామహాలక్ష్మి, గుహుడు, మండోదరి, రావణుడు ఇలాంటి ముఖ్యమైన పాత్రలన్నీ పరిచయం అవుతూ ఉంటాయి.

శ్రీమహావిష్ణువు అవతారమైన రాముడి తండ్రి దశరథుడు. అయినా కర్మ ఫలాన్ని అనుభవించాడు. ఎంతటివారైనా కర్మఫలం అనుభవించక తప్పదన్న నీతి ఈ పాత్ర ద్వారా వ్యక్తం చేశాడు వాల్మీకి. దశావతారాలలో రాముడు ఏడవ అవతారం. పదహారు ఉత్తమ లక్షణాలు ఉన్న మర్యాదా రాముడాయన. తాను వెలుగుతూ ఇతరులకు వెలుగునిస్తాడు. అంటే ద్యుతిమంతుడు. ఇక ఈ పాత్ర నుంచి ఒక నాగరికతే ఎంతో నేర్చుకుంది. కారణజన్ముడైన రాముడి జన్మ సార్థకతకు సహకరించినవాడు లక్ష్మణుడేనని అంటారు రచయిత, ఈ పాత్రను పరిచయం చేస్తూ. నిజమే కదా! వనవాసంలో రాముని అనుసరించాడు. రావణ సంహారంలో అన్నగారికి సహకరించాడు. అయినా రామరాజ్యంలోను కేవలం రామ సేవకునిగా ఉండిపోయాడు. ఇవే లక్షణాలు భరత శత్రుఘ్నులలో కూడా ఉన్నాయంటారు రచయిత. భరతుడు శ్రీరామపాదుకా సేవకుడు. శత్రుఘ్నుడు భరత సేవాతత్పరుడు. వసిష్టుడు, విశ్వామిత్రుడు– ఇద్దరూ రుషులే. కానీ ఎంతో వ్యత్యాసం. రాముడంతటి మహా పురుషుని తీర్చిదిద్దిన మహనీయుడీయన. అరుంధతికి భర్త. రాముడు దైవ స్వరూపుడు. ఆయనకు పురుష ప్రయత్నానికి మించినది ఏదీ లేదని ఈ పాత్ర చెప్పడం ఒక అద్భుతమే. రాముడి జన్మకు సార్థకత చేకూరే మార్గాన్ని నిర్దేశించిన పాత్ర ఇదే. అయితే క్రోధం అనే లక్షణం ఉన్నందున తప:ఫలాన్ని పోగొట్టుకుంటూ ఉంటాడు. వసిష్టుడు, విశ్వామిత్రుల మధ్య భేదం ఇదే. కిష్కింధాకాండలో ప్రవేశించే హనుమ రామాయణానికే ప్రత్యేకమైనవాడు. మనిషిలో నిగూఢంగా శక్తికి ప్రతీక ఈ పాత్ర. మాట తీరుకు మార్గదర్శి హనుమంతుడేనన్న సంగతి చాలామందికి తెలిసే ఉంటుంది. దేహ దార్ఢ్యానికి తోడు బుద్ధిబలం తోడైతే ఒక జీవి ఎలాంటి సకార్యాలు నెరవేర్చగలదో చెప్పే పాత్ర ఇది.





– కల్యాణ



రామాయణంలో స్త్రీ పాత్రల సృష్టి ఒక అద్భుతం. సీత, కౌసల్య, మండోదరి, శబరి, అహల్య, తార ఇలా ఎన్నో స్త్రీ పాత్రలు. వాటిలో కొన్నింటి ప్రాధాన్యాన్ని, ప్రత్యేకతను కూడా పరిచయం చేశారు రచయిత. ముక్తి సాధనకు మార్గం యాగాలు చేసే అర్హత ఉండడమో, ఉన్నత వంశీకులు కావడమో కాదు, నిర్మలమైన భక్తి మాత్రమేనని చెబుతుంది శబరి పాత్ర. శివధనుస్సును ఎత్తగల బలం, అగ్నిపరీక్షకు సిద్ధమైన నిబ్బరం కలగలసిన విశిష్ట పాత్ర సీతా సాధ్వి. మండోదరిని మహాసాధ్వి అని ఎందుకు అంటారు? అదొక కథ. ఇదీ చెప్పారు ఇందులో.

# ఓ పరిచయం

వేదం చదివినా, బ్రహ్మజ్ఞానం పొందినా కూడా చేయకూడని పనులు కొన్ని ఉంటాయి. అలాంటి చదువు, అనుష్టానం చెడు పనులు చేయడానికి అనుమతి తెచ్చుకోవడం కాదు. జ్ఞానానికీ, విజ్ఞతకీ మధ్య ఉన్న రేఖను చెరిపేసి చరిత్రహీనునిగా మిగిలిన వ్యక్తి రావణుడు. పుట్టుక చేత రాక్షసుడే అయినా, ధర్మాచరణతో కీర్తిప్రతిష్టలు సాధించవచ్చునని చెప్పే పాత్ర విభీషణుడు. గుహుడు వంటి పాత్ర ఎంతో అరుదైనది. ఉపకారం, ఆతిథ్యం మానవాళి జీవితంలో ఎంత విశిష్టమైనవో తెలియ చెప్పే పాత్ర ఇది. వనవాసానికి వెళుతున్న రాముడు కొద్దిరోజులుగా తాపస దీక్షలో ఉన్నాడు. కానీ గుహుడి సమక్షంలో తనకు తృప్తిగా భోజనం చేసినట్టే అయింది.


భారతీయ నాగరికత అవతరించిన తీరును వివరించేది రామాయణం. ఈ వివరణకు ఉపకరించినవి అందులోని పాత్రలు. వీటిని పరిచయం చేయడం మంచి ప్రయత్నం. ఇందుకు రచయిత వెంకటేశంను అభినందించాలి.

**రామాయణ పరివారము**

**రచన:** బుర్రా వెంకటేశం, ఐఏఎస్
**ప్రతులకు:** విశ్వసాహితి ట్రస్ట్,
విల్లా నం. 70, విల్లా స్ప్రింగ్స్ (వెస్ట్),
కౌకూరు, సికింద్రాబాద్,
హైదరాబాద్ 500010.
**పేజీలు:** 162, **వెల:** రూ. 200/-

# చాటువులు ఏం చాటుతాయి?!

ప్రతి మాతృభాషా దినోత్సవానికి తెలుగును రక్షించుకుందామన్న మాట వినిపిస్తోంది. ఎలా రక్షించాలో మాత్రం చెప్పడం లేదు. తెలుగుదనం ఎక్కడున్నదో దానినల్లా రక్షించుకోవాలి. సామెతలు, నానుడులు, పద్యం, జానపద సాహిత్యం – అన్నీ రక్షించుకోవాల్సినవే. అలాగే చాటు పద్యాలు. తెలుగు సాహిత్యంలో వాటిది ప్రత్యేకస్థానం. సామెతలు, నానుడుల వలెనే వాటిలోనూ తెలుగువారి జీవితం, సంస్కృతి, అభిరుచి, స్వారస్యం వంటివి తొణికిసలాడుతూ ఉంటాయి. ఈ మధ్య మాతృభాషా దినోత్సవానికి ఎవరో వీటి గురించి మాట్లాడుతుంటే కొన్ని చాటువులు గుర్తుకొచ్చాయి. వేటూరి ప్రభాకరశాస్త్రి 'చాటుపద్య మణిమంజరి', దీపాల పిచ్చయ్యశాస్త్రి 'చాటు పద్యరత్నాకరం' ఎంత మంచి సేకరణలో చెప్పడానికి మాటలు చాలవు. కాపాడుకోదగ్గ అక్షర సంపద. వాటిని చదువుతున్నా, నెమరు వేసుకుంటున్నా ఒడలు పులకిస్తాయి. ఉదాహరణకి శ్రీనాథ మహాకవి రాసినట్టు చెప్పుకునే ఈ చాటువులు చూద్దాం: అంతకంటే ముందు, ఆ మహాకవి గురించి రెండు మాటలు. 13, 14 శతాబ్దులలో కొండవీడును ఏలిన రెడ్డిరాజుల ఆస్థానకవి శ్రీనాథుడు. ఆయన పేరు వినని తెలుగువారు నాడు ఉండేవారు కాదు. ఆయన చాటువులూ అంతే. శ్రీనాథుడు పల్నాటిసీమకు వెళ్లాడు. అక్కడ అనుభవాలే ఇవన్నీ.



బుద్ధవరపు వేంకటరత్నం
(జాగృతి వ్యవస్థాపక సంపాదకులు)

***'చిన్న చిన్న రాళ్లు చిల్లరదేవుళ్లు/ నాగులేటి నీళ్లు నాపరాళ్లు/ సజ్జ జొన్నకూళ్లు/ పలనాటి సీమ పల్లెటూళ్లు'*** **అన్నాడా కవి. ఇంకా,** ***'రసికుడు పోవడు పల్నా/ డెసగంగా రంభయైననేకులే వడకున్/ వసుధేశుడైన దున్నును/ కుసుమాస్త్రుండైన జొన్నకూడే కుడుచున్'*** అన్నాడు.

ప్రయాణంలో దప్పికై ఒక చెరువు దగ్గర ఆగితే, అది ఎండిపోయి ఉంది. అప్పుడు మహాకవి ఈ పద్యం చెప్పాడని ప్రతీతి. చెరువులో నీళ్లు లేవుగాని, ఈ పద్యంలో ఉన్న చమత్కార ధార మాత్రం ఇవాళ్టికీ ఎండిపోలేదు– ***'సిరిగలవానికి జెల్లును/తరుణుల బదియాఱువేల దగ బెండ్లాడన్/ తిరిపమున కిద్దఱాండ్రా?/ పరమేశా! గంగ విడువు పార్వతి చాలున్'***. ఒక ఊరి కరణం, కాపుల మీద కూడా ఆ 'సీస' నిపుణుడు పద్యంతో ఆగ్రహించాడని చెప్పుకోవడం కద్దు. కరణాన్ని తోడేలుతోను, కాపు, అంటే మునసబును కోతితోను పోల్చాడు.

శ్రీనాథకవి కలంతో కావ్యాలను పండించినంత సులభంగా, హలంతో పొలం పండించలేకపోయాడు. పంటంతా నాశనం కావడం చూసి ఇలా వాపోయాడాయన. ***'కృష్ణవేణమ్మ గొనిపోయె నింత ఫలము/ బిలబిలాక్షులు తినిపోయె తిలలు పెసలు/ బొడ్డుపల్లెను గొడ్డేరి మోసపోతి/ నెట్లు చెల్లింతు సుంకంబునేడు నూర్లు?'*** పన్ను చెల్లించనందుకు కారాగారవాసం కూడా అనుభవించాడా కావ్యకర్త. ఆఖరికి తన మిత్రులను, హితైషులను, పోషకులను తలుచుకుంటూనే విషాదకరమైన ఆ ఆఖరి క్షణాలను అక్షరాలలో పొదిగి దివికేగిపోయాడా కవి. ఇలా, ***'భాస్కరుడు మొన్నె దేవుని పాలి కరిగె/ గలియుగంబున నిక నుండ గష్టమనుచు/ దివిజకవివరు గుండియల్ డిగ్గురనగ/ నరుగుచున్నాడు శ్రీనాథుడమరపురికి'***.

ఒక కాలపు సామాజిక జీవితం, ఒక కాలపు సేద్యం, ఒక కాలపు ప్రభుత్వ జులుం ఎంత గొప్పగా చెప్పాయో కదా ఆ చాటువులు! ★








## వార్డెన్, వంటమనిషి కావలెను

కరుణశ్రీ సేవా సమితి ద్వారా సైదాబాద్‌లో కారుణ్య సింధూ అరక్షిత బాలల ఆశ్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే!

ఈ ఏడాది నూతనంగా రెండవ యూనిట్‌గా కారుణ్య భారతి ఆశ్రమం, కేశవగిరి, చాంద్రాయణగుట్టలో ప్రారంభిస్తున్నాం.

ఈ ఆశ్రమంలో పనిచేయుటకు యోగ్యత గల వార్డెన్, వంటమనిషి కావలెను.

వసతి సౌకర్యం ఉంటుంది. తగిన వేతనం ఇవ్వబడును. భార్యభర్తలకు ప్రాధాన్యం.

**Note :** తల్లి,తండ్రి లేని అనాథ పిల్లలకు ప్రవేశం ఉచితము.ఆసక్తి ఉన్న వారు ఈ క్రింది నెంబర్లకు సంప్రదించగలరు.

**పుప్పాల వెంకటేశ్వర రావు, కార్యదర్శి**

7386247393/9849320610/8555800196


తెలుగు ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని కోరుకుంటూ...
శ్రీ శుభకృత్ నామ సంవత్సర ఉగాది, శ్రీరామ నవమి మరియు
బిజెపి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
(APRIL - 6)
విజన్ 2047
భారత స్వాతంత్ర్య
శతవసంతాల వేడుకలలోపు
సాధించాల్సిన లక్ష్యాలు
ప్రపంచంలోనే సమున్నత ఆర్థిక వ్యవస్థ
సంపూర్ణ అక్షరాస్యత
అందరికీ ఉన్నత చదువులు
అందరికీ ఉపాధి
పేదరిక నిర్మూలన
అవినీతి లేని భారతం
అందరికీ ఆరోగ్యం
ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన త్రాగునీరు
మహిళా సాధికారిత
నదుల అనుసంధానం
ఋణాలు లేని రైతన్నలు
రైతు స్వరాజ్యం
100% డిజిటల్ గ్రామాలు
సంపూర్ణ గ్రామ వికాసం
విజన్ 2047 సాధించాలంటే
మీ సహకారం అవసరం. కదిలిరండి ....
బిజెపితో కలిసినడుద్దాం... దేశాన్ని పునర్నిర్మిద్దాం...
GIVE A MISSED CALL
JOIN WITH NATION REBUILDING
9555 639 639
అందరితో కలిసి
అందరి అభివృద్ధి
అందరి విశ్వాసంతో ....
మీ...
సత్యమూర్తి వామరాజు
బిజెపి రాష్ట్ర కోశాధికారి, ఆంధ్రప్రదేశ్


Enugala Ganesh Reddy
B.Tech, Civil Engineering
Managing director
EGR INFRA
DEVELOPERS
9949593938, 9014029325
Email: egrinfradevelopers202@gmail.com
Pamnoor Village, Station Ghanpur
Jangaon District - 506 143
హిందూ బంధువులందరికి..
శ్రీరామనవమి
శుభాకాంక్షలు
యుగేందర్ రెడ్డి-కరుణారెడ్డి
బీజేపీ రాష్ట్ర నాయకులు - బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు, జనగామ జిల్లా.

# SRI VIDYA VIHAR SCHOOL
(CBSE AFFILIATED)




- School located in lush green, less populated and pollution free area
- Concept based infrastructure with safe and secure environment
- Quality Education with an integrated global approach
- Focus on Knowledge, Life Skills & Values
- Scholastic and Co-Scholastic Programme for overall development-through yoga, meditation, Taekwondo, spiritual and patriotic discourses
- School supported by a reputed academic research and development programme center
- Age appropriate academic programme as per NEP-2020
- Parental programmes, celebrations, display days, events and field trips
- Teaching & Learning based on both tradition & technology

ADMISSIONS OPEN
**NURSERY TO VIII CLASS**

## FACILITIES:

- ★ Spacious concept based smart classrooms
- ★ Well equipped Academic Labs, fully fledged library & Computer Lab
- ★ Play areas and activity center
- ★ Outdoor sports facility—spacious, 5 acre play ground
- ★ Hygienic boarding facility with food and medical care
- ★ Pure,safe & protected drinking water from School RO plant
- ★ Surveillance and security systems
- ★ Safe and secure transport


**HOSTEL FACILITY AVAILABLE FOR BOYS FROM V CLASS ONWARDS**

**DAY CARE CENTRE IS AVAILABLE**

NTPC X ROADS, ANNOJIGUDA, GHATKESAR MANDAL, MEDCHAL DIST.
Contact No. 9849297954 / 6305970704

**WANTED QUALIFIED AND EXPERIENCED PRINCIPAL, P.E.T., HOSTEL WARDEN AND TEACHERS TO TEACH CBSE CLASSES FROM NURSERY TO VIII CLASS**


పట్టాభిరామునికి ప్రియవందనం
పాప విదూరునికి జయవందనం
అయోధ్య రామునికి అభివందనం
అందాల దేవునికి మది మందిరం॥
హిందూ బంధువులందరికి
శ్రీరామనవమి
శుభాకాంక్షలతో..
అయ్యంగారి ప్రభాకర్ రెడ్డి
బీజేపీ కార్యకర్త


With Best Complimentry from:
Rep.
(O) : 24610117
(R) : 24617302
Gopal Rathi : 9849042756
Murli Rathi : 9849017688
MANISH'S
DESICCATED COCONUT POWDER
1kg
Radha Sarweshwar & Co..
(R.S. & Co.)
15-7-419/2, Begum Bazar, Hyderabad - 500 012. (T.S.)
Branch Office : 15-7-522, Begum Bazar, Hyderabad - 500 012. (T.S.)


మీకు, మీ కుటుంబ సభ్యులకు..
శ్రీరామనవమి
&
భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ
దినోత్సవ శుభాకాంక్షలు...
రాంబాబు పురపల్లి
బీజేపీ సీనియర్ నాయకులు
శ్రవణ్ పురపల్లి MCA
మల్కాజ్‌గిరి (140) డివిజన్ కార్పొరేటర్


మీకు, మీ కుటుంబ సభ్యులకు..
శ్రీరామనవమి
శుభాకాంక్షలు
భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ
దినోత్సవ శుభాకాంక్షలు...
A. NARASIMHA REDDY
Chairman, Telangana BJP State Law & Legal Affairs Committee,
Chairman Bar Council of Telangana

**తిరుపతిలో సంచారజాతులకు చెందినవారు తమ ధర్మాన్ని కాపాడి హిందువులకు ఆదర్శంగా నిలిచారు. పథకం ప్రకారం తమ ఆరాధ్యదైవాన్ని కించపరుస్తూ, మత ఆచారాలను అవమానిస్తూ, గుడి ఎదురుగా చర్చి నిర్మాణానికి పూనుకుని, పెద్దఎత్తున ఘర్షణకు దిగి భౌతికదాడులు చేసిన క్రైస్తవ మతఛాందసులను మూకుమ్మడిగా ఎదుర్కొన్నారు. తమ మత విశ్వాసాలను కాపాడుకోవడానికి చావుకైనా సిద్ధం అయ్యారు. ఢీ అంటే ఢీ అనేలా శత్రువులపై తలపడ్డారు. ప్రభుత్వం నుంచి ఒత్తిడి వచ్చినా అదరలేదు, బెదరలేదు. ఈ సమస్య శాశ్వతంగా తొలగించుకునేందుకు సాహసోపేత నిర్ణయం తీసుకున్నారు. తాహతుకు మించి లక్ష్యం ఉన్నా మడమ తిప్పలేదు. అందరూ కలసి రూ. 24 లక్షలు సేకరించి చర్చి నిర్మించే స్థలాన్ని కొనుగోలుచేసి తమ మతధర్మాన్ని కాపాడుకోగలిగారు. కటిక పేదలైనా తమ మతాచారాలను కాపాడుకునేందుకు ప్రాణాలను సైతం ఇచ్చేందుకు సిద్ధపడిన ఈ సంచారజాతుల వారిని చూసి ప్రలోభాలకు గురై మతం మారిపోతున్న కొందరు హిందువులు సిగ్గుపడాలి. ఇది హిందువులను జాగృతం చేసే స్ఫూర్తివంతమైన సంఘటన.**



# ఈ ఘటన హిందూ సమాజానికి మేలుకొలుపు!

ఏడుకొండల స్వామి నెలకొన్న తిరుపతి పట్టణానికి ఆనుకుని ఓటేరు పంచాయతీ పరిధిలో నక్కలవారి కాలనీ ఉంది. ఇక్కడ నక్కలవాళ్లుగా పిలిచే 200 సంచారజాతుల కుటుంబాలు నివసిస్తున్నాయి. వీరు షెడ్యూల్డ్ తెగలకు చెందినవారు. వీరి ఆరాధ్యదైవం వీరభద్రస్వామి. కాలనీలో వీరభద్ర స్వామి ఆలయం ఉంది. ఆలయంలో నిత్యం ధూపదీప నైవేద్యాలతో ఆలయ పూజారి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రతి శుక్రవారం ప్రత్యేక పూజలు, పౌర్ణమికి ఉత్సవం, అన్నదానం జరుగుతుంది. వీరు హిందువులే అయినా హిందూధర్మ శాస్త్రాలపై అవగాహన లేదు. కాని తరతరాలుగా వస్తున్న ఆరాధనా పద్ధతులను పాటిస్తూనే కొనసాగుతున్నారు. ఆ కాలనీలో ఇదే వర్గానికి చెందిన ఒక కుటుంబం దేవాలయం ఎదురుగా ఉన్న స్థలంలో ఇల్లు నిర్మించుకుని కాపురం ఉంటోంది. వారికి ఇద్దరమ్మాయిలు. ఇద్దరికి పెళ్లిళ్లయ్యాయి. ఇద్దరు పిల్లలకు ఈ స్థలాన్ని రెండు భాగాలు చేసి కట్నంగా ఇచ్చారు. ఇక్కడే వచ్చింది సమస్య. ఇద్దరు అల్లుళ్లలో ఒకరు ప్రలోభాలకులోనై చర్చి ఫాస్టరుగా మారాడు. గుడికి ఎదురుగా ఉన్న మొత్తం స్థలాన్ని ఈ చర్చి ఫాస్టరు సొంతం చేసుకున్నాడు. ఆ కాలనీలో క్రైస్తవులు ఎవరూ లేరు. కాని పక్క గ్రామం నుంచి కొందరు క్రైస్తవులను తీసుకొచ్చి మతమార్పిడి ఎజెండాకు పూనుకున్నాడు. రోజూ ప్రార్థనల పేరుతో మైకులు పెట్టి ఇబ్బంది పెట్టడం, శుక్రవారాల్లో ఆలయంలో పూజలు జరుగుతుంటే కూటాలు పెట్టి విగ్రహారాధన తప్పని చెప్పడం, హిందూ దేవుళ్లను దూషించడం, పౌర్ణమి రోజుల్లో జరిగే అన్నదాన కార్యక్రమానికి ఇబ్బంది కలిగేలా వాహనాలు వీధుల్లో నడిపి విస్తర్లలో దుమ్ము, ధూళి పడేలా దుర్మార్గపు పనులు చేయిస్తున్నాడు.



తురగా నాగభూషణం
సీనియర్ జర్నలిస్ట్

ఈ రెచ్చగొట్టే పనులను భరించలేని గ్రామస్తులు ఫాస్టరు దుశ్చర్యలను ఖండించారు. ఇది మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. అతడు వినలేదు సరికదా తన కార్యక్రమాలు ఆపనని, అక్కడ చర్చి కడతానని సవాల్ చేస్తూ, తన వెంట ఉన్న వారితో కలసి గ్రామస్తులతో ఘర్షణకు దిగాడు. ఈ ఘర్షణలు.. దూషణల నుంచి దాడుల వరకు వెళ్లాయి. ఎంతటి రక్తపాతం జరిపైనా శవాలపై చర్చి కడతానని, పూజారి తలనరికి దాని మీద చర్చి నిర్మిస్తానని ఫాస్టరు హెచ్చరించినట్లు గ్రామస్తులు ఆరోపించారు. ఈ తీవ్రమైన వ్యాఖ్యలతో రగిలిపోయిన గ్రామస్తులంతా సంఘటితమయ్యారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాని పోలీసులు కూడా గ్రామస్తులకు న్యాయం చేయలేదు. దాంతో పెద్దలే పంచాయితీ చేశారు. తాను క్రైస్తవ మత ప్రచారం ఆపనని, కావాలంటే తన స్థలం కొనుక్కోవాలని చెప్పాడు. ఇక ఏం చేయలేని గ్రామస్తులంతా చందాలు వేసుకుని రూ. 12 లక్షలు విలువచేసే 2 అంకణాల స్థలాన్ని అతడు చెప్పిన ధర రూ. 24 లక్షలకు కొన్నారు. వాడి పీడ విరగడ చేసుకున్నారు. ఈ సంఘటన హిందూ సమాజానికి మేలుకొలుపు. హిందువులుగా పుట్టి మతధర్మాలు తెలీకపోయినా, తమ ఆరాధ్యదైవానికి నిత్యం పూజలు చేస్తూ, ఆచారాలను కాపాడుకుంటూ, తమ విశ్వాసాలను అడ్డుకునే ప్రయత్నం జరిగితే అంతా కలసికట్టుగా ఎదుర్కొని విజయం సాధించారు. అనేకమంది కళ్లు తెరిపించారు.

సొంతలాభం కోసం మతాలు మారిపోతున్న ఈ తరుణంలో ప్రలోభాలకు లొంగక, ఒత్తిడిని భరించి, తమ సంస్కృతిని, ధర్మాన్ని కాపాడుకోవడంలో సోదరులైన ఈ సంచారజాతుల వారు చూపిన తెగువ, ధైర్యం, సాహసం మనకు స్ఫూర్తిదాయకం.

### రెచ్చిపోతున్న మతఛాందసవాదులు

ఆంధ్రప్రదేశ్‌లో వైకాపా అధికారంలోకి

వైకాపా ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా హిందూ మతాన్ని కించపరుస్తూ.. క్రైస్తవ, ముస్లిం మతాలను ప్రోత్సహిస్తూ మత వివక్షకు పాల్పడుతోంది. వైకాపా ఎమ్మెల్యేల్లో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లతో సీట్లు తెచ్చుకుని గెలిచిన వారిలో 90 శాతం మంది క్రైస్తవ మతం స్వీకరించినవారేనని, దీని వల్ల నిజమైన ఆయా వర్గాల్లోని హిందువులకు అన్యాయం జరుగుతుందని భాజపా ఆరోపిస్తూ, ఎప్పటి నుంచో పోరాడుతోంది. ఈ విషయం వైకాపాకు తెలుసు. కాని ఓటుబ్యాంకు కోసం క్రైస్తవులు, ముస్లింలకు అనుకూలంగా ప్రవర్తిస్తుంది.

వచ్చినప్పటి నుంచి హిందువులు, హిందూధర్మంపై దాడులు కొనసాగుతున్నాయి. మత మార్పిడులు గతంలోనూ జరిగినా ఇప్పుడు తీవ్రం అయింది. గతంలో హిందువులపై బహిరంగ దాడులకు రావడానికి జంకేవారు. కాని ఈ మూడేళ్లలో పరిస్థితి మారింది. హిందువులపై బహిరంగ దాడులు పెరిగాయి. కొండ బిట్రగుంట, అంతర్వేదిలో ఆలయాల రథాలు దగ్ధం చేశారు. పిఠాపురంలో పలు ఆలయాల్లో విగ్రహాలను పగలగొట్టారు. రామతీర్థంలో రామచంద్రుడి విగ్రహాన్ని నరికివేశారు. ఇలా దాదాపు 100కు పైగా ఆలయాలను హిందూ వ్యతిరేక మతోన్మాదులు ధ్వంసంచేశారు. ఈ సంఘటనలతో హిందువుల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దీనిని అర్థం చేసుకుని తక్షణ చర్యలు చేపట్టాల్సిన ప్రభుత్వం, పోలీసుల ప్రవర్తన చూశాక హిందువులు హతాశులయ్యారు. రథాలను తగులబెట్టినవారు పిచ్చివాళ్లని పేర్కొనడం, రాముడి విగ్రహం నరికివేసిన వారిని పట్టుకోకపోవడం వంటి చర్యలు పుండుమీద కారం చల్లిన చందంగా రగిలిపోయారు.

ప్రకాశం జిల్లా పెద్దరవీడు గిరిజన చెంచు గూడెంలో కమ్యూనిటీ ఆసుపత్రి కోసం కేటాయించిన స్థలంలో అక్రమంగా చర్చి కట్టేందుకు పాస్టర్లు ప్రయత్నిస్తే స్థానిక హిందువులు అడ్డుకున్నారు. దీంతో ఆ మతంవారు మారణాయుధాలు, రాళ్లతో దాడిచేసి హిందువులను తీవ్రంగా గాయపరిచారు. జనవరిలో ఆత్మకూరులో ముస్లిం మతోన్మాదులు అక్రమ మసీదు నిర్మాణం చేపట్టి హిందువులు ఎంత అడ్డుకున్నా వినకపోవడమే కాక అడ్డుపడుతున్న భాజపా నాయకుడు శ్రీకాంత్‌రెడ్డిని హత్యచేసేందుకు పథకం పన్నినట్లు ఆరోపణలు వచ్చాయి. ఇవే కాదు, ఇంకా బయటకు రాని సంఘటనలు ఎన్నో ఉన్నాయి. రోడ్ల విస్తరణ పేరుతో మూడేళ్లుగా పలు ఆలయాలను తొలగిస్తున్నారు. కాని చర్చిలు, మసీదుల జోలికి మాత్రం వెళ్లడం లేదు.

తితిదే డబ్బును వాడు కుందామని ప్రయత్నించి భంగపడ్డారు. తితిదే బోర్డు సభ్యులుగా అనర్హులను నియమించారని హిందూ సంస్థలు, భాజపా పెద్దఎత్తున ఆరోపణలు చేశాయి. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంఘటనలు, అరాచకాలున్నాయి. హిందూధర్మంపై ఇన్ని దాడులు జరుగుతున్నా ముఖ్యమంత్రి ఏ మాత్రం స్పందించడం లేదు. దీనిని బట్టి ఆయన కావాలనే తమకు ప్రాధాన్యం తగ్గిస్తున్నట్లు హిందువులు భావిస్తున్నారు.

## క్రైస్తవానికి ప్రోత్సాహం!

వైకాపా ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా హిందూ మతాన్ని కించపరుస్తూ.. క్రైస్తవ, ముస్లిం మతాలను ప్రోత్సహిస్తూ మత వివక్షకు పాల్పడుతోంది. వైకాపా ఎమ్మెల్యేల్లో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లతో సీట్లు తెచ్చుకుని గెలిచిన వారిలో 90 శాతం మంది క్రైస్తవ మతం స్వీకరించినవారేనని, దీని వల్ల నిజమైన ఆయా వర్గాల్లోని హిందువులకు అన్యాయం జరుగుతుందని భాజపా ఆరోపిస్తూ, ఎప్పటి నుంచో పోరాడుతోంది. ఈ విషయం వైకాపాకు తెలుసు. కాని ఓటుబ్యాంకు కోసం క్రైస్తవులు, ముస్లింలకు అనుకూలంగా ప్రవర్తిస్తుంది. చర్చిలు కట్టడానికి ప్రభుత్వం నిధులిస్తోంది. చర్చి ఫాదర్లకు, ముస్లిం ముల్లాలకు నెలనెలా జీతాలిస్తోంది. ప్రభుత్వ ఒత్తిడితో పోలీసులు కూడా వీరికి అనుకూలంగా పనిచేస్తున్నారు. దీంతో మతమౌఢ్య క్రైస్తవ, ముస్లిం ముఠా రెచ్చిపోతున్నారు. ★



# బాలజాగృతి

## తెలుసుకుందాం

# అప్పలాయగుంట-శ్రీవేంకటేశ్వరాలయం



తిరుమల శ్రీ వేంకటేశ్వరాలయం చుట్టూ కొలువైన ఏడు పురాతన శ్రీహరి ఆలయాల్లో ఇదీ ఒకటి. శ్రీ వేంకటేశ్వరుడు నారాయణవనంలో పద్మావతిని వివాహమాడి తిరుమలకు కాలినడకన వెళ్తూ అప్పలాయగుంటలో తపస్సు చేసుకుంటున్న సిద్ధేశ్వర స్వామిని ఆశీర్వదించి, ఈ ఆలయంలో కొలువు దీరాడని, తర్వాత ఇక్కడి నుండి కాలినడకన తొండవాడలోని అగస్త్యేశ్వరుని దర్శించాడని, తర్వాత సమీపంలోనే ఉన్న శ్రీనివాస మంగాపురంలో ఆరునెలలు ఉండి అక్కడి నుండి శ్రీవారి మెట్టు ద్వారా (నూరుమెట్ల దారి) తిరుమల చేరాడని స్థల పురాణం.

## కథ | ఆకలి కాయల పులుసు!



మధురాపురి రాజ్యానికి భీమసేనుడనే రాజు ఉండేవాడు. అతడు మితిమీరిన భోజన ప్రియుడు. చాలా పెద్ద భోజనశాలను నిర్మించి అనేక దేశాల నుండి ప్రసిద్ధి చెందిన వంట వారిని నియమించాడు. నాలుగు పూటలూ రకరకాల వంటలను తిని ఆనందించేవాడు. అయితే రోజుకో కొత్త రకం వంటకు, రుచికరమైన భోజనానికి అలవాటుపడి ఆకలి అనే పదానికి అర్థం తెలియని రాజుకు రానురాను ఏ వంటకం రుచించకుండా పోయింది. ఏదైనా అతిగా చేస్తే అంతేమరి! ఎంత రుచిగా వండినా వంకలు పెట్టడం మొదలుపెట్టాడు.

ప్రసిద్ధిచెందిన వంటవారు వండినప్పటికీ, రుచిగా లేదని శిక్షించాడు. అలా ఆఖరికి రాజుగారి వంటశాలలో ఒక్క వంటవాడు కూడా లేని పరిస్థితి వచ్చింది. అక్కడి ఆస్థానంలో పని చేసేవారే రాజుకు వంట చేయడానికి వంతులు వేసుకున్నారు. వంట వారి కోసం రాజ్యమంతా వెతికినా భీమసేనుని తృప్తి పరచగలిగిన ఒక్క వంటవాడు కూడా దొరకలేదు.

ఆఖరికి పొరుగు దేశం నుండి ఒక యువకుడు రాజుగారికి వంట చేయడానికి సిద్ధమయ్యాడు. ఆస్థానానికి వచ్చినప్పుడు భీమసేనరాజు "ప్రపంచంలో నేను ఎన్నడూ రుచి చూడని వంటకాన్ని తయారు చేయగలవా?" అని అడిగాడు.

అప్పుడు ఆ యువకుడు "మహారాజా మీరెన్నడూ రుచి చూడని పులుసు ఒకటి ఉంది. దాని పేరు ఒకలి కాయల పులుసు. కాని ఆ కాయలు అడవిలో

## పద్యము

**అవయవహీనుని సొంద**
**ర్యవిహీను దరిద్రుని విద్య రానియతని సం**
**స్తవనీయు, దేవశృతులన్**
**భువి నిందింప దగదండ్రు బుధులు కుమారా!**

**భావం :** ఓ కుమారా! వికలాంగుని, కురూపిగా ఉండువానిని, దానము లేని దరిద్రుడిని, విద్యరాని వానిని, గొప్పగుణములు గల సన్మార్గుని, భగవంతుని, పవిత్ర గ్రంథములను నిందింపరాదు అని పెద్దలు చెప్పుచున్నారు.

## శ్లోకము

**క్షణశః కణశశ్చైవ విద్యామర్థం చ సాధయేత్।**
**క్షణత్యాగే కుతో విద్యా కణత్యాగే కుతో ధనమ్॥**

**భావం :** విద్యను సంపాదించదలచినవారు ప్రతిక్షణాన్ని విలువైనదిగా భావించాలి. ధనసంపాదన లక్ష్యమైనవారు ప్రతిపైసా విలువైనదిగా భావించి, వృథాచేయక కూడబెట్టాలి. ఒక్క క్షణమేగా అనుకుంటే చదువెలా వస్తుంది? ఒక పైసాయేకదా అని వృథాచేస్తే డబ్బు ఎలా నిలుస్తుంది?

## జతపరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| సునీల్ ఛెత్రీ | పారాషూటింగ్ |
| మన్‌ప్రీత్‌సింగ్ | క్రికెట్ |
| శిఖర్‌దావన్ | బాక్సింగ్ |
| లవ్లీనా | హాకీ |
| అవని లేఖరా | ఫుట్‌బాల్ |

సమాధానాలు : సునీల్ ఛెత్రీ–ఫుట్‌బాల్, మన్‌ప్రీత్‌సింగ్–హాకీ, శిఖర్‌దావన్–క్రికెట్, లవ్లీనా–బాక్సింగ్, అవని లేఖరా–పారాషూటింగ్

## భారత స్వాతంత్ర్య సమరయోధులు

### గుత్తికొండ రామబ్రహ్మం



ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు. సేవాతత్పరుడు. గుంటూరులోని అమృతలూరు మండలం మోపర్రు గ్రామంలో 1915లో జన్మించారు. 14 ఏళ్ల చిరు ప్రాయంలోనే గాంధీజీ ఉపన్యాసం విని ప్రజా జీవితానికి అంకితమయ్యారు. కల్లూరి చంద్రమౌళి శిష్యుడిగా స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. ఉప్పుసత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో చురుగ్గా ఉద్యమించారు. ప్రజల్లో సామాజిక స్పృహ పెంచేందుకు గ్రంథాలయాన్ని స్థాపించారు. రాత్రిబడులు నిర్వహించి ఎందరినో అక్షరాస్యులను చేశారు. వితంతు వివాహాలను ప్రోత్సహించారు.



మాత్రమే కాస్తాయి. కోసిన వెంటనే వండాలి కాబట్టి మీరు నాతో అడవికి వస్తే రుచి చూడగలరు" అన్నాడు. రాజుకు కొత్త వంటకం గురించి విని నోరూరింది. ఆ యువకుడితో అడవికి బయలుదేరాడు.

అలా పొద్దున్నే బయలుదేరిన వాళ్లు సాయంత్రం అయినా అడవిలో నడుస్తూనే ఉన్నారు. రాజుకు చాలా ఆకలి వేయసాగింది. "ఇంకా ఎంత దూరం?" అని అడగడం మొదలుపెట్టాడు. ఆఖరికి యువకుడు రాజుకు తెలియకుండా తనతో తెచ్చిన ఉల్లిపాయల పులుసు చేసి రాజుకిచ్చాడు. "మహారాజా, ఇదే ఆకలికాయల పులుసు" అన్నాడు. భీమసేనుడు ఆకలితో ఉండడం వలన ఆ పులుసు చాలా రుచించింది. అలాంటి పులుసు తను ఎన్నడూ తినలేదన్నాడు.

అప్పుడు యువకుడు "మహారాజా! ఇది మామూలు ఉల్లిపాయల పులుసు. మీరు ఆకలితో ఉండడం వల్ల అది మీకు రుచించింది. ఆకలి లేని వారికి పంచభక్ష్య పరమాన్నమైనా రుచించదు. అదే ఆకలితో ఉన్న వారికి ఎలాంటి భోజనమైనా రుచిస్తుంది" అని చెప్పాడు. రాజుకు తన పొరపాటు తెలిసివచ్చింది. ఆకలి విలువ తెలిసి తన అలవాట్లను మార్చుకున్నాడు. ★

## జనరల్ నాలెడ్జ్

1. కౌండిన్య వన్యప్రాణుల అభయారణ్యం ఏ రాష్ట్రంలో ఉన్నది?
2. నీతి ఆయోగ్ అధ్యక్షుడిగా ఎవరు వ్యవహరిస్తారు?
3. 1990ల నాటి కశ్మీర్ పండితుల మారణకాండ నేపథ్యంగా ఇటీవల విడుదలైన 'ది కశ్మీర్ ఫైల్స్' చిత్ర దర్శకుడి పేరు?

జవాబులు: 1. మహారాష్ట్ర; 2. సుమన్ బేరి; 3. వివేక్ రంజన్ అగ్నిహోత్రి.

## మెదడుకు మేత



పచ్చటి దుప్పటి
కప్పుకొని తియ్యని
పండ్లు తింటుంది?

జవాబు: చిలుక

## మంచిమాట



మేధాశక్తి క్షీణించడం
మొదలైందనడానికి
విసుగు తొలి సంకేతం!






# బెంగాల్ హింసలో

రాజకీయ కక్షలు ఇంత కర్కశంగా, ఇంత ఘోరంగా, అమానుషంగా ఉండగలవా? మార్చి 21వ తేదీ రాత్రి పశ్చిమ బెంగాల్‌లో, బీర్‌భూమ్ జిల్లాలో బొగ్తుయి గ్రామంలో జరిగిన ఘోరకలి గురించి వింటే ఈ ప్రశ్నలే వెంటాడతాయి. అభివృద్ధి పతనపథంలో, హింస అగ్రస్థానంలో– ఇదీ ఇవాల్టి పశ్చిమ బెంగాల్ ముఖచిత్రం. కొనసాగుతున్న రాజకీయ కక్షలతో ఆ రాష్ట్ర భవితవ్యం అగమ్యగోచర స్థితిలో పడింది. రాజకీయ గుత్తాధిపత్యం కోసం అధికార పార్టీ తృణమూల్ కాంగ్రెస్ తహతహ, ఉపాధి అవకాశాలు లేక కేవలం పార్టీలపై ఆధారపడి రోజువారీ జీవనం వెళ్లదీస్తున్న కిరాయిమూకలు హింసకు ప్రధానకారణం. రాజకీయ చైతన్యానికీ, మేధో సంపత్తికీ ఒకప్పుడు చిరునామాగా ఉన్న ఆ రాష్ట్రం అందుకు తగిన రీతిలో ముందడుగు వేయలేక చతికిల పడింది. ఇప్పటివరకు పాలించిన రాజకీయ పార్టీల స్వార్థం, మూర్ఖత్వం కారణంగా దేశంలో వెనుకబడిన రాష్ట్రాల్లో ఒకటిగా, ఆటవిక పాలనకు ఉదాహరణగా భాసిల్లుతోంది.

**ఆటవిక న్యాయం**


బీర్‌భూమ్ జిల్లా బొగ్తుయి గ్రామంలో ఆ రాత్రి జరిగిన దురాగతం దేశం ఉలికిపడేలా చేసింది. కొందరు దుండగులు పది గుడిసెలకు నిప్పు పెట్టడంతో ఎనిమిదిమంది సజీవదహనమవడం సంచలనం సృష్టించింది. వీరిలో ముగ్గురు మహిళలు, ఇద్దరు చిన్నపిల్లలు ఉండటం కలచివేసే అంశం. అధికార తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన పంచాయతీ స్థాయి నేత బహదూర్ షేక్ హత్యకు గురయ్యాడు. అందుకు ప్రతీకారమే ఈ దారుణం. రెండు వర్గాలు తృణమూల్ తాను ముక్కలే. హత్యకు సంబంధించి 22 మందిని అరెస్ట్ చేసినట్టు పోలీసులు వెల్లడించడం బాగానే ఉన్నా, హింసా రాజకీయాలకు పెట్టింది పేరైన పశ్చిం బెంగాల్‌లో, దీనికి ప్రతీకారంగా దారుణ కృత్యాలు జరుగుతాయని అంచనా వేయలేక పోవడం వైఫల్యం లేదా నిర్లక్ష్యానికి నిదర్శనం. ఇందుకు బాధ్యత హోంశాఖను కూడా తన దగ్గరే పెట్టుకున్న ముఖ్యమంత్రి మమతా బెనర్జీదే. కలకత్తా హైకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించారు. ఈ హత్యలకు సంబంధించి ప్రాథమిక నివేదికను ఏప్రిల్ 7వ తేదీకే సమర్పించవలసి ఉన్నది కూడా. 20 మంది సభ్యులు ఉన్న సీబీఐ బృందం సంఘటనా స్థలిని సందర్శించింది. మృతులందరు గుర్తుపట్టలేనంత దారుణంగా బుగ్గి అయ్యారు. ఈ సంఘటనకు అధికార తృణమూల్ కాంగ్రెస్ సర్కారు వైఫల్యమని, రాష్ట్రంలో అడ్డూఅదుపూ లేకుండా పెరిగిపోతున్న హింస నేపథ్యంలో ఇక్కడ రాష్ట్రపతి పాలన విధించాలని ప్రతిపక్ష బీజేపీ నేత సుబేందు అధికారి డిమాండ్ చేశారు. కేవలం వారం రోజుల్లోనే రాష్ట్రవ్యాప్తంగా 26 హత్యలు జరిగాయంటే, రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎక్కడ ఉన్నాయని ప్రశ్నించారు. రాష్ట్రానికి చెందిన తొమ్మిదిమంది ఎంపీలు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను కలిసి తక్షణం కలుగజేసుకొని నేరగాళ్లను శిక్షించాలని కోరారు. ఈ నేపథ్యంలో కేంద్ర హోంశాఖ కూడా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ సంఘటనపై నివేదిక కోరడం గమనార్హం. అంతేకాదు జాతీయ మానవహక్కుల సంఘం బీర్‌భూమ్ సంఘటనపై నాలుగు వారాల్లోగా నివేదిక సమర్పించాలని పశ్చిమబెంగాల్ ప్రభుత్వానికి, పోలీస్ బాస్‌కు మార్చి 24న నోటీసులు జారీచేసింది. ఇదిలావుండగా కోల్‌కతా హైకోర్టు బొగ్తుయి గ్రామంలో జరిగిన సజీవదహనం కేసు విచారణను సీబీఐకి అప్పగిస్తూ మార్చి 25న ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఘాతుకానికి తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన బ్లాక్ అధ్యక్షుడు అనరుల్ హుస్సేన్ కారణమంటూ స్థానికులు చేసిన ఫిర్యాదు మేరకు ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అతడిని అరెస్ట్ చేయాలంటూ డీజీపీని ఆదేశించడం కొసమెరుపు.

ఉత్తర ప్రదేశ్‌లో రక్తపాతం జరిగిపోతున్నదంటూ బొబ్బలు పెట్టిన మమతా బెనర్జీకి తన సొంత రాష్ట్రంలో రాజకీయ హింసకు సంబంధించిన గణాంకాలు తెలియకుండా ఉంటాయా? అయినా ఆమె నిస్సిగ్గుగా బీజేపీ పాలిత రాష్ట్రాలలోని చెదురుమదురు ఘటనల గురించి కుళాయి తిట్లు లంఘించుకుంటారు. 1997లో నాటి ముఖ్యమంత్రి బుద్ధదేబ్ భట్టాచార్య ఏం చెప్పారు? సాక్షాత్తు శాసనసభలోనే చెప్పిన మాట– 1977 నుంచి 1996 వరకు 28,000 రాజకీయ హత్యలు జరిగాయి. కమ్యూనిస్టుల పాలనకు సమాధి కట్టడానికి ముందు వరకు అంటే 1977 నుంచి 2009 వరకు 55,000 రాజకీయ హత్యలు జరిగాయని మెయిన్‌స్ట్రీమ్ అనే వామపక్ష పత్రికే వెల్లడించింది.

**ఈనాటిది కాదు**

బెంగాల్‌లో హింసా సంస్కృతి ఇప్పటిది కాదు. 1950 కాలం నుంచి ఆ రాష్ట్రంలో హింస ఒక అంతర్గత భాగంగా భాసిల్లుతూ రావడం దేశ చరిత్రలో ఒక విషాదం. దశాబ్దాలుగా కొనసాగుతున్న అశాంతి వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా తయారైన నేపథ్యంలో ఇక్కడి సామాజిక సంస్కృతిలో అల్లుకుపోయి జీవితాలను కొనసాగించిన ఎంతోమంది పొట్ట చేతపట్టుకొని వలసపోయారు.

స్వాతంత్ర్యం వచ్చాక రాష్ట్రంలో గొడవలు కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల మధ్య మాత్రమే పరిమితమయ్యేవి. ఆ తర్వాత వచ్చిన నక్సల్ ఉద్యమంలో సైద్ధాంతిక విభేదాలతో ఏర్పడ్డ వివిధ గ్రూపుల మధ్య హింస రోజువారీ కార్యకలాపాల్లో భాగంగా మారిపోయింది. కమ్యూనిస్టులు బెంగాల్‌లో రాజకీయ హింసను ఇంకాస్త విస్తరించారు. ప్రస్తుత హింసకు పునాదులు అటువంటి 34 సంవత్సరాల కమ్యూనిస్టుల పాలనలోనే పడ్డాయి. స్వాతంత్ర్యానికి పూర్వం 1946–48 మధ్యకాలంలో బెంగాల్‌లో



**జమలాపురపు విఠల్‌రావు**
సీనియర్ జర్నలిస్ట్

# కొత్తకోణం

తెభాగ ఉద్యమం రూపంలో మొట్టమొదటి రాజకీయ హింస జరిగింది. బెంగాల్‌లో భూస్వాములకు కాంగ్రెస్ పార్టీ కొమ్ముకాస్తే అప్పటి యునైటెడ్ కమ్యూనిస్ట్ పార్టీ రైతులకు మద్దతుగా నిలిచింది. కోసిన పంటలో 2/3వ వంతు కావాలంటూ కౌలు రైతాంగం భూస్వాములను డిమాండ్ చేయడంతో ఈ ఉద్యమం చెలరేగింది.

తర్వాత 1959లో చెలరేగిన విద్యార్థి ఉద్యమంలో కూడా రక్తపాతం జరిగింది. ఈ సందర్భంగా రాజకీయపార్టీల మధ్య జరిగిన పోరాటం, శాంతిభద్రతల కోసం పోలీసులు చేపట్టిన చర్యల్లో ఎంతోమంది మరణించారు. 1967,1969 సంవత్సరాల్లో కాంగ్రెస్ వ్యతిరేక యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయడం కూడా రాష్ట్రంలో అస్థిరతకు దారితీస్తే, 1967లో చారు ముజుందార్ నేతృత్వంలో ప్రారంభమైన నక్సల్ ఉద్యమం రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిని పూర్తిగా తారుమారు చేసింది. తర్వాత 1970ల్లో జరిగిన 'సైన్‌బరి' హత్యలు మరో రక్తచరిత్రకు తెరలేపాయి. కాంగ్రెస్‌కు చెందిన ఇద్దరు సోదరులను వామపక్ష సమర్థకులు దారుణంగా హత్యచేసి, వారి రక్తంతో తడిచిన అన్నాన్ని హతుల తల్లిచేత బలవంతంగా తినిపించారన్న ఆరోపణలు రాష్ట్రాన్ని కుదిపేశాయి. ఇక 1980 తొలినాళ్లలో చేపట్టిన "ఆపరేషన్ బర్గా" కింద, భూమిలేని పేదలకు భూములను పంచడంతో బెంగాల్లో నయా భూయాజమాన్య వర్గం ఆవిర్భవించి, బెంగాల్ గ్రామీణ ప్రాంతాల్లో చెదురుమదురు సంఘర్షణల్లో తనవంతు పాత్రను పోషిస్తోంది.

1998లో తృణమూల్ కాంగ్రెస్ ఏర్పాటైన తర్వాత, విపక్షాలకు చెందిన చాలామంది ఇందులో చేరడంతో హింసా ప్రవృత్తి కొనసాగుతోంది. భూసేకరణకు వ్యతిరేకంగా 2007లో చోటుచేసుకున్న నందిగ్రామ్ సంఘటనలో పోలీసుల కాల్పుల్లో 14 మంది మరణించారు. అటుతర్వాత టీఎంసీ, సీపీఐ(ఎం) మధ్య జరిగిన రాజకీయ పోరులో చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. 2008-2011 మావోయిస్టులు దాదాపు వందకు పైగా సీపీఐ(ఎం) కార్యకర్తలను పొట్టనబెట్టుకున్నారు. ఇది 1960-70 నాటి పరిస్థితులను ఒక్కసారికి స్ఫురణకు తెచ్చిందనే చెప్పాలి. 2011లో టీఎంసీ అధికారంలోకి వచ్చాక 2013, 2018 పంచాయతీ ఎన్నికల్లో విపరీతమైన హింస చోటుచేసుకుంది. తర్వాత సీపీఐ(ఎం) స్థానాన్ని బీజేపీ భర్తీ చేసినప్పటికీ తృణమూల్ వైఖరిలో మార్పులేదు. గత ఏప్రిల్-మే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ రాష్ట్రంలో గణనీయంగా బలాన్ని పెంచుకున్నప్పటికీ అధికారాన్ని హస్తగతం చేసుకోలేకపోయింది. 2021 మొదట్లో భాజపాకు చెందిన వంద మందికి పైగా కార్యకర్తలు దారుణహత్యకు గురయ్యారన్న ఆరోపణలున్నాయి.

**ఎన్నికల అనంతర హింస**

బెంగాల్‌లో గత ఏప్రిల్, మే నెలల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత చోటుచేసుకున్న భయానక హింసాకాండపై బెంగాల్ హైకోర్టు విచారణకు ఆదేశించడం అక్కడి ప్రభుత్వ నిర్లక్ష్య పాలనకు నిదర్శనం. రాజకీయంగా ఎంతో చైతన్యవంతులమని ఘనంగా చెప్పుకునే బెంగాలీలు, ఆ చైతన్యం మితిమీరి నేడు పతనావస్థ రాజకీయాలకు కారణ భూతులవుతున్నారు. అధికార పార్టీ మద్దతు లేని



కుటుంబాలకు చెందిన మహిళలు దారుణంగా అత్యాచారాలకు గురయ్యారని ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన హైకోర్టు ధర్మాసనం పేర్కొందంటే, బెంగాల్‌లో నెలకొన్న అధోగతి పరిస్థితులకు ఇంతకు మించిన సాక్ష్యం అవసరం లేదు. ఎప్పుడు ఏ రాజకీయ, మత లేదా మరే ఇతర హింసాకాండ చోటుచేసుకున్నా ముందుగా బలయ్యేది మహిళలే! మహిళల సమానత్వంపై గొంతులు చించుకునే సోకాల్డ్ 'ఫెమినిస్టులు', లెఫ్టిస్టులు...ఒక మహిళ నాయకత్వం వహిస్తున్న రాష్ట్రంలోనే ఇటువంటి ఘోరాలు జరుగుతుంటే కిమ్మనరేం?

**హింసా ప్రవృత్తికి కారణమేంటి?**

బెంగాల్‌లో హింసా ప్రవృత్తి పెరగడానికి కారణమేంటి? 'ఎంతోకాలంగా సైద్ధాంతికతే చోదకశక్తిగా కలిగిన సమాజం ఇప్పుడు గుర్తింపు ఆధారిత స్థితికి పరిణామం చెందడమే ఈ హింసకు కారణం. ముఖ్యంగా రాష్ట్రంలోని వివిధ రాజకీయ పార్టీలు తమ గుర్తింపు కోసం పాల్పడే దుశ్చర్యలు హింసా ప్రవృత్తిని మరింతగా ప్రజ్వరిల్ల జేస్తూవచ్చాయి. ప్రస్తుతం ఇది ఒక సిద్ధాంతం, నియమాలు, విలువలకు ఎటువంటి ఏవిధమైన ప్రాధాన్యత లేని దశకు చేరుకుంది' అని విశ్లేషకులు చెబుతున్నారు. నిరుద్యోగం, పేదరికం, ప్రభుత్వంపై అధికంగా ఆధారపడటం, అట్టడుగుస్థాయిలో రాజకీయ కార్యకర్తల దురుసు స్వభావంతో పాటు దశాబ్దాలుగా ఒకే పార్టీ అధికారంలో కొనసాగడం కూడా ఈ దుస్థితికి కారణమని నిపుణుల అంచనా. ముఖ్యంగా కొన్ని దశాబ్దాలుగా రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు పెరగకపోవడం, అభివృద్ధి కుంటుపడటంతో గ్రామాలు, సెమీ అర్బన్ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఎక్కువగా తమ రోజువారీ సంపాదన కోసం పార్టీలపై ఆధారపడుతూ వచ్చారు. దీన్ని అలుసుగా తీసుకున్న వివిధ రాజకీయ పార్టీలు ప్రజల నిస్సహాయతను తమకు అనుకూలంగా మలచుకుంటున్నాయి. దీనికితోడు రాష్ట్రంలో అక్రమ ఆయుధాలు విపరీతంగా ఉండటం హింస వేగంగా విస్తరించడానికి కారణమవుతున్నాయి.

ఎన్.సి.ఆర్.బి. డేటా ప్రకారం 2019లో దేశవ్యాప్తంగా పరిశీలిస్తే బెంగాల్ దే అగ్రస్థానం. ఇక్కడ పోలీసువ్యవస్థలోకి కూడా రాజకీయ చీడ ప్రవేశించడం అరాచకాలకు అడ్డూఅదుపూ లేకుండా ఉండటానికి మరోకారణం. సీపీఎం కాలంలో ప్రారంభమైన ఈ దుర్గతి, టీఎంసీ అధికారంలోకి వచ్చాక పరిపూర్ణస్థాయికి చేరింది. హింసా ప్రవృత్తిని ప్రవేశపెట్టినపాపం వామపక్షాలదైతే, దాన్ని రాష్ట్ర వ్యాప్తం చేసి అన్ని ప్రాంతాల్లోకి విస్తరించిన ఘనత మాత్రం టీఎంసీదే.

ఇంతకీ ముఖ్యమంత్రి మమతా అంత ఆదరాబాదరా చర్యలు తీసుకోవడానికి కారణం ఏమిటి? బొగ్తుయి ఉదంతంలో హతులు, హంతకులు ఇద్దరూ తృణమూల్ కాంగ్రెస్ పార్టీవారే. పైగా ముస్లింలలోని రెండు వర్గాల గలాటా ఇది. ఇది మమతకు పచ్చి వెలక్కాయ గొంతులో పడేసింది. టీఎంసీ మార్కు రాజకీయ హింసకు ఇదొక కొత్త కోణం. అయినా ఆమె నిస్సిగ్గుగానే ప్రకటనలు ఇస్తున్నారు. బెంగాల్‌కు ఉన్న మంచి పేరును చెడగొట్టడానికేనని ఆమె విరుచుకుపడుతున్నారు. చిత్రంగా ఉదారవాదులు, స్వయం ప్రకటిత పత్రికా రచయితలు ఈసారి కష్టపడి పెదవి విప్పారు. స్వాతి చతుర్వేది, సాక్షి జోషి ఘోరం జరిగిపోయిందంటూ వాపోయారు. ధైర్యం చేసి మమతా బెనర్జీ పాలకురాలిగా విఫలమయ్యారని కూడా తీర్మానించారు. ఇంత జరిగినా కూడా బాధితులకు అక్కడ రక్షణ లేదు. బొగ్తుయి సజీవ దహనం ఉదంతంలో చనిపోయిన ఒక వ్యక్తి తల్లి మఫిజా బీబీ అన్న మాటలు విని మమత సిగ్గుపడాలి. అరెస్టయిన కొందరు, తాము బెయిల్‌పై విడుదలై రావడం ఖాయం, ఈ కేసులో నిజాలు బయటపెట్టిన అందరినీ చంపేయడం ఖాయం అని బెదిరించి మరీ వెళ్లారట. ఇదే మఫిజా చెప్పిన మాట. కాబట్టి మమతకూ, ఆమె పార్టీకి రాజకీయ సమాధి కడితే తప్ప అక్కడ శాంతి నెలకొల్పడం సాధ్యం కాదు. ★



స్వర్గీయ శ్రీ టి.వి.దేశ్‌ముఖ్
దక్షిణమధ్య క్షేత్ర పూర్వ సంఘచాలక్, ఆర్.ఎస్.ఎస్.

Uppal
Ferrocast Pvt. Ltd.
Mfrs.of alloy Iron Castings & Engineering works

హిందూ బంధువులందరికి
శ్రీ శుభకృత్ నామ సంవత్సర ఉగాది,
శ్రీరామనవమి శుభాకాంక్షలతో..

C-9/3, IDA, Uppal, Hyderabad - 500039, Telangana state, India.







మీకు, మీ కుటుంబ సభ్యులకు
శ్రీరామనవమి
శుభాకాంక్షలు..
భారతీయ
జనతా పార్టీ
ఆవిర్భావ దినోత్సవ
ఏప్రిల్ 06
శుభాకాంక్షలు..
గద్వాల వెంకటాద్రి రెడ్డి
రాష్ట్ర భాజపా నాయకులు, గద్వాల్ నియోజకవర్గం, తెలంగాణ



# నేతాజీ 38

నాయకుడంటే ఎలా ఉండాలి?
సుభాష్ చంద్రబోస్ లాగా,
నాయకుడన్నవాడు ఎలా ఉండకూడదు?
జవహర్లాల్ నెహ్రూ లాగా.

నేతాజీ ప్రకృతి అయితే నెహ్రూజీ వికృతి. ఎంత కష్టమైన కార్యాన్నయినా అత్యద్భుతంగా సాధించటం నేతాజీ ప్రత్యేకత. ఎంత చిన్న పనినైనా అత్యద్భుతంగా చెడగొట్టటం పండిట్జీ స్పెషాలిటీ. అది కాశ్మీర్ అయినా, టిబెట్ అయినా, చైనాతో వ్యవహారమైనా ఏదైనా కానీ నెహ్రూగారి చేతిలో పడిందంటే కంపు కంపు అయిందన్నమాటే.

ఆ మహానుభావుడి కంగాళీ పనితనానికి నేతాజీ మిస్టరీని డీల్ చేసిన విధం చక్కని ఉదాహరణ.

ఆరాధ్య నాయకుడి మరణ విషయంలో అనుమానాలు ముసిరి, వదంతులు ప్రబలి, జాతి మొత్తం కలవరపడుతున్న సమయాన అందరికీ నమ్మకం కలిగేలా నిజ నిర్ధారణ చేసేందుకు రాధా వినోద్‌పాల్ కంటే యోగ్యుడు దొరకడు. ఆయన అంతర్జాతీయ గుర్తింపు పొందిన న్యాయ పారంగతుడు. రెండో ప్రపంచ యుద్ధం తరవాత టోక్యోలో యుద్ధ నేరస్తులను విచారించిన అంతర్జాతీయ మిలిటరీ ట్రిబ్యునల్ న్యాయ నిర్ణేతలలో ఒకే ఒక ఆసియన్ వినోద్ పాల్. నిజ నిర్ధారణకు ఆయనే యోగ్యుడు అని నేతాజీ స్మారకసంఘం కూడా కొద్దిరోజుల కింద కోల్‌కతా సభలో తీర్మానం చేసింది. కాబట్టి ఆ పనేదో ఆయన చేతే చేయిస్తే నేతాజీ అభిమానులకు విచారణ సవ్యంగా జరిగిందని నమ్మకం కలుగుతుంది. నేతాజీ మరణానికి సంబంధించి ఆధారాలు కావలసినన్ని ఉన్నందున జస్టిస్ పాల్ ఎలాగూ వాటిని పరిగణిస్తాడు. పూర్వాపరాలను, సాక్షులను క్షుణ్ణంగా విచారించిన మీదట ఆయన బోస్ మరణాన్ని సాధికారికంగా ధృవీకరిస్తే వివాదం శాశ్వతంగా సమసిపోతుంది. నిజమేమిటో తేలిపోతుంది. తన రాజకీయ ప్రత్యర్థి ఖాయంగా మరణించాడని తేలితే నెహ్రూగారికి పైకి చెప్పుకోలేని గాభరా తగ్గి మనసు స్థిమితపడుతుంది.



ఇలా ఏరకంగా చూసినా జస్టిస్ రాధా వినోద్‌పాల్ చేత విచారణ జరిపించటమే ఉత్తమం. కాని నెహ్రూ ఆ పని చేయలేదు. స్వతంత్రంగా వ్యవహరించే పాల్ చేతికి దర్యాప్తు పని అప్పగిస్తే మాట వినకుండా తన దుంప ఎక్కడ తెంచుతాడో అని ఆయన భయం. అందుకే తనకు పాదాక్రాంతమై తాను ఆడించినట్టల్లా ఆడటానికి సిద్ధంగా ఉన్న షానవాజ్ ఖాన్‌ను ఏరికోరి విచారణ పీటల మీద కూచోబెట్టాడు.

సైనిక విషయాల మాటేమో గాని– ఒక జాతీయ నాయకుడికి సంబంధించిన అతి ముఖ్య వివాదాన్ని వేరే దేశాల్లో దర్యాప్తు చేయటానికి కావలసిన వృత్తి నైపుణ్యం, వ్యక్తిత్వ స్థాయి షా నవాజ్ ఖాన్‌కు లేవు. పైగా అతడి మీద నేతాజీ సహచరులకు, అనుయాయులకు పీకల దాకా కోపం ఉన్నది. 1945 మొదటి పాదంలో ఇంఫాల్ యుద్ధ ఘట్టంలో కొహిమా ఫ్రంట్ కమాండింగ్ ఆఫీసరుగా ఉండగా ఐఎన్ఎ, జపాన్ ఆర్మీల ప్లాన్లను, మిలిటరీ కోడ్లను అక్కడే బ్రిటిష్ ఆర్మీ తరఫున పోరాడుతున్న తన సోదరుడికి చేరవేశాడని షా నవాజ్ మీద వారికి అనుమానం. తరవాత మౌంట్ పోపా ఆపరేషన్ల సమయంలో బ్రిటిష్ దళంతో ఘర్షణలో పోయాయని అతడు చెప్పుకున్న డైరీ, కీలక సైనిక సమాచారం ఉన్న పత్రాలు తరవాత ఎర్రకోట విచారణలో ఐఎన్ఎకు వ్యతిరేకంగా ఎగ్జిబిట్లుగా ప్రవేశ పెట్టబడ్డాయి. షానవాజ్ బుద్ధిపూర్వకంగానే వాటిని 'పోగొట్టుకున్నాడని' సహచరుల అభియోగం. ఈ సంగతి నేతాజీ దృష్టికి వెళ్లింది. వెంటనే బర్మాలో రిపోర్టు చెయ్యమని షానవాజ్‌ను.. అతడి పక్కనే ఉండి అతడి కదలికలను కనిపెట్టమని నమ్మకస్తులైన ఆఫీసర్లను నేతాజీ ఆదేశించాడు. షా నవాజ్‌ను కోర్ట్ మార్షల్ చెయ్యాలని కూడా అనుకున్నారట. హఠాత్తుగా యుద్ధం ముగిసి పరిస్థితులు విషమించటంతో అది ముందుకు సాగలేదు.

ఆ సంగతి నెహ్రూకు తెలుసు. అందుకే షా నవాజ్ మీద ఆ మహానుభావుడికి వల్లమాలిన ప్రేమ. స్వస్థలం రావల్పిండి కాబట్టి విభజన తరవాత పాకిస్తాన్‌లో స్థిరపడాలని అనుకున్న షా నవాజ్‌ను నెహ్రూయే పట్టుబట్టి వారించి అక్కున చేర్చుకున్నాడు. హబిబుర్ రహమాన్‌లాంటి వారు ఇండియాలో ఉండిపోతామని అడిగినా వద్దని పాకిస్తాన్‌కు సాగనంపిన ప్రధానమంత్రి.. అటు పోతానన్న షా నవాజ్‌ను మాత్రం కోరి మరీ ఆపి పార్టీలోకి తీసుకుని ఎంపీని కూడా చేశాడు.

నేతాజీ మిస్టరీని అందరి విశ్వాసం పొందేలా విచారణ చేయటానికి అన్ని అర్హతలూ ఉన్న జస్టిస్ రాధా వినోద్ పాల్‌నేమో నెహ్రూ వద్దనుకున్నాడు. అన్ని అనర్హతలూ ఉన్న షానవాజ్ ఖాన్‌నేమో ఏరికోరి

## షా నవాజ్

ఎంచుకున్నాడు. ఆలస్యం చేస్తే నేతాజీ మనుషులు పాల్ చేత నాన్ అఫీషియల్ విచారణను ఎక్కడ ప్రకటిస్తారో, ఎవరినీ లెక్కచెయ్యని ఆ ముక్కుసూటి మనిషి తమకు ఏమి తంటా తెచ్చిపెడతాడోనన్న కంగారుతో హుటాహుటిన ప్రభుత్వం తరఫున దర్యాప్తు సంఘాన్ని వేసి దానికి చైర్మన్‌గా షా నవాజ్‌ను ప్రకటించారు. తద్వారా ఎదురు పక్షం ఎత్తును తెలివిగా చిత్తు చేశానని నెహ్రూ తలపోశాడు. వ్యక్తిగతంగా తన అంతర్యం మీద, తన ప్రభుత్వ చిత్తశుద్ధి మీద అసలే అనుమానాలు ప్రబలిన సమయంలో విచారణ బాధ్యతను తన కీలుబొమ్మకు అప్పగించటం ఎంత అవివేకమో ఆ మహా పండితుడికి అర్థం కాలేదు.

1955 డిసెంబరు 3న పార్లమెంటులో ప్రధాని నెహ్రూ ప్రకటించింది పూర్తి స్థాయి కమిషన్‌ను కాదు. అది కేవలం ప్రభుత్వం వేసిన ఒక ఎంక్వైరీ కమిటీ. చైర్మన్ షా నవాజ్ ఖాన్ కాక పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నుంచి శంకర్ మైత్ర, బోస్ కుటుంబం నుంచి సుభాష్ అన్న సురేష్ బోస్ త్రిసభ్య సంఘంలో మెంబర్లు. '1945 ఆగస్టు 16న బాంగ్‌కాక్ నుంచి నేతాజీ పయనం మొదలుకొని విమాన ప్రమాదంలో మరణించాడన్న కథనం, తదనంతర పరిణామాలు" దర్యాప్తు చేయటం కమిటీకి నిర్దేశించిన పని. మీడియా కంట పడకుండా విదేశాంగ మంత్రిత్వ శాఖ కనుసన్నల్లో రహస్యంగా పనిచేసి, పై వారు

ఎలా చెపితే అలా మసలి నివేదిక దాఖలు చేయటం దాని డ్యూటీ.

నిజంగా విమాన ప్రమాదం జరిగిందా, ఒక వేళ జరిగితే అందులో నేతాజీ ఉన్నాడా, నిజంగా మరణించాడా, మరణించక పోతే ఏమయ్యాడు, ఎక్కడున్నాడు అన్నవి కావాలనుకుంటే దర్యాప్తు చేసే అవకాశం ప్రకటించిన పరిశీలనాంశాల ప్రకారం 'నేషనల్ ఎంక్వైరీ కమిటీకి ఉన్నమాట నిజం. కాని– "I have no noubt of the fact of Netaji Subhas Chandra Bose's death ... There can be no enquiry about that" ( నేతాజీ సుభాస్ చంద్రబోస్ మృతి విషయంలో నాకు ఎటువంటి సందేహం లేదు. దానిపై ఎలాంటి ఎంక్వైరీ అవసరం లేదు) అని సాక్షాత్తూ ప్రధానమంత్రే (1952 మార్చి 5న) పార్లమెంటులో ఘోషణ చేసిన తరువాత ఆ మృతి నిజమా కాదా అని తరచే సాహసం సర్కారీ కీలుబొమ్మ కమిటీకి సహజంగా ఉండదు.

కమిటీ అంటూ వేశాక కనీసం లోకానికి

# జీ హుజూర్

చూపెట్టుకోవటానికయినా దానిని తన పని తిన్నగా చేసుకొనిచ్చారా? ప్రమాదం గురించి దర్యాప్తు చెయ్యాలంటే ఎవరైనా ప్రమాద స్థలానికి తప్పనిసరిగావెళ్ళాలి కదా? హత్యా స్థలానికి వెళ్లకుండా పోలీసులు హత్యానేరాన్ని దర్యాప్తు చేశామంటే ఆ దర్యాప్తు నివేదికకు ఉండే విలువ ఏమిటి? ఆ మాట హెచ్.వి కామత్ పార్లమెంటులో షా నవాజ్ ఖాన్ మొగం మీదే అడిగాడు. బాంగ్ కాక్, టోక్యోల్లో కూచునే కావలసిన ఆధారాలన్నీ తాను సంపాదించానని షానవాజ్ బదులిచ్చాడు. విన్నవాళ్లు ఫక్కున నవ్వారు.

ఇంతకీ దర్యాప్తు సంఘం వారు విమాన ప్రమాదం జరిగిన తైపేకు ఎందుకు వెళ్ళలేదు? అవసరం లేదని నిజంగా అనుకునా? కాదు. "మేము ఫార్మోసాకు వెళ్ళదలచుకుంటే కావలసిన అన్ని ఏర్పాట్లూ చేయగలమని జపాన్‌వారు ముందుకొచ్చారు. అక్కడికి వెళ్లటం వల్ల ప్రయోజనం ఉండదని కమిటీ ఏకాభిప్రాయానికి వచ్చినందువల్ల మేమే వద్దన్నాం" అని పార్లమెంటుకూ , ఆ తరవాత ఖోస్లా కమిషను ముందూ షానవాజ్ చెప్పింది అబద్ధం. కమిటీ అక్కడికి వెళ్ళాలనే అనుకున్నది. కాని నెహ్రూ ప్రభుత్వం వెళ్లనివ్వలేదు.

తైవాన్ (ఫార్మోసా)కు వెళ్లి ప్రమాద స్థలాన్ని చూడదలచుకున్నట్టు టోక్యోలోని ఇండియన్ ఎంబసీకి షానవాజ్ 1956 మేలో తెలియపరచాడు.. ఆ సంగతి భారత రాయబారి బీఆర్ సేన్ న్యూఢిల్లీకి నివేదించాడు. దానికి భారత విదేశాంగ శాఖనుంచి వచ్చిన జవాబు ఇది:

"Your telegram No.44 May 19. Matter has been placed before Prime Minister. We had to make it clear to Committee in Delhi that it would not be practicable or advisable for them to visit Formosa. The only possible advantage of going there might have been to see entries in hospital registers. ... At the Committee's request we had approached UK High Commissioner here to get this


షా నవాజ్ ఖాన్

information for us...We have considered the matter again and are not in favour of the Committee visiting Formosa...It is unlikely that the Formosan Government will give any facilities. In fact they may put obstacles and suggest degrading conditions. Apart from this, politically this will be very embarrassing for us and might lead to complicating situation."

[Back from Dead , Anuj Dhar ,pp. 91-92]

(మీ మే19 టెలిగ్రాం. ఆ విషయం ప్రధాన మంత్రి ముందు ఉంచారు. ఫార్మోసాను దర్శించటం ఆచరణీయం కాదు. అభిలషణీయం కాదు. ఆ సంగతి దిల్లీలో కమిటీకి మేము స్పష్టం చేసి ఉన్నాం. అక్కడికి వెళ్లటం వల్ల కలిగే ఒకే ప్రయోజనం ఏమిటంటే హాస్పిటల్ రిజిస్టర్లలో ఎంట్రీలను చూడటం ..ఆ సమాచారాన్ని మాకు తెప్పించి పెట్టమని ఇక్కడి బ్రిటిష్ హై కమిషనరును కమిటీ


ఎం.వి.ఆర్. శాస్త్రి

కోరిక మేరకు మేము అడిగాం... ఈ విషయాన్ని మళ్లీ పరిశీలించాం. కమిటీ ఫార్మోసాను దర్శించటం మాకు ఇష్టం లేదు... ఫార్మోసా ప్రభుత్వం కావలసిన సదుపాయాలను ఇస్తుందని అనుకోలేం. వాస్తవానికి వారు అడ్డంకులు పెట్టవచ్చు. అవమానకరమైన షరతులు సూచించవచ్చు. ఇదిగాక, మనకు రాజకీయంగా చిక్కులు వచ్చి పడతాయి. అది సంక్లిష్టమైన పరిస్థితికి దారి తీయవచ్చు.)

దిల్లీ విదేశాంగ శాఖ చేసిన చిత్రణ తప్పని మరునాడే తేలిపోయింది. ఇండియాతో లాంచనపరంగా దౌత్య సంబంధాలు లేకపోయినా ఇండియన్లకు సహాయపడటానికి తైవాన్ అధికారులు ముందుకొచ్చారు. ఆ సంగతి చెప్పినా దిల్లీ ధోరణి మారలేదు. టోక్యోలోని భారత రాయబార కార్యాలయం 1956 మే 28 తేదీన షా నవాజ్‌ఖాన్‌కు శుభవార్తను ఆధికారికంగా తెలియపరచింది ఇలా:

"The Ministry of External Affairs feel after re-consideration of the matter that they would not be in favour of the Commission visiting Formosa.... It is not likely that the Formosan Government would extend any facilities...." (అదే గ్రంథం, పే. 92–93)

("భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ వారు ఈ విషయాన్ని పునఃపరిశీలించిన మీదట కమిషన్ ఫార్మోసా సందర్శనకు అంగీకరించరాదని భావిస్తున్నారు... ఫార్మోసా ప్రభుత్వం ఏ సదుపాయాలనైనా సమకూర్చటం కుదిరే పని కాదు.")

ఏమి కావాలో చెప్పండి బాబూ తప్పక చేస్తామని ఫార్మోసా ప్రభుత్వం ఒక చెంప చెబుతూంటే లేదు లేదు వాళ్లు ఏ సదుపాయాలను ఇవ్వరు. కాబట్టి మీరు అక్కడికి వెళ్లటానికి వీల్లేదు అని దర్యాప్తు సంఘాన్ని నెహ్రూ సర్కారు అడ్డుకోవటం హాస్యాస్పదం కాదా? ప్రమాదం జరిగినదని చెప్పబడే స్థలాన్ని వెళ్లి చూడకుండానే దర్యాప్తును లాగించమని చెప్పటాన్ని బట్టి ఇందులో ఏదో పెద్ద మోసం ఉంది. నెహ్రూ ప్రభుత్వం ఏదో కప్పిపుచ్చాలని చూస్తున్నదని ఎవరికైనా అనుమానం కలగదా?

వీర విధేయ షా నవాజ్ ఖాన్ తనకు వేసిన డ్యూటీకి పూర్తి న్యాయం చేశాడు. 1956 ఏప్రిల్‌లో పని మొదలెట్టి టోక్యోలో కూచుని 60కి పైగా



కరోనా మహమ్మారి సమయంలో పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నెల రోజులకు సరిపడా కరోనా మందులు 6800 కుటుంబాలకి ఉచితంగా ఇచ్చి ఆసరాగా ఉంటూ, కరోనా రోగులకు ఆరోగ్య స్థితిగతులను ప్రతిరోజు తెలుసుకుంటూ వైద్య సదుపాయాలను అందించారు.
షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులకు కరోనా సమయంలో ఉచితంగా భోజనం అందించారు.
ఆ కార్యక్రమం నేటికీ కొనసాగుతుంది.
ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి స్ఫూర్తితో 142 మంది పారిశుద్ధ్య కార్మికులకు పాద పూజ చేసి వస్త్ర దానం చేశారు. పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి - రమాదేవి దంపతులు. సుమారుగా 180 మంది విద్యార్థులకు (10వ తరగతి పూర్తైన విద్యార్థులకు) పుస్తకాలు, స్కాలర్షిప్‌లు ఇస్తూ, వారికి ఆర్థిక సాయమందిస్తూ ఉన్నత విద్యావంతుల్ని చేస్తున్నారు.
మీకు, మీ కుటుంబ సభ్యులకు
శ్రీరామనవమి
శుభాకాంక్షలు
పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి (పివిఆర్) పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు




శ్రీ రాఘవం దశరథాత్మజ మప్రమేయం
సీతాపతిం రఘుకులాన్వయ రత్నదీపం
ఆజానుబాహు మరవింద దళాయతాక్షం
రామం నిశాచర వినాశకరం నమామి।
హిందూ బంధువులందరికి
శ్రీరామనవమి
శుభాకాంక్షలు...
కల్లెం లక్ష్మారెడ్డి
బ్యాంక్ డైరెక్టర్, 9949958406
కొంతం సంపత్‌రెడ్డి
బ్యాంక్ డైరెక్టర్, 9390154369
రావుల మల్లేష్
అడ్వకేట్
భాజపా నాయకులు
నవారు శ్రీనివాస్‌రెడ్డి
భాజపా సీనియర్ నాయకులు
బాలాపూర్, తెలంగాణ.



శ్రీ శుభకృత్ నామ సంవత్సర
ఉగాది
&
శ్రీరామనవమి
&
భారతీయ జనతా పార్టీ
ఆవిర్భావ దినోత్సవ
(ఏప్రిల్ 06)
శుభాకాంక్షలు
మద్ది సబిత రాజశేఖర్ రెడ్డి
రంగారెడ్డి జిల్లా, బీజేపీ అధికార ప్రతినిధి
తడిసిన సురేఖ రాజశేఖర్ రెడ్డి
బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజక వర్గం

సాక్షులను చకచక విచారించి, నాలుగు నెలల్లో పని ముగించాడు. తైహోకులో విమాన ప్రమాదం నిజం, అందులో నేతాజీ మరణం అంతకంటే నిజం, టోక్యోలోని రెంకోజీ బౌద్ధమందిరంలో భద్రపరచినది నేతాజీ చితాభస్మమే అన్నది డబుల్ కరెక్టు అని టోక్యో నుంచి దివ్యదృష్టితో చూసి నిర్ధారించుకున్నాడు. విదేశాంగ శాఖ డిక్టేట్ చేసిన ప్రకారం ఆరు అధ్యాయాలతో 78 పేజీల రెడీమేడ్ రిపోర్టును ఒక ఘోస్టు రైటరు రాయగా దాని మీద సంతకం ఒక్కటి తాను పెట్టాడు. ధర్మ ప్రభువు నెహ్రూ సెప్టెంబరు 11న ఆ లోకోత్తర నివేదికను పార్లమెంటుకు గంభీరంగా సమర్పించాడు. 'కమిటీ వారు చూపించిన ఆధారాలు బోలెడు బలంగా ఉన్నందువల్ల నేతాజీ మృతి చెందినట్టు కమిటీ చేసిన నిర్ధారణను అందరూ అంగీకరించవలె"నని ఆయన విజ్ఞాపన చేశాడు.

నివేదికలో ఉటంకించిన సాక్ష్యాల వరకూ వంక పెట్టవలసింది ఏమీ లేదు. నేతాజీకి చికిత్స చేసిన జపనీస్ డాక్టర్లు, సేవచేసిన నర్సులు, మరణించేవరకు ఆయన పక్కనే ఉన్న హబిబుర్ రహమాన్ ఇచ్చిన వాంగ్మూలాలు బనాయింపు బాపతు కాదు. విమాన ప్రమాదంలో నేతాజీతో పాటు గాయపడి ఆ అస్పత్రిలోనే చికిత్స పొందినవారు, కూలిన విమానం చోదక సిబ్బంది ఇచ్చిన ప్రత్యక్ష సాక్ష్యాల దృష్ట్యా విమాన ప్రమాదం యథార్థతనూ శంకించనవసరం లేదు. ప్రమాద స్థలానికి పోనివ్వకుండా నెహ్రూ ప్రభుత్వమే కమిటీ కాళ్లు కట్టివేసిన సంగతి అప్పటికి

త్రిసభ్య దర్యాప్తుసంఘంలో అసలైన మూడో సభ్యుడు సురేష్ బోస్. ఆయన స్వయానా సుభాస్ చంద్రబోస్ అన్నగారు. ఆయన కూడా కమిటీ నివేదికతో ఏకీభవించి ఉంటే ఏ గొడవా ఉండేది కాదు. ప్రమాదం నిజం.. అందులో మా తమ్ముడి మరణం నిజం అని ఆయన ధ్రువీకరిస్తే కమిటీ రిపోర్టుకు విశ్వసనీయత ఉండేది. బోస్ కుటుంబం, నేతాజీ అనుచరగణం, దేశ దేశాల్లోని కోట్లాది అభిమానులు తమ నేతాజీ ఇకలేడన్న కఠోర వాస్తవాన్ని అంగీకరించి ఉండేవారు. అనవసరపు వివాదం అంతటితో సమసిపోయేది.

బయటి ప్రపంచానికి తెలియదు. ఫార్మోసాతో మన దేశానికి నేరుగా దౌత్య సంబంధాలు లేకపోవటంవల్లే అక్కడికి వెళ్లలేక పోయామని షా నవాజ్ చెప్పినది సామాన్య జనానికి సమంజసంగానే తోచింది. యుద్ధం చివరి దశలో అతడి అనుమానాస్పద నిర్వాకం, దానిపై కోర్ట్ మార్షల్‌కు నేతాజీ ఉత్తర్వు చేసిన విషయం లోకానికి ఇంకా వెల్లడి కాలేదు. ఎర్రకోటలో మిలిటరీ కోర్టు విచారణ జరిపిన ముగ్గురిలో ఒకడు కాబట్టి షా నవాజ్‌ను కూడా ఐఎన్ఎ హీరోగానే యావద్భారతం గౌరవించింది. నేషనల్ ఎంక్వైరీ కమిటీలో ఒక సభ్యుడైన ఎస్ఎన్ మైత్ర పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ప్రతినిధి కాబట్టి అతడి మీద ఎవరికీ ఆక్షేపణ లేదు.

త్రిసభ్య దర్యాప్తుసంఘంలో అసలైన మూడో సభ్యుడు సురేష్ బోస్. ఆయన స్వయానా సుభాస్ చంద్రబోస్ అన్నగారు. ఆయన కూడా కమిటీ నివేదికతో ఏకీభవించి ఉంటే ఏ గొడవా ఉండేది కాదు. ప్రమాదం నిజం.. అందులో మా తమ్ముడి మరణం నిజం అని ఆయన ధ్రువీకరిస్తే కమిటీ రిపోర్టుకు విశ్వసనీ యత ఉండేది. బోస్ కుటుంబం, నేతాజీ అనుచరగణం, దేశ దేశాల్లోని కోట్లాది అభిమానులు తమ నేతాజీ ఇకలేడన్న కఠోర వాస్తవాన్ని అంగీకరించి ఉండే వారు. అనవసరపు వివాదం అంతటితో సమసిపోయేది.

కాబట్టి ఎంక్వైరీ ప్రక్రియ మొత్తానికీ కీలకం సురేష్ బోస్ ఐచ్ఛిక ఆమోదం పొందటం. నేతాజీకి సంబంధించి తన నడవడి మీద జనంలో ముసిరిన అనుమానాలను తొలగించుకోవటానికి రాజకీయ స్వార్థ దృష్టితో చూసినా సురేష్ బోస్ సహకారం నెహ్రూకు అత్యవసరం. కాని తాను కావాలని పిలిచి కమిటీలో చేర్చిన బోస్ సోదరుడికి కూడా తన పెద్దమనిషి తరహా మీద నెహ్రూ నమ్మకం కలిగించలేకపోయాడు.

జాతీయ దర్యాప్తు సంఘంలో తనను చేర్చటానికి ఆమోదం తెలిపిన వెనువెంటనే సురేష్ బోస్ ప్రధాని నెహ్రూకు ఒక సూచన చేశాడు. ఒక ప్రశ్న వేశాడు. సూచన ఏమిటంటే – ప్రధానంగా న్యాయ విచారణకు సంబంధించిన కమిటీ బాధ్యత


# VIJNANA VIHARA

**RESIDENTIAL SCHOOL**

(Affiliated to C.B.S.E., New Delhi)

**GUDILOVA** - 531173, Visakhapatnam Dist

vv_rs@yahoo.com

**ADMISSIONS INTO CLASSES V TO IX & XI**

**Vijnana Vihara Residential School** started in 1980 believes that education is not only the information but also the life-giving, man-making, character building, assimilation of ideas which goes as a long way in the personality development of a child. It offers instruction from standard V to XI. Now **Admissions are open for classes V to IX. For class XI** the courses offered are **M.P.C., Bi.P.C., M.Bi.P.C** and are residential, **M.E.C., H.E.C** are non-residential for the students around. Admissions are strictly based on the previous academic results.For more information contact 8106244224.

**SECRETARY**

వహించటానికి ఏ రకమైన ప్రావీణ్యం లేని షా నవాజ్ స్థానంలో జస్టిస్ రాధా వినోద్ పాల్‌ను అధ్యక్షుడుగా నియమించమని.

దానికి నెహ్రూ సొంపైన జవాబు ఇచ్చాడు. వార్ క్రిమినల్స్ విచారణల సందర్భంలో జపాన్ పట్ల అనుకూలత చూపిన రాధా వినోద్ పాల్‌ను అధ్యక్షుడుగా నియమించటం అమెరికా వంటి దేశాలకు ఇష్టం ఉండకపోవచ్చు. కాబట్టి కుదరదు అని. స్వతంత్ర భారత ప్రభుత్వం నియమించే జాతీయ కమిటీకి అధ్యక్షుడి ఎంపికకు అమెరికా ఇష్టానిష్టాలతో పని ఏమిటో ఆయనకే తెలియాలి.

ఇక బోస్ వేసిన ప్రశ్న ఏమిటంటే – అమెరికా, దాని మిత్రరాజ్యాలు రూపొందించిన వార్ క్రిమినల్స్ జాబితాలో సుభాస్ చంద్రబోస్ పేరు ఉన్నదా? ఉన్న పక్షంలో– ఒకవేళ ఆయన భారత గడ్డపై కనపడి, ఆయనను విచారణ నిమిత్తం తమకు అప్పగించమని మిత్ర రాజ్యాలు అడిగితే అప్పగించబోమని చెప్పే వీలు భారత ప్రభుత్వానికి ఉన్నదా– అని.

యుద్ధ నేరస్తుల జాబితాలో నేతాజీ పేరు గురించి అమెరికానుగానీ, మరే దేశాన్నిగానీ మేము అడగం. ఎందుకంటే – నేతాజీ బహుశా మరణించాడు కదా అని వారు అనవచ్చు. ఏమైనా ఈ విషయంలో మేమైతే ఏమీ చేయబోం – అని దానికి నెహ్రూజీ విచిత్ర సమాధానం.

కమిటీ విచారణ పని మీడియాకు తెలియకుండా రహస్యంగా జరగాలని ప్రభుత్వం చెప్పగా – దర్యాప్తు వైనాలను షా నవాజ్ తనకు ఇష్టులైన పత్రికల వారికి లీక్ చేయసాగాడు. అది సురేష్ బోస్‌కు నచ్చలేదు. దానిపై ప్రధానమంత్రికి ఫిర్యాదు చేశాడు. అప్పటినుంచీ షా నవాజ్ అతడి మీద కసి పెంచుకున్నాడు. నేతాజీ సోదరుడనే కారణంవల్ల టోక్యోలో మీడియా సురేష్‌కు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వటం షా నవాజ్ సహించలేక




పోయాడు. 'చైర్మన్‌ను నేను. నాతో మాట్లాడండి."అని జపాన్ జర్నలిస్టులను కసురుకున్నాడు.

ప్రధానమంత్రి ఆజ్ఞ ప్రకారం జపాన్‌లోనే కొద్దిమంది సాక్షులను విచారించి రిపోర్టు రాద్దామంటే సురేష్ ఒప్పుకోలేదు. తనకు కావలసిన రీతిలో సాక్ష్యం ఇవ్వరనుకున్నవారికి అధ్యక్షుడు అవకాశం నిరాకరించటం, కొంతమంది సాక్ష్యులను గందరగోళానికి గురిచేసి ఇచ్చిన సాక్ష్యాలను తనకు కావలసిన రీతిలో సవరింపజేయటం, కొందరు సాక్షులు చెప్పినది కాకుండా– వారిచేత తాను చెప్పించాలనుకున్నది చెప్పినట్టుగా రికార్డు చేయటం సురేష్ బోస్‌కు నచ్చలేదు.

సాక్షుల విచారణ పని అయ్యాక ఇంతకీ మీరేమంటారు అని బోస్‌ను షా నవాజ్ అడిగాడు. రికార్డు చేసిన సాక్ష్యాలను, ఎగ్జిబిట్లను సాకల్యంగా చూడనిదే అభిప్రాయం తెలపటం కుదరదని సురేష్ చెప్పాడు. అరకొర సాక్ష్యాలు ఆధారంగా విమాన ప్రమాదాన్ని, నేతాజీ మృతిని, పార్థివకాయ దహనాన్ని ధృవీకరించటానికి తాను ఒప్పుకోనని అతడు నిష్కర్షగా చెప్పాడు. అయితే మీరు విడిగా రిపోర్టు ఇచ్చుకోండి అన్నాడు అధ్యక్ష మహోదయుడు. 'అలాగే ఇస్తాను. మొత్తం సాక్ష్యాలు, ఇతర రికార్డుల కాపీలు నాకు అందజేయండి 'అని అడిగాడు సురేష్ బోస్. అది సమంజస మైన డిమాండు. కాని షా నవాజ్ కచ్చకొద్దీ అతడికి ఏ రికార్డూ అందజేయలేదు. పైగా రెండు రోజుల్లో రిపోర్టు కావాలని తొందర పెట్టాడు. ఆ గడువు కాస్తా కాగానే సురేష్ బోస్‌ను వదిలేసి మిగతా ఇద్దరి అభిప్రాయంగా కమిటీ రిపోర్టును ప్రభుత్వానికి అందజేశాడు.

షా నవాజ్‌కు బుద్ధి లేకపోతే అన్నీ తెలిసిన నెహ్రూ బుద్ధి ఏమైంది? సురేష్ బోస్ అసమ్మతి రిపోర్టును విడిగా తెప్పించి అది అందాకే తదుపరి చర్య తీసుకోవాలన్న వివేకం ప్రధానమంత్రి కనపరచాడా? అతడితో మాట్లాడి సముదాయించి బహిరంగ వివాదాన్ని నివారించేందుకు కనీసం ప్రయత్నమైనా చేశాడా? లేదు. "మూడో మెంబరు సురేష్ బోస్ రిపోర్టు మీద సంతకం చెయ్యలేదు. పక్షం రోజులు గడువు ఇచ్చినా డిసెంటు రిపోర్టును దాఖలు చెయ్యలేదు. కమిటీ రిపోర్టుతో అతడు ఎంతవరకు ఏకీభవిస్తాడో తెలియదు. అతడి ప్రవర్తన చూస్తే మొత్తం మీద కమిటీ రిపోర్టు తనకు ఇష్టం లేదని మాత్రం చెప్పగలను. సేకరించిన సవిస్తర సాక్ష్యాలన్నీ చూశాక కూడా బుద్ధి లేనివాడెవడైనా కమిటీ అభిప్రాయాన్ని అంగీకరించను పొమ్మంటే ఏమి చేస్తాం?" అని పార్లమెంటులో ప్రధాని నెహ్రూ ఉవాచ.

దాంతో సహజంగానే సురేష్ బోస్‌కు చిర్రెత్తింది. షా నవాజ్ తప్పుడు చేతలనూ, చేష్టలనూ, అతడికి వత్తాసుగా ఉన్న ప్రధానమంత్రి కుత్సితాన్ని ఏకిపారేస్తూ అసమ్మతి రిపోర్టును ప్రకటించాడు. అప్పటి ఆవేశంలో 'అసలు ప్రమాదం జరగనే లేదు. నేతాజీ మరణించనే లేదు. ఆ చితాభస్మం నేతాజీది కాదు' అనేది తన అభిప్రాయంగా Dissentient Report లో ప్రకటించాడు.

స్వయానా నేతాజీ తోడబుట్టినవాడే అలా అన్నాక ప్రజలు సహజంగా ఆయన మాటే నమ్మారు. నెహ్రూ నగుబాటు పాలయ్యాడు.

మిగతా వచ్చేవారం





మా ప్రియమైన పి.వి.టి మార్కెట్ వినియోగదారులకు, వ్యాపారస్తులకు & శ్రేయోభిలాషులకు
శ్రీ శుభకృత్ నామ సంవత్సర ఉగాది & శ్రీరామనవమి శుభాకాంక్షలు
Padmavamshi Handlooms & Textile Market, Kothapet, Hyd
PVT Market
వస్త్ర తయారీదారుల నుండి కస్టమర్లకు నేరుగా వస్త్రాలు
అందించే ఏకైక సకుటుంబ వస్త్ర ప్రపంచం
* కంచి * గద్వాల * పోచంపల్లి * పట్టుహైఫ్యాన్సీ
* చేనేత చీరలు * ఖాదీ షూటింగ్ షర్టింగ్స్
* హోమ్‌ఫర్నిషింగ్స్ * హ్యాండీక్రాఫ్ట్స్ * బ్లౌజ్‌మ్యాచింగ్స్
* ఫ్యాన్సీ ఫ్యాబ్రిక్స్ * హౌసరీస్ * జ్యువెలరీ * టైలరింగ్
* లేడీస్ ఫ్యాన్సీ * ఉమెన్స్‌వేర్ * కిడ్స్‌వేర్ * మెన్స్‌వేర్
ప్రత్యేక తగ్గింపు ధరలలో...
365 రోజులు తెరిచి ఉంచబడును
సకుటుంబ వస్త్ర ప్రపంచం
1,75,000 చ.అ.వైశ్యాల్యంతో తెలంగాణలోనే అతి పెద్ద టెక్స్‌టైల్ షాపింగ్ కాంప్లెక్స్ సువిశాలమైన కారు పార్కింగ్, వస్త్ర ఉత్పత్తిదారుల విక్రయ కేంద్రం
270 దుకాణముల సకుంటుంబ ఆధునిక వస్త్ర సముదాయం
PVT MARKET
పి.వి.టి మార్కెట్‌కు బ్రాంచీలు లేవు
పద్మవంశీ హ్యాండ్లూమ్ & టెక్స్‌టైల్స్ మార్కెట్
కొత్తపేట 'X' రోడ్, హైదరాబాద్ - 35, Ph: 24055023




రామాయ రామభద్రాయ రామచంద్రాయ వేధసే
రఘునాథాయ నాథాయ సీతాయాః పతయే నమః
శ్రీరామనవమి
శుభాకాంక్షలతో..
వంగేటి లక్ష్మారెడ్డి
విఎల్ఆర్ బిల్డర్స్ & డెవలపర్స్, బాలాపూర్




రామాయ రామభద్రాయ రామచంద్రాయ వేధసే
రఘునాథాయ నాథాయ సీతాయాః పతయే నమః
శ్రీరామనవమి
శుభాకాంక్షలతో..
NADIKUDA YADAGIRI
EX SARPANCH BADANGPET EX INDIAN AIR FORCE
BJP STATE CO-CONVENOR MBC MORCHA (OBC)


మీకు, మీ కుటుంబ సభ్యులకు..
శ్రీరామనవమి
శుభాకాంక్షలు
&
భారతీయ జనతా
పార్టీ ఆవిర్భావ దినోత్సవ
శుభాకాంక్షలు
కూన శ్రీశైలం గౌడ్
మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు

# హిందూ సంఘటనే సంఘ్ లక్ష్యం!

ఇందూర్ నగరంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాల మైదానంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది, నగర్ శారీరక ఉత్సవ కార్యక్రమంలో స్వయంసేవకుల శారీరక విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన ఆర్ఎస్ఎస్ అఖిల భారత కార్యకారిణి సదస్యులు వారణాసి రామ్‌మాధవ్ మాట్లాడుతూ విశ్వమానవ సౌభ్రాతృత్వానికి హిందుత్వమే ఆధారమన్నారు. ప్రస్తుత సమాజంలో కొన్ని రాజకీయ ప్రేరేపిత విచ్ఛిన్న శక్తులు హిందుత్వం పట్ల పనిగట్టుకుని గందరగోళం సృష్టించే పనిలో ఉన్నాయని, ఈ శక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. దేశహితం కోసం ఆలోచించే వ్యక్తులను నిత్య శాఖ యోజన ద్వారా నిర్మాణం చేయడమే సంఘ పని అన్నారు. ప్రపంచంలో ఎన్నో సంస్థలు ఆవిర్భవించాయి. సిద్ధాంత లోపం కారణంగా చాలావరకు కనుమరుగయ్యాయి. కానీ ఆర్ఎస్ఎస్ మాత్రం హిందూ సంఘటితమే లక్ష్యంగా గత 97 సంవత్సరాలుగా నిర్విరామంగా కృషిచేస్తూ శతాబ్దికి చేరువైందన్నారు.








ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ శివశంకర్ (రిజిస్ట్రార్, తెలంగాణ యూనివర్సిటీ), మాననీయ జిల్లా సంఘచాలక్ కాపర్తి గురుచరణం, మాననీయ నగర సంఘచాలక్ తిరుక్కోవళ్లూరు శ్రీనివాస్ పాల్గొన్నారు. 550 మంది స్వయంసేవకులు గణవేష్ ధరించి కార్యక్రమంలో పాల్గొన్నారు. 280 మంది శారీరక ప్రదర్శన ఇచ్చారు. 1850 మంది హిందూ బంధువులు (మొత్తం 2400) పాల్గొన్నారు.

**ఇందూర్ శాఖా వార్షికోత్సవాల నివేదిక:**

నగర శారీరక ఉత్సవం తయారీలో భాగంగా 16 జనవరి, 2022 నుండి ఇందూర్ నగరంలోని 23 శాఖలలో (23 బస్తీలు) శాఖా వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో 326 మంది గణవేష్‌ధారి స్వయంసేవకులు పాల్గొన్నారు. ఇందులో 10 బాల శాఖలు, 11 తరుణ శాఖలు, 2 ప్రౌఢ శాఖలు పాల్గొనడం విశేషం. వివిధ స్థలాల్లో జరిగిన ఈ కార్యక్రమాలకు మొత్తం 1521 మంది హిందూబంధువులు హాజరయ్యారు.

బాల, తరుణ స్వయంసేవకుల శారీరక ప్రదర్శనలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. దండ, నియుద్ధ, ఆసన్, సమత వంటి ప్రదర్శనలే కాక జట్టు భావనను పెంపొందించే మానవ పిరమిడ్ల నిర్మాణం, ప్రాచీన యుద్ధవిద్య కర్రసాము ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రౌఢ స్వయంసేవకులు కూడా ఉత్సాహంగా, తరుణ స్వయంసేవకులకు ధీటుగా శారీరక ప్రదర్శనల్లో పాల్గొనడం మరో విశేషం. శ్రీరామ్, లవకుశ, భగత్‌సింగ్, శివాజీ శాఖలలో బాల, తరుణ స్వయంసేవకులు ఘోష్ ప్రదర్శనలో పాల్గొన్నారు.

కార్యక్రమ యోజన, ఏర్పాట్లు, నిర్వహణ విషయంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేశాయి. స్థానికంగా లభ్యమయ్యే వనరులను సమకూర్చుకుని తక్కువ ఖర్చుతోనే కార్యక్రమాలను నిర్వహించారు. జనవరి 16న శ్రీరామ్ శాఖ వార్షికోత్సవంతో ప్రారంభమైన ఈ ఉత్సవాలు రెండు నెలల వ్యవధిలో నగరంలోని 23 శాఖలు వార్షికోత్సవాలను పూర్తిచేసుకున్నాయి.

**స్వయంసేవకుల్లో స్ఫూర్తినింపేందుకు..**

ఆజాదీ కా అమృత మహోత్సవ కార్యక్రమంలో భాగంగా స్వయంసేవకులలో దేశభక్తి నిర్మాణానికై శాఖలో మహనీయుల జయంతులు, శోభాయాత్రలు నిర్వహించారు. స్వదేశీ భావన, ధర్మ జాగరణ, పర్యావరణ పరిరక్షణ వంటి సామాజిక అంశాలకు సంబంధించి స్వయంసేవకులు బస్తీలోని ప్రజలకు చైతన్యం కలిగించారు. స్వయంసేవకుల కుటుంబాలతో పాటు బస్తీలోని ఇతర కుటుంబాలతో కుటుంబ సమ్మేళన కార్యక్రమాలను ఏర్పాటుచేశారు. శాఖ సహల్ (విహార యాత్రలు) ఏర్పాటు చేసి స్వయం సేవకుల్లో ఉత్సాహం నింపారు.

నగరంలోని స్వయంసేవకులందరి కృషి కారణంగా వార్షికోత్సవాలు విజయవంతంగా ముగిశాయి. కరోనా దృష్ట్యా గత రెండు సంవత్సరాలుగా పూర్తిస్థాయిలో ఇటువంటి కార్యక్రమాలు జరగలేదు. సుదీర్ఘకాలం తర్వాత నిర్వహించిన ఈ ఉత్సవాల్లో స్వయంసేవకులందరూ రెట్టించిన ఉత్సాహంతో పాల్గొన్నారు. ★

# ఆయన జీవితం ఎవరికైనా ప్రేరణే!

## 'స్ఫూర్తి ప్రదాత శ్రీ సోమేపల్లి సోమయ్య' పుస్తక ఆవిష్కరణ సభలో ఉపరాష్ట్రపతి



**హైదరాబాద్:** భారతీయులు ఇప్పటికైనా బానిస భావాల నుంచి బయటపడాలనీ, అందుకు స్వర్గీయ సోమేపల్లి సోమయ్య వంటివారి జీవిత చరిత్రలు ప్రేరణ ఇస్తాయనీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు స్పష్టం చేశారు. సోమయ్య కార్యదీక్ష, నిరాడంబరత, ప్రేమ, వాత్సల్యం ఎదుటివారి మీద బలమైన, సానుకూల ముద్ర వేస్తాయని ఆయన అన్నారు. మార్చి 26న కేశవ విద్యాసంస్థల ప్రాంగణం (నారాయణగూడ)లోని పటేల్ హాలులో 'స్ఫూర్తి ప్రదాత శ్రీ సోమయ్య' పుస్తకాన్ని వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు (సం. పులుసు గోపిరెడ్డి, కె.శ్యామ్‌ప్రసాద్). హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత సంఘచాలక్ బూర్ల దక్షిణామూర్తి కూడా వేదికను అలంకరించారు.

మూడు దశాబ్దాల పాటు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆంధ్ర ప్రాంత ప్రచారక్‌గా, ఆరేళ్ల దక్షిణ భారత సేవా ప్రముఖ్‌గా విశేష సేవలు అందించిన సోమయ్య జీవిత చరిత్రను ఈ పుస్తకం అందించింది.

జన్మనిచ్చిన తల్లిదండ్రుల తరువాత తాను తలుచుకునే వ్యక్తులు ఇద్దరని, ఒకరు సోమయ్య, రెండు భోగాది దుర్గాప్రసాద్ అని వెంకయ్య చెప్పారు. వారి నుంచి తాను వ్యక్తిగతంగా పొందిన ప్రోత్సాహం ఎంతో ఉందని అన్నారు. జాతీయ భావాలు, దేశభక్తి, వ్యక్తిత్వం తనకు ఆర్ఎస్ఎస్ నుంచే వచ్చాయనీ, ఈ సంగతి ఎప్పటికీ చెబుతాననీ ప్రకటించారు. ఒక వ్యక్తికి జీవితంలో ప్రేరణ, మార్గదర్శనం అత్యంతా వశ్యమనీ, అవి తాను సోమయ్య, భోగాదిల నుంచి స్వీకరించానని ఉపరాష్ట్రపతి చెప్పారు. దేశ రక్షణే సర్వ శ్రేష్ఠ కార్యమని చెప్పే భావన భారతంలో కనిపిస్తుందని, అలా భావించిన వారే సోమయ్య అని వెంకయ్య చెప్పారు. దేశమంటే – ఇక్కడి చరిత్ర, ఇక్కడ పుట్టిన మహనీయులు, అన్ని వర్గాల ప్రజలేనని వీరిని స్మరించుకోవాలని అన్నారు. అలాగే ధర్మరక్షణ కూడా చేసుకోవాలని చెబుతూ, ఇలాంటి స్ఫూర్తిని సోమయ్య ఎందరిలోనో నింపి సంస్థకు అందించారని అన్నారు. దేశం కోసం పనిచేసిన వారి గురించి రేపటి తరాలకు తెలియ చేయవలసిన బాధ్యత మనమీద ఉంది. బానిస భావాల నుంచి విముక్తం కావడానికి కస్తూర్ రంగన్ సిఫారసులు మేరకు రూపొందించిన విద్యావిధానం ఉపకరిస్తుందని ఉపరాష్ట్రపతి అన్నారు. కొత్త విద్యావిధానం భారతీయ విద్యను ప్రోత్సహిస్తుందని, ఇందులో రాజకీయం ఏమీ లేదని చెప్పారు. అలాగే ఎవరూ వారి మాతృభాషను మరచిపోరాదని అన్నారు. వ్యక్తి కంటే దేశం గొప్పదన్న భావనను పెంచాలని, ఇందుకు సోమయ్య జీవితం, కృషి ఎంతో ఉపకరిస్తాయని అన్నారు. చెడుచేసిన వారికి కూడా మంచి చేయాలన్న ఉన్నత ఆదర్శం కలిగిన వ్యక్తి సోమయ్య అని వెంకయ్య గుర్తు చేసుకున్నారు. మంచి పనినీ, గొప్ప పనినీ నిర్వర్తించినప్పుడు అనేక పరీక్షలు ఎదురవుతాయని, సోమయ్య జీవితంలోను ఇలాంటి పరీక్షలు ఎదురైనాయని వెంకయ్య చెప్పారు. సోమయ్యది ఆదర్శవంతమైన జీవితమనీ, తుది క్షణం వరకు దేశం కోసమే పాటుపడిన జీవితమనీ సోమయ్య జీవిత గాథను నేటి యువతరానికి అందించి, దాని ప్రేరణతో వారంతా దేశ నిర్మాణ కార్యక్రమంలో భాగస్వాములయ్యేటట్టు చేయాలని వెంకయ్య కోరారు. ఇంతటి ఉత్తమ గ్రంథం వెలువరించినందుకు, తన చేతనే ఆవిష్కరింపచేసినందుకు నవయుగ భారతికి ఉపరాష్ట్రపతి ధన్యవాదాలు తెలిపారు.

రెండు తెలుగు రాష్ట్రాలలో సంఘ విస్తరణకు మూల కారకులు సోమయ్యేనని ఆర్ఎస్ఎస్ అఖిల భారత కార్యకారిణి సదస్యులు వి. భాగయ్య చెప్పారు. ఆయన గొప్ప దూరదృష్టి కలిగిన వారనీ, ఆయన ఎంపిక చేసిన స్వయంసేవకులు ఎందరో ముందు వరసలో ఉండి సంఘ విస్తరణకు దోహదపడడమే ఇందుకు నిదర్శనమని భాగయ్య గుర్తు చేసుకున్నారు. 'నాయనా!' అంటూ పితృవాత్సల్యంతో పలకరిస్తూ, ఎదుటివారు చెప్పేది ఓపికగా వినే లక్షణం ఆయనలో ఉండేదని భాగయ్య చెప్పారు. కాలానుగుణంగా, పరిస్థితులను అర్థం చేసుకుంటూ ముందుకు వెళ్లే లక్షణం వారిలో ఉండేదని, ఒకసారి విశాఖపట్నంలో ఆర్ఎస్ఎస్ సమావేశాలు హోటల్‌లో నిర్వహించ వలసి వస్తే, అందుకు ఆయన అడ్డు చెప్పలేదని భాగయ్య గుర్తు చేసుకున్నారు. సోమయ్య మీద కమ్యూనిస్టులు భౌతికదాడులకు దిగినా వెనుకంజ వేయకుండా సంఘ విస్తరణకు పాటు పడిన సంగతి చిరస్మరణీయమని భాగయ్య చెప్పారు. ఆయన ఉపన్యాసాలు కూడా ప్రత్యేకమైనవనీ, ఒక్క ఆంగ్లపదం ఉపయోగించకుండా చక్కని తెలుగులోనే ప్రసంగించేవారని, ఆయన గొప్ప మేధావి అని భాగయ్య గుర్తు చేసుకున్నారు. ఇంతకు ముందు ఆయన జీవితం మీద ఒక పుస్తకం వెలువరించినా ఇంకొంచెం సమాచారంతో ఇప్పుడు ఈ పుస్తకం ప్రచురించామని చెప్పారు. సోమయ్య జీవితం ఒక అగ్నిజ్వాల వంటిదనీ, అది మనందరికీ ఆదర్శంగా, వెలుగు బాటను చూపేదిగా ఉండాలనీ అన్నారు.

మొదట నవయుగ భారతి ప్రచురణల సంస్థ కార్యదర్శి నేతి క్షీరసాగర్ స్వాగతం చెప్పారు. సభాధ్యక్షులు, నవయుగ భారతి అధ్యక్షులు బాలేంద్ర పొట్లూరి అతిథులను పరిచయం చేశారు. నవయుగ భారతి సంపాదకులు డాక్టర్ వడ్డి విజయసారథి సంస్థ కార్యకలాపాల గురించి, ఇటీవలి ప్రచురణల గురించి వివరించారు.

సభా కార్యక్రమానికి ముందు కుమారి శుభాన్విత (బీడీఎస్) ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన రమణీయంగా ఉంది. ★

కథ

# ఆత్మసఖుడు

పాణ్యం దత్తశర్మ

ఉదయం ఏడున్నర గంటలు దాటుతోంది. శ్రీపతి ఇంకా నిద్రలేవ లేదు. అప్పటికే నర్మద పూజ కూడా పూర్త యింది. బెడ్ రూంలోకి వెళ్లి భర్తను కుదిపి లేపింది.

"ఈరోజు ఆఫీసుకు తొందరగా వెళ్లాలన్నారుగా! లేవండి మరి! మళ్లీ లేటయిందని హడావుడి పడతారు."

బద్ధకంగా లేచి ఆవలించాడు శ్రీపతి. బాత్ రూంకి వెళ్లి బ్రష్ చేసుకొని వచ్చాడు. హాల్లో సోఫా మీద కూర్చుని ఇంగ్లిషు దినపత్రిక చదువుతూండగా కాఫీ గ్లాసు తెచ్చి చేతికిచ్చింది నర్మద.

ఒక గుక్క తాగి ముఖం చిట్లించాడతను "డికాక్షన్ ఎక్కువయింది. కొంచెం పాలు కలుపు" అన్నాడు.

ఏదో ఒకటి అంటాడని తెలిసే అక్కడే ఉందామె. లోపలికి వెళ్లి కొద్దిగా పాలు కలుపుకొని వచ్చింది.

"పాలు వేడిగా లేవా? ఇది చల్లగా ఏడ్చింది చూడు" అన్నాడు.

మళ్లీ కాఫీ వేడి చేసి తెచ్చిచ్చింది. దాన్ని తాగుతూ ఏమీ కామెంట్ చేయలేదు. అంటే వంక పెట్టడాని కేమీ దొరకలేదని అర్థం. కాఫీ తాగడం పూర్తయిన తర్వాత అన్నాడు–

"పెళ్లయి ముప్పై ఏళ్లు కావస్తున్నా ఫిల్టర్ కాఫీ సరిగ్గా కలపడం రాలేదు"

నర్మద నవ్వింది. "ఏమోనండీ! ఎలా కలిపినా ఏదో ఒకటి ఎక్కువో తక్కువో అవుతుంది. ఇన్‌స్టంట్ కాఫీ మీరసలు తాగలేరు ఏం చేద్దాం" అన్నదామె.

"మీ ఆడవాళ్లకు చేసే పనిమీద ఏకాగ్రత ఉండదు"

"అందర్నీ అంటారెందుకు? మీ చెల్లెలు బ్రహ్మాండంగా కాఫీ కలుపుతుందని పొగుడు తుంటారు కదా!"

"అది బంగారు తల్లి. అందుకే దానికి ఎక్సెప్షను"

"సర్లెండి. ఇది రోజు ఉన్నదే గాని టిఫినేం చెయ్యమంటారు?"

"నీవేమనుకుంటున్నావు?"

"నేననుకుంటే సరిపోతుందా? మీకేం కావాలో చెప్పండి?"

"దోసె పిండి మిగిలిందన్నావుగా! దాంట్లో పచ్చిమిర్చి, పచ్చికొబ్బరి, అల్లం గ్రైండ్ చేసి కలిపి, గుంట పొంగణాలు చేయి"

"మరి లంచ్ బాక్స్‌లోకి?"

"చపాతీలు చేసి, ఏదైనా ఆకుకూర ఉంటే ముద్దకూర చేసివ్వు"

"అమ్మయ్య ఈ రోజుకు వ్యవహారం తేలింది" అనుకుంటూ వంటింట్లోకి వెళ్లిందామె.

శ్రీపతి స్నానం చేసి వచ్చి డ్రస్ చేసుకున్నాడు. నర్మద ఒక ప్లేటులో ఐదారు గుంట పొంగణాలు వేసుకుని డైనింగ్ టేబుల్ మీద పెట్టి భర్తను పిలిచింది.

అతను వచ్చి కూర్చుని "చట్నీ చెయ్య లేదెందుకు?" అని అడిగాడు.

"మీరే గదా మునుపొకసారి గుంట పొంగణాలకు చట్నీ అవసరం లేదన్నారు" అన్నదామె.

"అప్పుడంటే, జీవితాంతం అవసరం లేదని అర్థమా! ఏమాత్రం వీలున్నా పని తగ్గించుకోవాలని చూస్తూంటావు"

"అలా అనుకునే దాన్నయితే ఇన్ని రకాలు మీకు చేసిపెట్టగలిగేదాన్నే కాదు"

"మహా చేస్తున్నావులే. మొగుడికి టిఫిన్, భోజనం పెట్టడం కూడా దేశాన్నుద్ధరించినట్లు ఫీలవుతావు"

"సర్లెండి. ఈ రోజుకు తినండి దయచేసి"

శ్రీపతి పొంగణాలు తినసాగాడు. వాటి రుచి అద్భుతంగా ఉంది. కానీ ఆ మాట అనడతడు. ఏమీ అనలేదంటే బాగున్నాయని అర్థం.

తిన్న తర్వాత, మందుల బాక్స్ తెచ్చి, షుగర్ టాబ్లెట్. బి.పి. టాబ్లెట్ తీసి అతని అరచేతిలో పెట్టి, గ్లాసుతో నీళ్లిచ్చింది. తొమ్మిదిన్నరకు ఒక బాక్సులో మూడు చపాతీలు, కొయ్యగూర కుర్మా వేరే బాక్స్‌లో వేసి లంచ్‌బ్యాగ్‌లో పెడుతూండగా.. 'స్టీలు బాక్సుల్లో పెడుతున్నావెందుకు! అదేపనిగా టప్పర్ వేర్ బాక్సులు తెచ్చానుగా!" అన్నాడు చిరాకు పడుతూ.

"అవి సమయానికి కనబడలేదండీ!" అన్నదామె గిల్టీగా ఫీలవుతూ..

"యాభై ఏళ్లు దాటుతున్నాయి. బాధ్యత మాత్రం తెలియడం లేదు" అన్నాడు కోపంగా.

శ్రీపతి ఆఫీసుకు వెళ్లిపోయాడు. ఎంత శ్రద్ధగా అన్నీ సమకూర్చినా ఒక్క మంచిమాట రాదతని నోట. నర్మదకు తన చిన్నతనంలో చందమామలో చదివిన "దోషైకదృక్కు" అన్న కథ గుర్తుకొచ్చింది. తానూ టిఫిన్ తిని, 'ఈటీవీ సినిమా'లో బ్లాక్ అండ్ వైట్ సినిమా సారంగధర వస్తూంటే చాలాసేపు చూసింది. తర్వాత వాషింగ్ మిషన్లో బట్టలు వేసింది. రాత్రి భోజనంలోకి ఏం చేయమంటారో ఈయన అనుకుంటూ కాసేపు నడుం వాల్చింది.

ఒంటిగంటన్నరకు శ్రీపతి ఫోన్ చేశాడు.

"హలో! పడుకుని ఉన్నావా? ఏమిటి ఆ చపాతీలు జింక చర్మంలా చేశావు. కొంచెం నూనె ఎక్కువ వేసి మెత్తగా చేయొచ్చుగా! ఆ కూర కూడా అలాగే తగలడింది. తినలేక చచ్చాను."

"మీకు లిపిడ్ ప్రొఫైల్‌లో ట్రైగ్లిసరాయిడ్స్ చాలా ఎక్కువగా ఉన్నాయని డాక్టరు నూనె తగ్గించమన్నాడని..."


"డాక్టరన్నాడు, నేననలేదు కదా! ఎప్పుడో చస్తామని ఇప్పట్నించే నోరు కట్టుకొని కూర్చోమంటే ఎలా?"

"............"

"సర్లే హాయిగా పడుకో"

లంచ్ తర్వాత భార్యకు ఫోన్ చేసి వంటకాలను విమర్శించిన తర్వాత శ్రీపతికి రిలీఫ్‌గా ఉంటుంది. ఆఫీసు పనిమీద ఏకాగ్రత కుదురుతుంది కూడా! భార్య అనేది చేసి పెట్టడానికే ఉంది. అయినా ఎవరికోసం చేస్తుంది! అని అతని అభిప్రాయం. ఆమె మీద ప్రేమ లేదా అంటే ఉంది. దాన్ని బయటపెట్టడు. పురుషాధిక్య సమాజానికి ప్రతినిధి అతడు.

వాళ్లకు ఒక్కతే కూతురు. పెళ్లయింది. ఆ



అమ్మాయి పేరు శర్మిష్ట. అందరూ సగటు తెలుగువారిలాగే, బి.టెక్ తర్వాత యు.ఎస్.లో ఎమ్.ఎస్. చేసిందా అమ్మాయి. అల్లుడు జయకాంత్ కూడా అదే చేసి, అమెరికాలో స్థిరపడ్డారు. వారికో అబ్బాయి తేజ. మూడేళ్లవాడు. రెండు మూడేళ్లకొకసారి ఇండియాకొచ్చి అందర్నీ చూసి పోతుంటారు.

శ్రీపతి కింకా నాలుగేళ్లు సర్వీసుంది. ఒక కేంద్ర ప్రభుత్వ సంస్థలో ఉన్నతాధికారి. డి.డి. కాలనీలో స్వంత ఇండిపెండెంట్ ఇల్లు పదిహేనేళ్ల క్రితమే కట్టుకున్నారు. కారుంది. నర్మదకు యాభై రెండు. వారిది పెద్దలు కుదిర్చిన వివాహమే. నిరంతరం భార్య చేసిన పనులకు వంకలు పెట్టడం తప్ప, అతనికి దురలవాట్లు ఏమీ లేవు. కెరీర్‌లో కూడా సమర్థుడని పేరు. బంధు వర్గాలలో, భార్యను సతాయిస్తాడని పేరు.

ఆరోజు ఆదివారం. శ్రీపతి తొమ్మిది వరకు లేవడు. నర్మద స్నానం చేస్తోంది. సబ్బు రుద్దు కుంటూంటే కుడి వక్షోజంలో ఏదో చిన్న గడ్డ లాగా తగులుతోంది. అది ఆమె అంతగా పట్టించుకోలేదు. ఆదివారాలు ఉదయం టిఫిన్ చేయకుండా ఏకంగా పదకొండు గంటలకల్లా భోంచేస్తారు. ఆ రోజు కూడా యథాప్రకారం వంటకాలేవీ బాగాలేవని తీర్మానించి అన్నీ సుష్టుగా తిన్నాడు. అతనికి డయాబెటిస్ అని ఏవయినా జగ్రత్తలు చెప్పబోయినా గయ్యిమని లేస్తాడు ఆమె మీదికి.




కొన్ని రోజుల తర్వాత నర్మదకు బాగా జ్వరం వచ్చింది. తిండి సయించడం లేదు. బరువు తగ్గింది. శ్రీపతి ఆమెను డాక్టరు దగ్గరకు తీసుకెళ్లాడు. ఆయన కొన్ని టెస్టులు చేయించమని చెప్పాడు. ఆ రిపోర్ట్సు చూసి మందులు రాశాడు.

నర్మదకు నీరసం ఎక్కువయింది. విపరీతమయిన ఒళ్లు నొప్పులు. ఇలా కాదని మలక్‌పేటలోని యశోదా హాస్పిటల్‌కు వెళ్లారు. అక్కడ అన్ని టెస్టులు చేసి "అంకాలజిస్టు" డాక్టర్ బాజిరెడ్డి గారికి చూపించమన్నారు.

ఆయన రిపోర్టు చూసి చెప్పారు, "మీ శ్రీమతికి బ్రెస్ట్ క్యాన్సర్ సెకండ్ స్టేజ్‌లో ఉంది. ప్రాణాపాయమేమీ ఉండదు గాని, చాలా జాగ్రత్తగా ట్రీట్‌మెంట్ జరపాలి. కీమో తెరపీకి రెగ్యులర్ ఇంటర్వల్స్‌లో రావలసి ఉంటుంది. దాని వల్ల రకరకాల సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయి. కీమో తెరపీ మొదట క్యాన్సర్ కారక కణాలతో పాటు ఇతర కణాలను కూడా ధ్వంసం చేస్తుంది. తర్వాత 'రికవర్' అవుతారు."

నర్మదతో అన్నాడాయన "భయపడకండమ్మా! ఒకప్పుడు క్యాన్సర్ అంటే ప్రాణాంతక వ్యాధి. ఇప్పుడు చాలా అడ్వాన్స్‌డ్ ట్రీట్‌మెంట్ అందుబాటులోకి వచ్చింది. పేషంట్లకు గుండె నిబ్బరం అవసరం. ధైర్యంగా వ్యాధిని ఎదుర్కోగలిగితే ఒక సంవత్సరం లేదా సంవత్సరంన్నరలో నార్మల్ కావచ్చు. మీరు కాసేపు బయట కూర్చోండి"

నర్మద బయటకు వెళ్లిన తర్వాత శ్రీపతితో ఇలా చెప్పాడాయన. "చూడండి సార్ మీ శ్రీమతి ఆరోగ్యం బాగుపడాలంటే అది మీ చేతిలోనే ఉంది. ఆమెకు ధైర్యం చెబుతూండాలి. మేము చేసే ట్రీట్‌మెంట్ కంటే కూడా మీరు పంచే ఆప్యాయత, ప్రేమానురాగాలే బాగా పనిచేస్తాయి. కీమో వల్ల ఆమె మరింత వీకవుతారు. దగ్గరుండి అన్నీ చూసుకోవాలి. వ్యాధిని ధైర్యంగా ఎదుర్కోగలిగే ఆత్మవిశ్వాసాన్ని ఆమెలో కలిగించాలి. ఏం ఫరవాలేదు. జాగ్రత్తగా ట్రీట్ చేస్తాము. యు కెన్ గో. మొదటి కీమో సెషన్ ఎల్లుండి నుండి కొన్ని గంటలపాటు జరుగుతుంది. ఓకే."

ఎందుకో శ్రీపతి కళ్లల్లో నీళ్లు నిండాయి. డాక్టరు వద్ద సెలవు తీసుకొని బయటకు వచ్చాడు. నర్మద శోకమూర్తిలా కూర్చుని ఉంది. భర్తను చూసి బావురుమందామె.

"ఎందుకండీ భగవంతుడు నాపై ఇంత నిర్దయ చూపిస్తున్నాడు" అన్నదామె. శ్రీపతి ఆమె చూడకుండా

"పాపిష్టి దాన్ని మీతో నానా చాకిరీ చేయించుకుంటున్నాను" అంటే "పిచ్చిదానా ఈ ముప్ఫై సంవత్సరాలుగా నీవు నాకు చేసిన చాకిరీ ముందు ఇది ఏమాత్రం? అలాంటి ఆలోచనలేమీ పెట్టుకోకు. నాకు వచ్చి ఉంటే నీవు చేయవా? నాకు నీవు, నీకు నేను. మన వైవాహిక జీవితంలో నీ మీద ప్రేమను ఎప్పుడూ చూపలేకపోయాను. ప్రేమను ప్రదర్శించడం నాకు రాదు కూడా. అయినా ఇంకెన్నాళ్లులే నీవు రికవర్ అయిన తర్వాత మళ్లీ నా విశ్వరూపం చూపించనూ"

నర్మద మళ్లీ మళ్లీ నవ్వింది అతని మాటలకు.

కళ్ల నీళ్లు తుడుచుకున్నాడు. కానీ ఆమె చూడనే చూసింది.

"మీరు... మీరు ఏడుస్తున్నారా?" అన్నది ఆశ్చర్యంగా. సమీప బంధువులు చనిపోయినపుడు కూడా ఆయన కంటతడి పెట్టడం ఆమె చూడలేదు.

"ఏం లేదులే పద వెళదాం" అన్నాడు. శ్రీపతి కారు డ్రైవ్ చేస్తూంటే ముందు సీట్లో అతని ప్రక్కనే కూర్చుందామె.

"నర్మదా! ఇదేమీ పెద్ద విషయం కాదు. గుండె తీసి గుండె కొత్తది పెడుతున్నారు. బ్రెయిన్‌లో రక్తనాళాలు చిట్లితే, సరిదిద్దుతున్నారు. ఏం కాదు ధైర్యంగా ఉండు. నేనున్నాను కదా!" అన్నాడు రోడ్ వైపు చూస్తూ.

అతని వైపు ప్రేమగా చూసిందామె. తన తలను అతని భుజానికానించుకుని పడుకుంది. "నేనున్నాను కదా!" ఆమాట టానిక్‌లా పనిచేసింది. డజన్ల కొద్దీ కీమోలతో సమానమది.

ఇంటికి వచ్చారు. బయట పదార్థాలేవీ తినకపోవడం మంచిదని చెప్పాడు డాక్టరు. నర్మద బెడ్ రూంలో పడుకుంది.

కాసేపటి తర్వాత లేచి, రాత్రి తినడానికేం చేయమంటారు?" అనడిగింది. శ్రీపతి భార్య దగ్గరికి వచ్చాడు. ఆమె రెండు చేతులూ తన చేతుల్లోకి తీసుకున్నాడు. "డోన్ట్ బాదర్. రెస్టు తీసుకో నేను చేస్తాను" అని బలవంతంగా పడుకోబెట్టాడు.

పెళ్లయిన తర్వాత మానేశాడు గాని, అంతకు ముందు వంట చేయడం వచ్చతనికి. బెండకాయలు తరిగి కూర చేశాడు. చింతపండు లేకుండా కేవలం టామోటాలతో చారు కాచాడు. భార్యను లేపి, డైనింగ్ టేబుల్ వద్దకు తీసుకుని వచ్చాడు. ఇద్దరూ కలిసి భోంచేశారు.

"కూర, చారు చాలా బాగున్నాయి" అన్నదామె.

''బెండకాయలు ఇంకొంచెం మగ్గి ఉంటే బాగుండేది" అన్నాడు భర్త. నర్మద నవ్వింది.

"మీరు చేసిన వంటనైనా ఒప్పుకోరా?"

"నేను నిష్పక్షపాతిని!" అన్నాడు గంభీరంగా, ఆమె మళ్లీ నవ్వింది.

రెండు కీమోలు ముగిశాయి. మొదటిది అంత ప్రభావం చూపలేదు గాని, రెండవదాని తర్వాత సైడ్ ఎఫెక్ట్స్ కనబడసాగాయి. ఒక రోజంతా పొత్తి కడుపులో నొప్పి అని బాధపడిరది. ఒకరోజు ఎడమ భుజం తీవ్రమయిన నొప్పని విలవిలలాడింది. మరోరోజు వీపు అంతా లాగేస్తుంది. చేతులు వెనక్కు ఎత్తి జడవేసుకోలేకపోతూంటే శ్రీపతి జడ వేశాడామెకు.

జుట్టంతా వెనక్కు దువ్వి నూనె రాసి, మూడు పాయలుగా జడ అల్లాడు. "దన్! చూశావా నీ కంటే కూడా బాగా వేశాను!" అన్నాడు. నర్మద నవ్వింది. భుజాలు, వీపు నొప్పి భర్తతో జడ వేయించుకున్న ఆనందంలో తగ్గినట్లనిపించింది.

శ్రీపతి పెట్టిన లీవ్ అయిపోయింది. ఆ రోజు ఆమెకు టిఫిన్ పెట్టి ఆఫీసుకు వెళ్లాడు. వెళ్లిన గంటలోనే ఇంటికి వచ్చాడు. అతని ముఖం సంతోషంతో వెలిగిపోతోంది!

"నర్మదా! మనకొక గుడ్ న్యూస్!" అన్నాడు చేతిలో కాగితాన్ని చూపుతూ. "ఏమిటండీ అది?" అన్న దామె ఆసక్తిగా భర్తను చూస్తూ..

"నాకు వి.ఆర్. శాంక్షన్ అయింది. రేపట్నుంచి ఆఫీసు లేదు. నీతోనే ఉంటా హ్యాపీగా"

''నర్మద నిరుత్తరురాలైంది. ''వి.ఆర్. తీసుకున్నారా?" అన్నది బాధగా.

"వచ్చి ఆమె పక్కన కూర్చున్నాడు శ్రీపతి. ఆమె భుజాల చుట్టూ చెయ్యి వేసి దగ్గరకు తీసుకున్నాడు.

"నీకంటే నాకు ఉద్యోగం ముఖ్యంకాదు నర్మదా" అన్నాడు ప్రేమగా.

"మనకేం ఇబ్బంది లేదు. మన పెన్షన్ మనకు వస్తుంది. రిటైర్మెంట్ బెనిఫిట్స్ అన్నీ వచ్చేస్తాయి. ఇంకేం?"

భర్త గుండెల్లో తలదాచుకుందామె.

మరొక కీమో తర్వాత ఇంటికి వచ్చారు. మరునాటి నుండే నర్మద జుట్టు దువ్వుతుంటే పెచ్చులు పెచ్చులుగా ఊడసాగింది. తలలో వెంట్రుకలకు దుళ్లలో సలుపు. దువ్వుకోవాలంటే దుర్భరమైన బాధ. డా. బాజిరెడ్డి గారికి ఫోన్ చేశాడు శ్రీపతి. ఆయన సమస్యను విని ఇలా చెప్పాడు–

'సైడ్ ఎఫెక్ట్‌లో ఇది కూడా ఒకటి. జుట్టు అట్టలు కట్టేస్తుంది. నరాలు లాగేస్తాయి. బార్బర్‌ను పిలిచి గుండు చేయించండి. ఆమెకు రిలీఫ్‌గా ఉంటుంది"

నర్మదతో ఎలా చెప్పాలా అని మధనపడ్డాడు. కానీ తప్పదు. ఇదీ ట్రీట్‌మెంట్‌లో ఒక భాగమనుకుంటే సరి.

కానీ అతడు ఊహించినట్లుగా నర్మద ఏమీ రియాక్ట్ అవలేదు. "ఈ నరకయాతన కన్న అదే మంచిది" అన్నది.

"ఊరుకున్నంత ఉత్తమం లేదు. బోడిగుండంత సుఖం లేదు" అని నవ్వాడు శ్రీపతి. నర్మద కూడా నవ్వకుండా ఉండలేకపోయింది.

మర్నాడు ఉదయం వీధి చివరనున్న బార్బర్ షాపుకు వెళ్లాడు. పరిస్థితి వివరించి ఒకతన్ని వెంటపెట్టుకుని వచ్చాడు. వరండాలో ఒక ప్లాస్టిక్ కుర్చీలో కూర్చుని గుండు చేయించుకుంది నర్మద.

"స్నానం చేస్తాను" అని లోపలికి వెళ్లింది.

అతన్ని ఉండమని చెప్పి, లుంగీ కట్టుకుని, మీద టవలు కప్పుకుని, అదే కుర్చీలో కూర్చున్నాడు. తనకూ గుండు చేయమన్నాడు.

బార్బర్ ఆశ్చర్యపోయాడు. "మీకెందుకు సార్!" అనడిగాడు. "అది నీకెందుకు?" అన్నాడు నవ్వుతూ



శ్రీపతి.

"సమజయింది సార్! అమ్మకు గంత బీమారొచ్చి గుండు సేపించాల్సొచ్చిందని నీవు భి చేపిచ్చుకుంటున్నవ్. గట్లుండాలె ప్యారన్నంక" అన్నాడు బార్బరు.

తానూ గుండు చేయించుకున్నాడు. ఇష్టంగా పెంచుకున్న మీసాలతో సహా తీయించేశాడు. అతనికి డబ్బులిచ్చి పంపేసి లోపలికి వచ్చాడు. స్నానం చేసి తలతుడుచుకుంటూ బయటకు వచ్చింది నర్మద. "మీరన్నట్లు హాయిగా ఉందండీ!" అంటూ భర్త వైపు చూసి నివ్వెరపోయింది.

"మీరు... మీరెందుకు..." అంటూనే తన కోసం అతడు చేసిన త్యాగం అర్థమై కళ్లు నీటి చెలమలవుతుండగా అతన్ని అల్లుకుపోయింది.

ప్రేమగా ఆమె తల నిమురుతూ అన్నాడు శ్రీపతి. "నీకు లేని జుట్టు నాకెందుకు నర్మదా! ఒక ఆడదానికి జుట్టు ఎంత అందాన్నిస్తుందో, దాన్ని పోగొట్టుకోవాలంటే ఎంత వేదననుభవిస్తుందో నాకు తెలుసు. నీకు మోరల్ సపోర్టుగా ఉండటానికే నేనూ చేయించుకున్నాను."

కొన్ని నెలలపాటు నరకం చవిచూసింది నర్మద. ఏదీ సరిగ్గా అరిగేది కాదు. విరోచనాలు, వాంతులయ్యేవి. నీరసపడిపోయేది. ఒక పెద్ద గిన్నె నిండా పల్చని మజ్జిగ చేసి. అందులో కొద్దిగా నిమ్మకాయ పిండి, ఉప్పువేసి, కొత్తిమీర, కరివేపాకు వేసి ఫ్రిజ్‌లో ఉంచేవాడు. రెండు గంటలకొకసారి ఆమెతో తాగించేవాడు.

వంట చేయడంలో నిష్ణాతుడయ్యాడు. ఏం చేయమంటావని ఆమెనే అడిగేవాడు. అన్నీ బాగా కుదిరినా తానే వంకలు పెట్టి ఆమెను నవ్వించేవాడు. పిక్కలు లాగేస్తున్నాయండీ అంటే నువ్వుల నూనె రాసి ఒత్తేవాడు.

నర్మద కిదంతా కలలా ఉంది. ముప్పై సంవత్సరాలుగా తన చేతితో మంచినీళ్లు కూడా తీసుకొని తాగని ఈ మనిషి. ఉద్యోగం మానేసి తనవెంటే తిరుగుతూ, తనక్కావలసినవన్నీ సమకూరుస్తూ, పల్లెత్తు మాట అనకుండా ప్రేమానురాగాలను పంచుతూ ఉంటే తన జన్మ ధన్యమైనట్లుగా ఉందామెకు.

''పాపిష్టి దాన్ని మీతో నానా చాకిరీ చేయించుకుంటున్నాను" అంటే "పిచ్చిదానా ఈ ముప్పై సంవత్సరాలుగా నీవు నాకు చేసిన చాకిరీ ముందు ఇది ఏమాత్రం? అలాంటి ఆలోచనలేమీ పెట్టుకోకు. నాకు వచ్చి ఉంటే నీవు చేయవా? నాకు నీవు, నీకు నేను. మన వైవాహిక జీవితంలో నీ మీద ప్రేమను ఎప్పుడూ చూపలేకపోయాను. ప్రేమను ప్రదర్శించడం నాకు రాదు కూడా. అయినా ఇంకెన్నాళ్లులే నీవు రికవర్ అయిన తర్వాత మళ్లీ నా విశ్వరూపం చూపించనూ"

నర్మద మళ్లీ మళ్లీ నవ్వింది అతని మాటలకు.

మధ్యలో కూతురు, అల్లుడు, మనవడు.. వచ్చి నెలరోజులుండి వెళ్లారు. వాళ్లు వచ్చి వెళ్లిన తర్వాత మరింత నిబ్బరం వచ్చింది నర్మదకు.

సంవత్సరం గడిచింది. మళ్లీ టెస్టులు చేయించి, పరిశీలించి డాక్టర్ బాజిరెడ్డి గారన్నారు– "కంగ్రాజ్యులేషన్స్ అమ్మా! నేనూహించిన దానికంటే త్వరగా రికవర్ అవుతున్నారు. రొమ్ములో గడ్డ కూడా పరిమాణంలో గణనీయంగా తగ్గింది. అదే కొనసాగితే రొమ్మును తొలగించాల్సిన అవసరం కూడా ఉండదు. మనుపటి కంటే కీమో ఫ్రీక్వెన్సీ తగ్గించినా బాగానే ఉన్నారు. సైడ్ ఎఫెక్ట్స్ కూడా బాగా తగ్గాయి. ఈ లెక్కన మరో నాలుగయిదు నెలల్లో మీరు మామూలుగా అయిపోతారు. ఆల్ ది బెస్ట్."

''మీ శ్రీవారు అందించిన సహకారం గొప్పదమ్మా! కీమో జరుగుతున్నంత సేపూ గంటలకొద్దీ మీ వద్దే కూర్చుని మీ చేతిలో చెయ్యి వేసుకుని ఉండే వాడాయన. అటువంటి భర్త దొరకడం మీ అదృష్టం"

"మీరనుకున్నంత మంచివాడిని కాదండీ నేను డాక్టరుగారూ" అన్నాడు శ్రీపతి సీరియస్‌గా. "ఆమెకు పూర్తిగా నయం అయిన తర్వాత ఇంతకింత బదులు తీర్చుకుంటా."

నర్మదతో పాటు డాక్టరు గారు కూడా హాయిగా నవ్వేశారతని మాటలకు. తన ఆత్మ సఖుని వైపు ప్రేమనంతా నింపుకున్న కళ్లతో చూసిందామె. ★


## జాగృతి/స్వర్గీయ ఎం.డి.వై. రామమూర్తి స్మారక నవలల పోటీ



జాగృతి ఆధ్వర్యంలో ఎం.డి.వై. రామమూర్తి స్మారక
'నవలల పోటీ- 2022'కి రచయితలను ఆహ్వానిస్తున్నాం.

**ప్రథమ బహుమతి రూ. 25,000**

**ద్వితీయ బహుమతి రూ. 20,000**

సూచనలు :

- ఇతివృత్తం భారతీయ జీవన విధానానికి, విలువలకు అద్దం పట్టేదిగా ఉండాలి. సామాజిక, చారిత్రక, పౌరాణిక అంశాలను స్వీకరించవచ్చు.
- నవల 125-150 (ఎ4, 15 పాయింట్) పేజీలకు మించరాదు.
- సాధ్యమైనంతవరకు డీటీపీ చేయించిన రచనలనే పోస్ట్ ద్వారా మాత్రమే పంపాలి. వ్రాతప్రతులైతే చక్కని దస్తూరితో, ఒక్క కొట్టివేత కూడా ఉండరాదు.
- నవల మీద రచయిత పేరు ఉండరాదు. విడిగా హామీపత్రంలో పూర్తి చిరునామా మొబైల్ నంబర్‌తో సహా రాయాలి. రచన తమ సొంతమని, అనువాదం, అనుసరణ కాదని, ఎక్కడా ప్రచురితం, ప్రసారం కాలేదని హామీ ఇవ్వాలి.
- ఎంపిక విషయంలో తుది నిర్ణయం న్యాయనిర్ణేతలదే. ఉత్తర, ప్రత్యుత్తరాలకు తావు లేదు.
- నవలలు పంపవలసిన చిరునామా : **3-4-228/4/1, జాగృతిభవన్, లింగంపల్లి, కాచిగూడ, హైదరాబాద్- 500027.**

**నవలలు మాకు చేరవలసిన ఆఖరి తేదీ : 03 జూన్, 2022**




శ్రీ శుభకృత్ నామ సంవత్సర
ఉగాది
శుభాకాంక్షలు
శ్రీరామ రామేతి రమేరామే మనోరమే ।
సహస్రనామ తత్తుల్యం రామనామ వరాననే ॥
రామ, రామ, రామ అని మూడుసార్లు పలికితే
రామనామాన్ని మనసులో భక్తితో స్మరిస్తే...
వెయ్యి నామాలు పారాయణం చేసిన ఫలితం వస్తుంది.
రామనామ జపం శుభప్రదం
రామ రామ రామ = 10X10X10, అంటే సహస్రం = 1000
శ్రీరామనవమి
శుభాకాంక్షలు
గుప్త కన్‌స్ట్రక్షన్స్ & డెవలపర్స్
వికారాబాద్
ప్రొప్రైటర్ : కె.నగేశ్ గుప్త
సెల్ : 9440002088



భారతీయ జనతా
పార్టీ ఆవిర్భావ దినోత్సవ
శుభాకాంక్షలు
రామనామ స్మరణతో మనోవికారాలన్ని తొలగిపోయి
హృదయ ప్రక్షాళన జరుగుతుంది.
జీవిత లక్ష్యాన్ని చేరుకోవడానికి
సులభమైన మార్గం శ్రీరామ నామస్మరణే... జైశ్రీరాం.
మీకు, మీ కుటుంబ సభ్యులకు
శ్రీరామనవమి
శుభాకాంక్షలు
యడ్లపాటి రఘునాథ బాబు
భారత పొగాకు బోర్డు చైర్మన్
జి.టి. రోడ్డు, గుంటూరు - 522004
ఫోన్ : 7013794355

# వారఫలాలు

04-10 ఏప్రిల్, 2022




సింహంభట్ల సుబ్బారావు

6300674054


**మేషం :** అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

ఆదాయం సంతృప్తినిస్తుంది. దీర్ఘకాలిక సమస్యల నుంచి బయట పడతారు. దేవాలయాలు సందర్శి స్తారు. స్థిరాస్తి వివాదాలు కొలిక్కివస్తాయి. వ్యాపారు లకు లాభాలు అందుతాయి. నూతన పెట్టుబడులు సమకూరుతాయి. ఉద్యోగులకు ఉన్నత పోస్టులు. రచయితలు, క్రీడాకారులు విదేశీ పర్యటనలు. 9,10 తేదీల్లో ఖర్చులు. మానసిక ఆందోళన. ఆరోగ్య సమస్యలు. వినాయకుని స్తోత్రాలు పఠించండి.

**వృషభం :** కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

కార్యక్రమాలు సజావుగా కొనసాగుతాయి. అరుదైన ఆహ్వానాలు అందుతాయి. కాంట్రాక్టర్లకు ఊహించని టెండర్లు దక్కుతాయి. వ్యాపారులకు ఆశించిన లాభాలు అందుతాయి. కొత్త భాగ స్వాములు చేరతారు. పారిశ్రామికవేత్తలకు ఉత్సాహవంతంగా ఉంటుంది. క్రీడాకారులు మరింత రాణిస్తారు. 4,5 తేదీల్లో వివాదాలు. మానసిక అశాంతి. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

**మిథునం :** మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

అనుకున్న కార్యాలు చక్కదిద్దుతారు. విద్యార్థుల జీవితాశయం సఫలమవుతుంది. చాకచక్యంగా వివాదాలు పరిష్కరించుకుంటారు. సోదరుల నుంచి ధనలాభాలు. ధార్మిక కార్యక్ర మాలలో పాల్గొంటారు. వ్యాపారులకు భాగస్వా ములతో తగాదాలు తీరతాయి. రచయితలు, పరిశోధకుల ఆశలు ఫలిస్తాయి. 6,7 తేదీలలో బంధువిరోధాలు. శారీరక రుగ్మతలు. నృసింహ స్తోత్రాలు పఠించండి.

**కర్కాటకం:** పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

అనుకున్న రాబడి దక్కి అవసరాలు తీరతాయి. ఒక సమాచారం నిరుద్యోగులకు సంతోషం కలిగిస్తుంది. భూములు, వాహనాలు కొనుగోలు చేస్తారు. శత్రువులు కూడా స్నేహితులుగా మారతారు. వ్యాపారులకు మరింత లాభాలు చేకూరుతాయి. క్రీడాకారులు విజయస్ఫూర్తితో ముందుకు సాగుతారు. 8,9 తేదీల్లో అనుకోని ఖర్చులు. కుటుంబసమస్యలు. ఆంజనేయ దండకం పఠించండి.

**సింహం :** మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

పనులు విజయవంతంగా పూర్తిచేస్తారు. ఆదాయం పెరుగుతుంది. నూతన వస్తులాభాలు. స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధి చేకూరుతుంది. వివాహ, ఉద్యోగ ప్రయత్నాలను సఫలమౌతాయి. వ్యాపారులు నూతన పెట్టుబడులు సమ కూర్చుకుం టారు. ఉద్యోగస్తులకు సంతోషకరంగా ఉంటుంది. క్రీడాకారులు, రచయితలు అనుకున్నది సాధిస్తారు. 5,6 తేదీలలో వివాదాలు. శారీరక రుగ్మతలు. శ్రీరామ స్తోత్రాలు పఠించండి.

**కన్య :** ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

ఇబ్బందులున్నా సర్దుబాటు చేసుకుంటారు. ఆదాయం సమకూరుతుంది. జీవితాశయం నెరవేరి ఉత్సాహంగా గడుపుతారు. ఆస్తి లాభ సూచనలు. వ్యాపారులకు లాభాలు. ఉద్యోగులకు విధుల్లో అవాంతరాలు తొలగుతాయి. రాజకీయవేత్తలు పదవులు దక్కించుకుంటారు. రచయితలు, క్రీడాకారు లకు ఆశయసిద్ధి. 4,5 తేదీల్లో బంధువిరోధాలు. మన శ్శాంతి లోపిస్తుంది. హనుమాన్ చాలీసా పఠించండి.

**తుల :** చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

మీ అనుభవాలు పదిమందికీ పంచుతారు. ఆస్తి వ్యవహారాలలో అగ్రిమెంట్లు చేసుకుంటారు. కార్యజయం. రాబడి ఆశాజనకం. కాంట్రాక్టర్లకు శుభవార్తలు. వాహనయోగం. ముఖ్యులతో చర్చలు సఫలం. కళాకారులు అవకాశాలు సాధిస్తారు. రచయితలు, పరిశోధకులకు ఉత్సాహవంతంగా ఉంటుంది. 6,7 తేదీలలో వృథా ఖర్చులు. శారీరక రుగ్మతలు. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

**వృశ్చికం :** విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

ఏ పని చేపట్టినా సకాలంలో పూర్తి చేస్తారు. ఆలోచనలు అమలు చేస్తారు. రాబడి సంతృప్తికరంగా ఉంటుంది. కొన్ని సమస్యలు నేర్పుగా పరిష్కరించు కుంటారు. వాహనాలు, ఆభరణాలు కొంటారు. విద్యార్థులు ప్రతిభను నిరూపించుకుంటారు. క్రీడాకారులు, శాస్త్రవేత్తల కృషి ఫలిస్తుంది. 9,10 తేదీల్లో అనుకోని ఖర్చులు. అనారోగ్యం. దత్తాత్రేయ స్తోత్రాలు పఠించండి.

**ధనుస్సు :** మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

రహస్య సమాచారం అందుతుంది. ఆశించిన ఆదాయం సమకూరుతుంది. కుటుంబ సమస్యల నుంచి కొంత గట్టెక్కుతారు. విద్యార్థులకు అవకా శాలు. యత్న కార్యసిద్ధి. అందరిలోనూ గుర్తింపు లభిస్తుంది. ఒక సంఘటన మీలో చెరగని ముద్ర వేస్తుంది. ఉద్యోగులకు పని ఒత్తిడులు తగ్గుతాయి. 5, 6 తేదీలలో ఖర్చులు అధికం. సోదరులతో కలహాలు. నవగ్రహస్తోత్రాలు పఠించండి.

**మకరం :** ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

చికాకులు అధిగమించి ముందుకు సాగుతారు. కుటుంబంతో ఉత్సాహంగా గడుపుతారు. నిరుద్యోగు లకు ఉద్యోగలాభం. అదనపు ఆదాయం సమకూరు తుంది. స్థిరాస్తి వివాదాలు తీరతాయి. ఉద్యోగులకు కొత్త బాధ్యతలు. పారిశ్రామిక వేత్తలకు ఆకస్మిక విదేశీ పర్యటనలు. రచయితలు, వైద్యుల సేవలకు గుర్తింపు. 6,7 తేదీల్లో సోదరులతో విభేదాలు. అనారోగ్య సూచనలు. హయగ్రీవ స్తోత్రాలు పఠించండి.

**కుంభం :** ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

ఆస్తి వ్యవహారాలలో కొత్త అగ్రిమెంట్లు. ఆదాయం ఆశాజనకంగా ఉంటుంది. అనుకున్న పనులు విజయవంతంగా సాగుతాయి. వ్యాపారులు భాగస్వాములతో ఒప్పందాలు చేసుకుంటారు. ఉద్యో గులకు కీలక పోస్టులు దక్కే ఛాన్స్. కళాకారులకు ఊహించని అవకాశాలు. క్రీడాకారులు, పరి శోధకుల లక్ష్యాలు నెరవేరవచ్చు. 7,8 తేదీల్లో వివాదాలు. శారీరక రుగ్మతలు. అంగారక స్తోత్రాలు పఠించండి.

**మీనం :** పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

ఆదాయానికి మించి ఖర్చులుంటాయి. ముఖ్య కార్యక్రమాలు ముందుకు సాగక నిరాశచెందుతారు. స్నేహితులతో తగాదాలు. శారీరక రుగ్మతలు బాధిస్తాయి. దేవాలయాలు సందర్శిస్తారు. ప్రత్యర్థుల నుంచి సమస్యలు ఎదురు కావచ్చు. విలువైన వస్తువులు జాగ్రత్తగా చూసుకోండి. పరిశోధకులు, క్రీడాకారులకు అనుకూల వాతావరణం. 9,10 తేదీల్లో శుభవార్తలు. వాహన యోగం. ఆంజనేయ దండకం పఠించండి. ★

సి ని మా

అరుణ

రాజమౌళి దర్శకత్వం వహించిన 'బాహుబలి-2' దేశవ్యాప్తంగా సంచలన విజయాన్ని అందుకుంది. మరీ ముఖ్యంగా తెలుగులో అయితే ఏ సినిమా వసూళ్ల గురించి చెప్పాల్సి వచ్చినా 'నాన్ బాహుబలి' అని ప్రత్యేకంగా పేర్కొనే పరిస్థితి ఏర్పడింది. అలాంటి నేపథ్యంలో 'మహా సంగ్రామం' మూవీ తర్వాత తిరిగి రియల్ మల్టీ స్టారర్‌గా రూపుదిద్దు కుంది 'ట్రిపుల్ ఆర్'. అంతవరకూ సోలో హీరోలతో సినిమాలు తీసి రికార్డులను సొంతం చేసుకున్న రాజమౌళి తొలిసారి జూనియర్ ఎన్టీయార్, రామ్ చరణ్‌తో 'ఆర్.ఆర్.ఆర్.' తీస్తున్నారని తెలియగానే అంచనాలు అంబరాన్ని తాకాయి. దానికి తోడు చరిత్రలో ఎప్పుడూ కలుసుకోని అల్లూరి, కొమరం భీమ్ కలిసి బ్రిటిష్ వారిపై పోరాటం చేస్తే ఎలా ఉంటుందో చూపే చిత్రమని రాజమౌళి చిత్ర ప్రారంభోత్సవం నాడు ప్రకటించడంతో ఆనందంతో పాటు అనుమానాలు కలిగాయి. సృజనాత్మక స్వేచ్ఛ పేరుతో రాజమౌళి బృందం చరిత్రను వక్రీకరించదు కదా! అనే సందేహాన్ని కూడా కొందరు వ్యక్తం చేశారు. దానికి తోడు జూ. ఎన్టీయార్‌కి సంబం ధించిన గ్లింప్స్‌ను విడుదల చేసినప్పుడు ఆయన నెత్తిన ముస్లిం టోపీ పెట్టడంపై పలువురు అభ్యంతరం వ్యక్తంచేశారు. రకరకాల అనుమానాలకు, సందేహాలకు తెరదించుతూ 'ట్రిపుల్ ఆర్' సినిమా జనం ముందుకు మార్చి 25న వచ్చేసింది.




# అంచనాలు అందుకోలేకపోయిన

కథ విషయానికి వస్తే ఇది 1920లోని ఇద్దరు యువకులకు సంబంధించింది. ఆదిలాబాద్ అడవుల్లో గోండులకు కాపరిగా ఉంటాడు భీమ్ (ఎన్టీయార్). ఓసారి ఢిల్లీ నుండి గూడేనికి వచ్చిన గవర్నర్ స్కాట్ భార్య అక్కడ మల్లి అనే గోండు పాపకు పచ్చబొట్టు వేయడంలోని నైపుణ్యంచూసి ముగ్ధురాలై, తమతో తీసుకెళ్లిపోతుంది. మల్లిని తిరిగి తల్లి చెంతకు చేర్చే బాధ్యతను భీమ్ భుజానికి ఎత్తుకుంటాడు. తన బృందంతో కలిసి ఢిల్లీ బయలు దేరతాడు. ఇక ఉత్తరాంధ్రకు చెందిన రామరాజు (రామ్ చరణ్) తెల్లవారికి వ్యతిరేకంగా తన తండ్రి చేసిన పోరాటాన్ని కొనసాగించాలని భావిస్తాడు. ఉద్యమకారులందరికీ ఆయుధాలు సమకూర్చుతానని తండ్రికి మాట ఇస్తాడు. అందుకోసం బ్రిటిషర్స్ దగ్గర పోలీస్ అధికారిగా ఉద్యోగం సంపాదిస్తాడు. ఎలాగైనా ఆయుధాగారం అధికారిగా నియమితుడై, అక్కడి ఆయుధాలను కొల్లగొట్టి ఉద్యమకారులకు అందించాలన్నది రామ్ అసలు ఆలోచన. గవర్నర్‌పై దాడిచేసి మల్లిని తీసుకెళ్లడం కోసం భీమ్ బృందం ఢిల్లీ వచ్చిందని అధికారులకు తెలుస్తుంది. అతన్ని పట్టుకునే పని రామ్‌కు అప్పచెబుతారు. బ్రిటిషర్స్ కళ్లుకప్పడం కోసం ముస్లిం వేషంలో తిరుగుతుండే భీమ్‌తో రామ్‌కు స్నేహం ఏర్పడుతుంది. అతనే భీమ్ అని రామ్‌కు గానీ, రామ్ బ్రిటిష్ సైన్యంలో పనిచేస్తూ తనను వెతుకుతున్నాడని భీమ్‌కు గానీ తెలియదు. వాస్తవం తెలిసిన తర్వాత ఇద్దరి మధ్య వైరం ఏర్పడుతుంది. అపార్థాలతో గొడవకు దిగుతారు. తర్వాత తప్పు తెలుసుకుని ఒకరిని ఒకరు రక్షించుకుని, ఇద్దరూ కలిసి బ్రిటిషర్స్ మీద ఎలా ప్రతీకారం తీర్చుకున్నారన్నది మిగతా కథ.

కొమరం భీమ్, అల్లూరికి సంబంధించిన చరిత్రను స్ఫూర్తిదాయకంగా తెర మీద రాజమౌళి చూపించబోతున్నాడనే భావనతో థియేటర్లకు వెళ్లిన వారికి పూర్తి స్థాయిలో నిరాశ కలుగుతుంది. ప్రజల దృష్టిని ఆకట్టుకోవడానికి రాజమౌళి కొమరం భీమ్, అల్లూరి పేర్లను వాడుకున్నాడేమోననే సందేహం ఏర్పడుతుంది. అదే సమయంలో ఎందుకొచ్చిన వివాదాలు అనే భయంతోనూ ఆయన కథను మార్చుకుని, వారిద్దరి పేర్లు మాత్రమే వాడుకుని ఓ ఫిక్షనల్ స్టోరీగా దీనిని మార్చేసి ఉండొచ్చుననీ అనిపిస్తుంది. ప్రచార సమయంలో రాజమౌళి ఈ విషయాన్ని నొక్కి మరీ చెబుతూ వచ్చారు. ఇందులో బ్రిటిషర్స్‌పై ఇద్దరు యువకులు చేసే పోరాటం కంటే వారి మధ్య స్నేహం, మధ్యలో ఏర్పడే అపార్థాలు, తిరిగి ఒక్కటి కావడం.. వీటి మీదనే దర్శకుడు ఎక్కువ దృష్టి పెట్టాడు. వారిద్దరికీ సాధారణ శత్రువు బ్రిటిషర్స్ కాబట్టి వారిపై పోరాటం చేసినట్టు చూపించారు.

ఇదో ఊహాజనిత కథ అని దర్శకుడు స్పష్టం చేశాక వాస్తవాల గురించి చర్చించడం సమంజసం కాదు. రామరాజును బ్రిటిషర్స్ దగ్గర పనిచేసే వాడిగా చూపించారనే విమర్శకూ బలం చేకూరదు. అదే సమయంలో తన సినిమా ప్రచారం కోసం, దానిని జనబాహుళ్యంలోకి తీసుకెళ్లడం కోసం ఇద్దరు మహోన్నతులకు సంబంధించిన ఊహాజనితమైన కథ అని దర్శకుడు చెప్పడం కూడా సమంజసం కాదు.

కొమరం భీమ్, రామరాజు పేర్లు ఉపయోగించకుండా రాజమౌళి ఈ సినిమాను తీసి ఉంటే... గొడవే ఉండకపోయేది! ఇన్ని వివాదాలు, విమర్శలకు ఈ సినిమా కేంద్రంగా మారి ఉండకపోయేది. సినిమా చివరిలో సీతారామరాజు గెటప్‌లో రామ్ చరణ్‌ను చూపించడం బాగానే ఉంది. రాముడి విగ్రహం నుండి శరాన్ని తీసుకుని, బ్రిటిషర్స్ మీదకు బాణాలను సంధించడం ప్రేక్షకులను ఉత్తేజపరిచే సన్నివేశమే. అయితే విశ్రాంతికి ముందు బ్రిటిషర్స్ కోటలోకి ఎన్టీయార్ క్రూరమృగాలను తీసుకెళ్లి దాడి చేయడం మరీ సినిమాటిక్‌గా ఉంది. భీమ్ తన గూడేనికి చెందిన మల్లి కోసం పోరాటం చేస్తే, రామ రాజు ఈ మట్టికోసం పోరాడినట్టు చూపించారు. దాంతో సహజంగానే ఆ పాత్రకు ప్రాధాన్యం పెరిగింది. నటీనటులు, సాంకేతిక నిపుణులంతా సంపూర్ణ ప్రతిభను ప్రదర్శించారు. మనం తెరపై చూస్తోంది కొమరం భీమ్, అల్లూరిని పోలిన పాత్రలు అనే భావన మనసులోంచి తీసేసి చూస్తే 'ట్రిపుల్ ఆర్' ఆసక్తిదాయకమైన చిత్రం అనే చెప్పొచ్చు. కానీ మూడు గంటలకు పైగా నిడివి ఉన్న ఈ సినిమా కొన్ని సందర్భాల్లో సహనానికి పరీక్ష పెట్టే అవకాశమూ ఉంది. ఏదేమైనా ప్రచారం మీద పెట్టిన శ్రద్ధ కథ మీద పెట్టి ఉంటే మరింత మెరుగైన చిత్రంగా 'ట్రిపుల్ ఆర్' రూపుదిద్దుకునేది!

వ్యాసకర్త: సీనియర్ జర్నలిస్ట్

PP Reddy Retirement Homes
For a Happy and Peaceful Life

**PP Reddy Retirement Homes**
**For a Happy and Peaceful Life**

# Best Retirement Homes in India



## About Us

Sri P. Parvathal Reddy a very humble and dynamic personality struggled his entire life to create his business empire, later with a vision to built a Retirement home with world class facilities and developed this home in 4 Acres of lush green area free from pollution. Our newly constructed Retirement homes is the first of its kind in the history of Hyderabad with unique infrastructure facilities of international standards having own cattle for milk and home grown vegetables by using organic manure for safety and for good health of our residents .

We provide vegetarian food items prepared by specialist cooks to the entire satisfaction of our residents and we also provide 24 hrs requisite medical services with qualified experienced devoted and prompt medical staff and having multispecialty hospitals like Om Sai, Apollo, Owaisi, Global and Kamineni hospitals very nearby is another added advantage to meet emergencies.









### Medical Health Facilities

Resident Doctor
Everyday Physio Service
Health Club, Gym
Nature Cure
Homoeopathy and Ayurveda
24 Hours Nursing Care
Psychological Counseling
Geriatric Care
On Call – Hospital Contact

### Special Facilities

Internet, E-Mail
Bedside Attender
Hygienic Veg. Food
Ticketing
Wi-Fi enabled campus
Library / Browsing Centre
Fully Serviced Guest Rooms
Lounge / Recreation Areas
Spa & Massage Centre
Reflexology Walkway
RO Water Plant
Organic Garden
Fully functional own Dairy Farm
STD, ISD, FAX
Courier, Banking
24*7 Ambulance
Temple Complex
Flower Alcove & water bodies
Outdoor seating areas
Solar Power Plant
Shuffle Area
Multi-Purpose Hall
Central Auditorium
Hobby Garden Area
Walking Track
Table Tennis

### Recreational Facilities

Channel Music
Religious Discourses
Indoor Games
Individual 32 inches TV in all the rooms
Festival Celebrations
Home Theater
Yoga & Meditation sessions

+91 91213 33523, +91 96768 16044
+91 91213 33542, +91 91213 33543

ppreddytrust@gmail.com
www.ppreddyretirementhomes.org

RCI Road, Mallapur (V), Near Balapur,
Balapur (M), R.R. Dist, Greater Hyderabad.
Telangana, India. 500005

PP Reddy dairy and Agro farms **RENUKA CONSTRUCTIONS**

**BALAJI HILLS , NEAR EDIFY SCHOOL , RCI ROAD BALAPUR.9849040000/9949040000**


మీకు, మీ కుటుంబ సభ్యులకు..
శ్రీ శుభకృత్ నామ సంవత్సర
ఉగాది &
శ్రీరామనవమి
&
(ఏప్రిల్ 06)
భారతీయ జనతా పార్టీ
ఆవిర్భావ దినోత్సవ
శుభాకాంక్షలు
జి. కిషన్‌రెడ్డి
కేంద్ర పర్యాటక, సాంస్కృతిక
ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి
శాఖల మంత్రి

From:
**JAGRITI Telugu Weekly**
Jagriti Bhavan, H.No.3-4-228/4/1,
Lingampally, Kachiguda, Hyderabad-500027
email : jagritiweekly@gmail.com, **web : jagritiweekly.com**

**Publishing on Every Thursday**
**Posting on Every Friday & Saturday**
**Postal Regn. No. HSE/1052/2021-2023**
**RNI Regd. No. 3270/57**
**Volume : 74 Issue : 23**

अँधेरा हटेगा...
सूरज निकलेगा...
कमल खिलेगा...

చీకట్లు తొలగిపోతాయి...
సూర్యుడు ఉదయిస్తాడు...
కమలం వికసిస్తుంది...

**06 ఏప్రిల్ 2022**

జాతీయవాదాన్ని నరనరాన నింపుకొని దేశంకోసం, పార్టీకోసం, ప్రాణాలర్పించిన కార్యకర్తలను స్మరించుకుంటూ..

ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరించేందుకు కృషి సల్పిన బిజెపి నాయకులకు, కార్యకర్తలకు, మద్దతుదారులందరికీ పేరుపేరునా

# భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

**పోరెడ్డి కిషోర్ రెడ్డి**
రాష్ట్ర అధికార ప్రతినిధి, భాజపా – తెలంగాణ